ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-2-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 26, పేజీలు : 10+4 వెల : 8.00

## ఉక్రెయిన్ శాంతి ప్రక్రియకు భారత్ సిద్ధమే

జర్మనీ ఛాన్సలర్‌తో ప్రధాని మోడీ

2లో

# అందరికి సమన్యాయం

## కోర్టుల్లో ధనిక, పేద తేడాలు లేవు

## నల్సార్ రజతోత్సవాల్లో సిజెఐ చంద్రచూడ్

### పాల్గొన్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, హైకోర్టు సిజె



శామీర్‌పేటలోని నల్సార్ లా వర్సిటీ రజతోత్సవంలో శనివారం మాట్లాడుతున్న సిజెఐ జస్టిస్ డివై.చంద్రచూడ్

**శామీర్‌పేట, ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:** న్యాయస్థానాలు ఉన్నత, నిమ్న, ధనిక, పేద అంటూ తేడాలు లేకుండ అందరిని సమానంగ చూస్తున్నాయని, నల్సార్ లా యూనివర్సిటీ మంచి న్యాయవిద్యను అందించి యువకుల జీవితాలను తీర్చిదిద్దుతున్నట్లు, నల్సార్ రజతోత్సవాన్ని జరుపుకోవటం అభినందనీయమని భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ డివై.చంద్రచూడ్ పేర్కొన్నారు. శనివారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో 19వ స్నాతకోత్సవ కార్యక్రమం ఘనంగ జరిగింది. ముఖ్య అథితిగా విచ్చేసిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు, రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తికి, పలువురికి నల్సార్ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు, రిజిస్ట్రార్ ప్రొ.విద్యులతారెడ్డిలు ఘనంగ స్వాగతం పలికారు. నల్సార్‌లో న్యాయవిద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి,నల్సార్ చాన్స్‌లర్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ డిగ్రీ సర్టిఫికెట్స్‌ను అందజేశారు. గోల్‌మెడల్స్ సాధించిన విద్యార్థులకు భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ గోల్డ్‌మెడల్స్ అందజేసిన అభినందించారు. ముందుగా నల్సార్ నివేధికను నల్సార్ వైస్ చాన్స్‌లర్ ప్రొ.శ్రీకృష్ణదేవరావు ప్రంగించి నివేధించారు. ఈ సందర్భంగ జరిగిన స్నాతకోత్సవ సమావేశంలో భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ డివై.చంద్రచూడ్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి విద్య చదువుకున్న దాని వల్ల లభించే శక్తితో పాటు బాధ్యత కూడ ఉంటుందన్నారు. అన్ని సంస్థలు దేశ భవిషత్‌ను రూపొందిస్తున్నాయన్నారు. పాత దశాబ్దాలతో పోలిస్తే ప్రస్తుత ≫2

# సోనియా గాంధీ రిటైర్!



## భారత్‌జోడో యాత్రతో తన ఇన్నింగ్స్ ముగిసాయని ప్లీనరీలో వ్యాఖ్య

### బిజెపిని ఓడించే లక్ష్యంతో 2024 ఎన్నికల బరిలోకి..

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 25:** క్రియాశీలక రాజకీయాల నుంచి తాను తప్పుకుంటున్నట్లు యుపిఎ చైర్‌పర్సన్ సోనియాగాంధీ పరోక్ష సంకేతాలిచ్చారు. భారత్‌జోడో యాత్రతో తన ఇన్నింగ్స్ ముగియడం తనకు సందోషంగా ఉన్నదని ఆమె అన్నారు. భారత్‌జోడో యాత్రను కాంగ్రెస్‌కు మేలిమలుపుగా ఆమె అభివర్ణించారు. రాయ్‌పూర్‌లో జరుగుతున్న కాంగ్రెస్ 85వ ప్లీనరీలో శనివారం ఆమె ప్రసంగించారు. 'భారత్‌జోడో యాత్రతో నా ఇన్నింగ్స్ ముగుస్తుండటం చాలా సంతోషం కలిగిస్తోంది. దేశాన్ని ఓ మలుపు తిప్పిన యాత్ర అది. సామరస్యం, సహనం, సమానత్వాన్ని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని ఆ యాత్ర రుజువు చేసింద్ని అని సోనియాఅన్నారు. డాక్టర్ మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో 2004, 2009లో సాధించిన విజయాలు తనకెంతో సంతృప్తినిచ్చాయన్నారు. కాంగ్రెస్ పార్టీకేగాక యావత్ దేశానికి సవాల్‌లాంటి సమయం ఇప్పుడు ఎదురైందని, దేశంలోని ప్రతి ≫2

## 3 'ఐ'లతోనే ప్రగతి



### బయో ఆసియా సదస్సులో మంత్రి కెటిఆర్

### జీనోమ్ వ్యాలీలో కొత్త కేంద్రం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి25:** హైదరాబాద్ వేదికగా హెచ్‌ఐసిసిలో జరుగుతున్న బయో ఆసియా సదస్సు రెండో రోజు విజయవంతంగా ముగిసింది. ఆదివారంతో ముగియనున్న ఈ సమావేశాల్లో శనివారంనాడు రాష్ట్ర పరిశ్రమలు,ఐటీ శాఖల మంత్రి ≫2

# ఫ్రెండ్‌ను చంపి.. గుండెను చీల్చి



మృతి చెందిన నవీన్ (ఫైల్)



హత్య చేసిన హరిహరకృష్ణ (ఫైల్)

## ప్రేమ ముసుగులో యువకుని కిరాతకం

## ప్రేయసికి వాట్సప్‌లో ఫొటోలు పంపిన వైనం

**అబ్దుల్లాపూర్‌మెట్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** తెలిసి తెలియని వయస్సునుండి చిగురించిన స్నేహం ప్రేమ పేరుతో అనుమానమనే విషపు జ్వాలలో చిక్కుకున్న ఒక స్నేహితుడు ప్రేమ మోజులో పడి చివరకు తోటిస్నేహితుడినే అత్యంత కిరాతకంగా సభ్య సమాజం తలదించుకునేలా కర్కశంగా వ్యవహరించి క్రూరుడిగా మారి ప్రాణాన్ని బలితీసుకున్న సంఘటన నగర పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ కలకలం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా చారకొండమండలం వంకరాయితండా గ్రామానికి చెందిన నెనావత్ నవీన్ (21) నల్గొండలోని ఎంజి యూనివర్సిటీ ఇంజనీరింగ్ 4వ సంవత్సరం చదువుతున్నాడు. మూసారాంబాగ్‌లో నివసించే అతని స్నేహితుడు హరిహరకృష్ణ నగరంలోని ఇంజనీరింగ్ కళాశాలలో 4వ సంవత్సరం చదువుతున్నాడు. కాగా ఇద్దరూ ఇంటర్మీడియట్ దిల్‌సుక్‌నగర్‌లోని ఓ కళాశాలలో చదివే ≫2

## మొదలైన ఎన్నికల సందడి

### ప్రజల్లోకి నేతలు, మంత్రులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి25:** ఎన్నికల ఏడాది కావడంతో భారత రాష్ట్ర సమితి(బిఆర్‌ఎస్) నేతలు,మంత్రులు, ఎమ్మెల్యేలు నిత్యం క్షేత్రస్థాయిలో ఉండేందుకు యత్నిస్తున్నారు. హైదరాబాద్‌కు ఎక్కువగా రాకుండా నియోజకవర్గాలలో,జిల్లాల్లో ఏదో పని పేరుతో ప్రజల్లో తిరుగుతున్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణల్లో,ప్రారంభోత్సవాల్లో మునిగి ≫7





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 888256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

**Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on WagonR (Petrol 1.0L & 1.2L - all variants except AGS). **Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. *Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. ^1.0L VXI AGS Petrol Variants. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 28th February 2023.

## ఉక్రెయిన్ శాంతి ప్రక్రియకు

# భారత్ సిద్ధమే

## జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్‌తో ప్రధాని మోడీ



శనివారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్‌షోల్జ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ఉక్రెయిన్‌యుద్ధంపై ఎలాంటి చర్చలు కొనసాగించేందుకయినా భారత్ సిద్ధమేనని నదౌత్యపరంగానూ, చర్చలు సంప్రదింపులతో సమస్యను పరిష్కరించుకోవాలన్నదే భారత్ అభిమతమని ప్రధాని నరేంద్రమోడీ స్పష్టంచేసారు. రెండుదేశాలమధ్య శాంతిప్రక్రియకోసం భారత్ దౌత్యపరమైన చర్చలు జరుపుతుందన్నారు. శనివారం జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్‌షోల్జ్‌తో సుదీర్ఘంగా జరిపిన ద్వైపాక్షిక భేటీ అనంతరం ఇరువురునేతల సంయుక్త సమావేశంలో ఈ పంథాను స్పష్టంచేసారు. ఐక్యరాజ్యసమితిలో భారత్ వైఖరి ఇదే విధంగా ఉంటుందని తెలిపారు. ఏడాదికాలంగా జరుగుతున్న ఉక్రెయిన్ రష్యా యుద్ధం తర్వాతపరిస్థితులు ప్రపంచదేశాలపై ప్రభావం అన్న అంశాలు ఇరువురినేతలమధ్య చర్చల్లో వచ్చాయి. ఆహారభద్రత, ఇంధన భద్రతలు కీలకంగా చర్చలుజరిపినట్లు తేలింది. మొత్తం ద్వైపాక్షిక చర్చల్లోకి ప్రస్తావనకు వచ్చే అన్ని అంశాలపైనా షోల్జ్, మోడీలు సమగ్రచర్చలుజరిపారు. అంతేకాకుండా వాణిజ్యం పెట్టుబడులు, కొత్త టెక్నాలజీ, పర్యావరణ మార్పులు అంశాలు కూడా వీరిద్దరిమధ్య చర్చల్లోకి వచ్చాయి. జర్మనీఛాన్సలర్ షోల్జ్ మాట్లాడుతూ ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ఒక కీలక ఉపద్రవమని అన్నారు. ఈ పరిస్థితిప్రపంచంపై తీవ్రస్థాయి ప్రతికూలప్రభావం చూపించిందనిఅన్నారు. అంతర్జాతీయ సంబంధాలు, అంతర్జాతీయ చట్టాలను గౌరవిస్తామని, ఐక్యరాజ్యసమితిలోకూడా ఇదే మా పంథాగా కొనసాగుతుందన్నారు. ముందురోజే భారత్ ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిదుల సభలో ప్రతిపాదించిన తీర్మానంపై ఓటింగ్‌కు హాజరుకాలేదు. సమగ్ర చర్చలు జరగాలని, శాంతియుత వాతావరణం ఏర్పడాలని కోరారు. ఉక్రెయిన్‌లో పరిస్థితులు మారుతున్నప్పటినుంచి భారత్ ఈ వివాదంపై చర్చలు, దౌత్యపరంగానేపరిష్కరించుకోవాలని భారత్‌కోరుతూ వస్తోందని, ఎలాంటి శాంతిప్రక్రియలో అయినా భారత్ భాగస్వామ్యానికి సిద్ధమేనని తెలిపారు. హింసద్వారా ఏ ఒక్కరూ సరిహద్దులను మార్చలేరని జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్‌షోల్జ్ స్పష్టంచేసారు. రెండురోజులపర్యటన నిమిత్తంభారత్‌కు వచ్చిన షోల్జ్ ప్రధానిమోడీతోజరిపిన చర్చల్లో ప్రత్యేకించి ఉక్రెయిన్‌యుద్ధంపైనే జరిగింది. అయితే ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధకారణంగా ఆహార, ఇంధన భద్రతలపై ఏర్పడిన ప్రభావం ఆసియా, ఆఫ్రికా, అమెరికా దేశాలకు ఎలాంటి తీవ్రస్థాయి సమస్యలు లేవని షోల్జ్ అన్నారు. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ప్రజాస్వామ్య ఆర్థికవ్యవస్థల్లో పరస్పరసహకారం రెండుదేశాలకే కాకుండా అభివృద్ధిచెందుతున్న దేశాలకు ఎంతో మేలుచేస్తుందని పేర్కొన్నారు.

## శ్రీశైలంలో సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి25,ప్రభాతవార్త:** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంకు శనివారం రాత్రి 7 గంటలకు బారతదేశ సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధనుంజయ వై.చంద్రచూడ్,ఆయన సతిమణి కల్పనాదాస్ వార్లు శ్రీశైలం మల్లన్న దర్శనార్థం చేరుకున్నారు.ఈక్రమంలో ప్రదాన న్యాయమూర్తి దంపతులకు దేవస్థానం భ్రమరాంబ అతిధిగృహం వద్ద ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి, ఏపి రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు,తెలంగాణా రా ష్ట్రరిజస్ట్రార్ జనరల్ కె.సుజన,ఏపి దేవదాయశాఖ కమీషనర్ యం.హరిజవహర్‌లాల్,ప్రిన్సిపల్ డిస్ట్రిక్ జడ్జి,కర్నూలు ఎన్.శ్రీనివాసరావు,నంధ్యాల జిల్లా కలేక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్,జిల్లా ఏస్పి రఘువీర్‌రెడ్డి,జాయింట్ కలేక్టర్ టి.నిశాంతి, మండలి ఆధ్యక్షులు చక్రపాణిరెడ్డి,దేవస్థానం కార్యనిర్వహణాదాకారి ఎస్.లవన్నలు ఘనంగా పష్పగచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.అదే విధంగా ప్రదాన న్యాయమూర్తి వెంట సుప్రింకోర్టు జడ్జి పిఎస్.నరసింహా ఆయన సతిమణి సత్యప్రభకు కూడా ఘనంగా స్వాగతం పలికారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:25/02/23

| DAY - SINGAM SERIES Dr No:175 | DAY - KUIL SERIES Dr No:175 |
|---|---|
| 1st Prize Rs.100000/- 259479 | 1st Prize Rs.100000/- 375342 |
| 2nd Prize Rs.7000/- 93620 | 2nd Prize Rs.7000/- 37543 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07876 09142 15799 18627 25860 | 20692 29809 32057 40672 65617 |
| 38684 48268 52475 77108 86320 | 66657 73897 74225 83770 94974 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0087 0170 1322 3441 4952 6537 7105 | 1657 2062 4436 4876 5343 6218 6466 |
| 8664 8728 8993 | 7002 8391 9792 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0987 1313 1636 3688 4961 6194 6539 | 1930 2335 4811 6896 7075 7877 8088 |
| 7352 8857 9100 | 8308 8816 9784 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0090 1625 2789 5196 6769 7856 9394 | 0134 1890 2991 4048 5799 7114 8878 |
| 0156 1642 3054 5210 6829 7959 9430 | 0191 1919 3043 4230 5859 7250 9010 |
| 0197 1718 3146 5325 6875 7971 9518 | 0203 1983 3137 4351 5887 7273 9111 |
| 0334 1752 3161 5335 6895 8002 9579 | 0238 2071 3155 4484 6371 7671 9150 |
| 0398 1801 3565 5537 7088 8065 9598 | 1265 2175 3183 4583 6390 7922 9492 |
| 0506 1870 3578 5559 7146 8271 9659 | 1330 2221 3199 4633 6471 8013 9598 |
| 0835 1931 3993 5563 7282 8420 9735 | 1488 2386 3285 4642 6577 8229 9604 |
| 0836 1935 4463 5752 7333 8469 9746 | 1562 2481 3312 4701 6581 8300 9764 |
| 0907 1968 4563 5842 7398 8488 9971 | 1611 2608 3540 4787 6651 8375 9808 |
| 0920 1978 4865 5889 7514 8523 9980 | 1683 2625 3543 4882 6691 8568 9811 |
| 1074 2244 4882 5985 7534 8740 | 1716 2704 3704 4883 6791 8624 |
| 1096 2269 4965 6167 7631 8832 | 1787 2741 3821 4901 6833 8626 |
| 1324 2312 4992 6258 7748 9041 | 1792 2810 3918 5080 6880 8681 |
| 1453 2362 5035 6553 7821 9253 | 1814 2847 3932 5118 6978 8740 |
| 1498 2630 5107 6568 7828 9319 | 1859 2911 4030 5483 7050 8859 |

### ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:25/02/23

| DAY - ROSA SERIES Dr No:175 | DAY - DEAR SERIES Dr No:175 |
|---|---|
| 1st Prize Rs.100000/- 625457 | 1st Prize Rs.100000/- 689724 |
| 2nd Prize Rs.7000/- 36782 | 2nd Prize Rs.7000/- 11710 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 36358 42881 48150 52429 54670 | 05939 08402 14613 36845 50311 |
| 64368 68573 81782 82987 96062 | 74027 81456 83624 93277 99120 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0699 1943 2912 3320 5057 5911 5994 | 0517 1553 3208 3340 4652 4823 6726 |
| 6747 8617 8958 | 7132 8009 8666 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0476 0983 1025 1208 1368 1922 2414 | 0409 0699 1051 1848 3052 3082 3968 |
| 2701 3815 4623 | 5253 7902 9687 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0347 2042 3555 4807 6618 8072 9369 | 0034 1101 3139 5173 6619 7527 9125 |
| 0406 2139 3601 5160 7038 8076 9447 | 0051 1393 3382 5280 6659 7691 9168 |
| 0525 2162 3651 5228 7077 8240 9480 | 0136 1480 3387 5693 6682 7756 9258 |
| 0966 2315 3667 5335 7099 8253 9529 | 0183 1741 3597 5720 6766 7829 9312 |
| 1131 2445 3774 5581 7105 8283 9589 | 0222 1836 3779 5988 6902 7834 9351 |
| 1168 2527 4173 5585 7134 8286 9663 | 0260 1897 3866 6081 7052 7846 9597 |
| 1231 2574 4337 5676 7158 8541 9681 | 0267 2074 4028 6192 7066 8047 9700 |
| 1244 2603 4360 5819 7168 8684 9746 | 0299 2107 4332 6270 7078 8323 9737 |
| 1292 3058 4434 5902 7352 8689 9861 | 0476 2488 4374 6288 7142 8382 9822 |
| 1439 3102 4486 6206 7453 8868 9978 | 0602 2498 4535 6415 7143 8463 9882 |
| 1495 3111 4536 6220 7630 8877 | 0618 2550 4594 6432 7220 8681 |
| 1547 3166 4635 6409 7636 8926 | 0678 2669 4809 6435 7309 8717 |
| 1832 3245 4649 6431 7673 8930 | 0716 2807 4898 6461 7382 8927 |
| 1940 3270 4683 6513 7926 9008 | 0858 3057 5006 6543 7384 9002 |
| 2033 3503 4727 6560 7928 9022 | 0861 3089 5113 6560 7506 9111 |

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:25/02/23

| DAY - THANGAM SERIES Dr No:175 | DAY - VAIRAM SERIES Dr No:34 |
|---|---|
| 1st Prize Rs.100000/- 426598 | 1st Prize Rs.50000/- 867163 |
| 2nd Prize Rs.7000/- 72441 | 2nd Prize Rs.7000/- 45434 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07824 20784 32341 41794 45404 | 05049 37294 48060 73354 80438 |
| 73728 90045 90158 92189 99613 | 85966 89466 96653 97174 98305 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0942 1541 2102 2885 3473 4484 6372 | 0884 2314 2906 2965 5317 5472 6993 |
| 8707 9773 9979 | 8024 8803 8832 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0560 0574 0830 1946 3452 4019 4316 | 1265 1552 3610 4167 4823 5733 8421 |
| 5177 5695 7927 | 8604 8663 9985 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0044 2825 3988 6031 6718 7729 8971 | 0103 1387 2757 4007 5414 6889 8329 |
| 0471 2836 4056 6034 6911 7769 9033 | 0122 1540 2799 4015 5418 6916 8513 |
| 0604 3114 4077 6155 6919 7804 9077 | 0246 1565 2805 4090 5444 6920 8872 |
| 0803 3127 4250 6209 6988 7975 9102 | 0312 1619 2814 4157 5696 7097 8938 |
| 1017 3154 4492 6269 7053 8076 9128 | 0372 1710 2843 4184 5779 7141 8978 |
| 1104 3201 4752 6295 7187 8096 9207 | 0473 1750 2845 4263 5805 7406 9224 |
| 1297 3345 4770 6307 7196 8100 9388 | 0494 1788 2868 4409 6085 7499 9555 |
| 1518 3358 4915 6369 7243 8150 9390 | 0812 1799 3018 4568 6094 7504 9574 |
| 1694 3382 5087 6376 7327 8230 9787 | 0829 1868 3251 4648 6100 7549 9864 |
| 2010 3615 5402 6411 7417 8320 9801 | 0930 1961 3316 4747 6203 7751 9959 |
| 2267 3724 5449 6493 7562 8425 | 0944 2083 3322 4972 6205 7824 |
| 2298 3788 5523 6525 7563 8561 | 0982 2430 3523 5042 6219 8031 |
| 2329 3791 5701 6551 7636 8744 | 1130 2445 3618 5186 6373 8210 |
| 2351 3811 5707 6689 7694 8857 | 1131 2612 3627 5204 6423 8228 |
| 2773 3964 5975 6693 7705 8907 | 1165 2711 3724 5383 6627 8294 |

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:25/02/23

| DAY - NALLANERAM SERIES Dr No:175 | DAY - MANI SERIES Dr No:34 |
|---|---|
| 1st Prize Rs.50000/- 311149 | 1st Prize Rs.50000/- 499980 |
| 2nd Prize Rs.7000/- 09187 | 2nd Prize Rs.7000/- 60058 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08412 09106 14726 18066 43502 | 02837 14811 33542 38185 58279 |
| 47575 60838 73166 73915 86637 | 60817 64884 71025 79503 80709 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1665 1738 2157 2312 2377 2973 6355 | 3668 4396 5130 5988 6379 6452 6493 |
| 7505 8337 9459 | 7142 7695 8082 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2955 3311 5112 5598 5946 6301 8349 | 0714 2290 2963 3478 4660 5481 6974 |
| 9135 9738 9943 | 7664 9664 9931 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0207 1089 2901 4087 5605 7134 9122 | 0020 1319 2765 3794 4817 6656 8460 |
| 0323 1173 2924 4103 5638 7188 9141 | 0176 1357 2823 3838 4983 6714 8480 |
| 0417 1282 2974 4158 5758 7349 9314 | 0253 1375 2909 4053 5049 6743 8603 |
| 0435 1327 3238 4251 5983 7371 9399 | 0528 1482 3258 4112 5200 6762 8985 |
| 0632 1353 3357 4261 6043 7396 9451 | 0562 1513 3270 4268 5250 6766 9112 |
| 0657 1433 3409 4362 6088 7568 9466 | 0603 1538 3274 4337 5335 6774 9295 |
| 0726 1472 3487 4368 6097 7748 9679 | 0609 1701 3318 4425 5512 6870 9447 |
| 0771 1607 3591 4443 6335 7889 9684 | 0800 1786 3386 4497 5523 6904 9488 |
| 0781 1810 3610 4446 6364 8390 9842 | 0829 1861 3475 4546 5609 7172 9866 |
| 0792 2165 3612 4563 6460 8593 9851 | 0853 1888 3500 4552 5616 7368 9922 |
| 0797 2216 3628 4643 6627 8620 | 0968 2056 3577 4577 5754 7559 |
| 0847 2444 3773 5014 6894 8628 | 0985 2078 3711 4579 5927 7565 |
| 0883 2527 3803 5172 6946 8824 | 1108 2214 3744 4596 6019 7711 |
| 0899 2649 3820 5465 6994 9004 | 1113 2224 3745 4661 6474 7747 |
| 1087 2788 3983 5491 7096 9015 | 1169 2504 3763 4758 6626 7765 |

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:25/02/23

| DAY - KUMARAN SERIES Dr No:175 | DAY - VISHNU SERIES Dr No:175 |
|---|---|
| 1st Prize Rs.50000/- 752371 | 1st Prize Rs.50000/- 145589 |
| 2nd Prize Rs.7000/- 26135 | 2nd Prize Rs.7000/- 68636 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02207 05344 12524 15371 35437 | 09097 11190 20777 54114 63158 |
| 55630 66727 75201 98132 99060 | 70460 77753 79479 92475 98114 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0361 0372 1846 2146 2983 6042 6822 | 0087 1906 3330 3810 6336 6627 8052 |
| 8857 9616 9753 | 8065 9050 9718 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0434 0644 0757 0805 5087 5119 6448 | 1529 2714 2892 3103 4265 5278 5948 |
| 7646 8161 9932 | 8010 8222 9241 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1230 2985 4886 6281 7952 9180 | 0004 1794 4055 5672 7154 7927 8941 |
| 0032 1348 3043 4892 6285 8018 9200 | 0111 2318 4272 5813 7240 7972 9131 |
| 0116 1682 3158 4914 6376 8338 9349 | 0236 2604 4329 5915 7339 8079 9146 |
| 0154 1769 3188 5066 6589 8377 9374 | 0264 2633 4418 6018 7396 8125 9160 |
| 0205 1853 3381 5234 6613 8403 9407 | 0406 2684 4518 6321 7421 8303 9257 |
| 0247 1905 3432 5268 6677 8506 9664 | 0741 2698 4791 6322 7423 8353 9260 |
| 0309 2044 3561 5285 6758 8602 9849 | 0899 2765 5067 6327 7492 8385 9373 |
| 0412 2106 3754 5400 6834 8654 9865 | 0907 3148 5085 6380 7515 8469 9386 |
| 0653 2219 3828 5496 6908 8679 9911 | 1208 3270 5148 6506 7532 8569 9749 |
| 0765 2294 4047 5658 7186 8780 9966 | 1310 3376 5149 6876 7620 8606 9915 |
| 0769 2473 4310 5783 7314 8787 | 1478 3431 5216 6929 7653 8718 |
| 0844 2554 4351 5896 7386 8831 | 1534 3475 5360 6937 7701 8724 |
| 0931 2580 4416 6034 7650 8977 | 1657 3647 5489 6990 7756 8735 |
| 1138 2803 4566 6097 7711 8979 | 1687 3826 5612 7018 7776 8788 |
| 1159 2928 4830 6173 7906 9046 | 1793 4013 5621 7041 7854 8853 |

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:25/02/23

| SWARNALAXMI SERIES Dr No:175 | DAY - LION SERIES Dr No:34 |
|---|---|
| 1st Prize Rs.50000/- 971711 | 1st Prize Rs.50000/- 513314 |
| 2nd Prize Rs.7000/- 93239 | 2nd Prize Rs.7000/- 46983 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14515 25728 36349 47800 58417 | 13996 24448 35270 46361 57768 |
| 69150 71206 71951 82290 82718 | 68344 68854 79374 81419 92634 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2074 2823 3731 4449 5142 5680 7333 | 2261 3999 4853 5158 6577 6606 6934 |
| 7793 7941 8579 | 9288 9395 9979 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0572 0982 1400 3918 4564 7795 8824 | 1274 1868 3012 3408 3938 4917 7999 |
| 9227 9463 9806 | 8242 9159 9461 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0079 0956 2623 4228 5645 7676 9280 | 0218 2073 4458 5412 6943 8395 9405 |
| 0093 1128 2722 4271 5757 7777 9301 | 0229 2181 4480 5610 6954 8437 9511 |
| 0100 1138 2747 4318 5900 7839 9467 | 0346 2493 4587 5731 7101 8449 9656 |
| 0157 1194 3198 4327 6027 7889 9511 | 0521 2500 4589 5869 7128 8477 9743 |
| 0268 1335 3296 4434 6164 7909 9577 | 0561 2595 4667 5955 7140 8638 9749 |
| 0286 1377 3413 4789 6202 7917 9676 | 0811 2754 4848 6041 7152 8786 9796 |
| 0525 1433 3586 4852 6259 7958 9712 | 0861 2771 4868 6042 7487 8800 9879 |
| 0551 1672 3591 4973 6340 8256 9816 | 1085 2973 4892 6230 7506 8836 9889 |
| 0588 1760 3756 4983 6539 8297 9971 | 1113 3257 4895 6334 7649 8862 9906 |
| 0627 2006 3865 5305 6680 8432 9977 | 1167 3293 4971 6349 7821 8937 9994 |
| 0713 2180 4043 5314 6840 8521 | 1304 3570 5183 6402 7873 8999 |
| 0738 2210 4141 5342 6974 8534 | 1434 3767 5292 6589 7985 9144 |
| 0770 2237 4207 5390 7259 8884 | 1697 4200 5308 6712 8093 9180 |
| 0772 2280 4218 5517 7382 8929 | 1733 4363 5358 6806 8212 9249 |
| 0932 2565 4222 5587 7398 8940 | 1846 4418 5405 6838 8345 9303 |

# ఫ్రెండ్‌ను చంపి.. గుండెను చీల్చి

క్రమంలో ఒక అమ్మాయి పరిచయం కాగా హరిహరకృష్ణ అమ్మాయిని ప్రేమించాడు. కొని్న కారణాలవల్ల అమ్మాయి దూరం కావడంతో తన స్నేహితుడు నవీన్ అమ్మాయితో చనువుగా ఉండడం చూసి తన ప్రేమకు తన మిత్రుడే అడ్డు అవతాడని భావించి ఈ నెల 17వ తేదీన హరిహరకృష్ణ నవీన్‌కు ఫోన్ చేసి గెట్ టూ గెదర్ ఉందని చెప్పి నార్కట్‌పల్లినుండి నగరానికి పిలుపించుకున్నాడు. హరిహరకృష్ణ ఇంట్లో కొద్దిసేపు ఉండి తన ద్విచక్ర వాహనంపై నవీన్‌ను ఎక్కించుకుని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగు రోడ్డు పరిసర ప్రాంతాలకు చేరుకున్నారు. ఈ క్రమంలో వీరిద్దరి మధ్య అమ్మాయి విషయంలో వాగ్వివాదం చోటు చేసుకుంది. అప్పటికే హరిహరకృష్ణ తన వెంట తెచ్చుకున్న పదునైన కత్తితో నవీన్ తలను నరికివేసాడు. అనంతరం తల, మొండెం వేరు చేసి గుండెను చీల్చి, చేతి వేలు, మర్మావయవాలు కత్తిరించి అతి దారుణంగా హత్య చేసాడు. నవీన్‌ను హత్య చేసిన అనంతరం హరిహరకృష్ణ నవీన్ కుటుంబ సభ్యులకు నవీన్ ఇంటికి వచ్చాడా అంటూ అడగడంతో నవీన్ హాస్టల్‌లో ఉన్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మరుసటిరోజు హరిహరకృష్ణ మళ్లీ కుటుంబ సభ్యులు నవీన్ హాస్టల్ వద్ద కూడా లేదని నేను కనుకున్నానని మిస్సింగ్ కేసు పెడదామని నవీన్ కుటుంబ సభ్యులను నగరానికి రావాలని నాలుగు రోజుల పాటు నవీన్‌కోసం వెతుకుతున్నట్లు నమ్మించాడు. దీంతో 21వ తేదీన కుటుంబ సభ్యులు నగరానికి వచ్చి హరిహరకృష్ణకు ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో నవీన్ కుటుంబ సభ్యులు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేయడానికి వెళ్లగా నార్కట్‌పల్లిలో ఫిర్యాదు చేయాలని పోలీసులు తెలుపడంతో నవీన్ కుటుంబ సభ్యులు కళాశాలకు వెళ్లి అక్కడినుండి నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. దర్యాప్తులో భాగంగా హరిహరకృష్ణ అందుబాటులోకి రాకపోవడంతోపాటు కుటుంబ సభ్యుల ఒత్తిడి పెరగడంతో శుక్రవారం రాత్రి అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులకు హరిహరకృష్ణ లొంగిపోవడం జరిగింది.

**వాట్సాప్‌లో శరీర భాగాలను అమ్మాయికి పంపిన నిందితుడు...**

నవీన్‌ను అత్యంత పైశాచికంగా, అతి కిరాతకంగా నరికి చంపిన తర్వాత మృతదేహం శరీర భాగాలను విడివిడిగా ఫోటోలు తీసి తను ప్రేమించిన అమ్మాయితోపాటు ఇతరులకు వాట్సాప్‌లో పంపించినట్లు తెలుస్తుంది.

**పోలీస్ స్టేషన్ వద్ద నవీన్ కుటుంబ సభ్యుల ఆందోళన...**

ఓ అమ్మాయికోసం తన స్నేహితుడే నవీన్‌ను అత్యంత పైశాచికంగా, అతి కిరాతకంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ నవీన్ కుటుంబ సభ్యులు అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. నవీన్‌ను హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని, అతనికి సహకరించిన వ్యక్తులను కూడా శిక్షించాలని ఆందోళన చేసారు. నవీన్ కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలంటూ బంధుమిత్రులు డిమాండ్ చేసారు. కళాశాల విద్యార్థులు వందల సంఖ్యలో పోలీస్ స్టేషన్ వద్దకు రావడంతో కొద్దిసేపు ఉధృత పరిస్థితి నెలకొంది. అక్కడికి వచ్చిన పోలీసు ఉన్నతాధికారులు కుటుంబ సభ్యులకు నచ్చచెప్పి నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని ప్రభుత్వంనుండి సహాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.

**పథకం ప్రకారమే హత్య....**

నవీన్‌ను హత్య చేసిన సంఘటన పథకం ప్రకారమే జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తుందని ఎల్‌బినగర్ డిసిపి సాయిశ్రీ తెలిపారు. నిందితుడు తన వెంట కత్తిని తీసుకువచ్చాడంటే అది క్షణికావేశంలో జరిగిన హత్య కాదని పథకం ప్రకారమే జరిగిందన్నారు. నవీన్‌పై హరిహరకృష్ణ పగ పెంచుకోవడంతోనే ఈ హత్యకు దారితీసినట్లు భావిస్తున్నారు. దర్యాప్తులో అన్ని విషయాలు బట్టబయలు అవుతాయని తెలిపారు.



రాయ్‌పూర్‌లో శనివారం జరిగిన కాంగ్రెస్ ప్లీనరీలో సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే తదితరులు

# సోనియా రిటైర్!

వ్యవస్థనూ బిజెపి,ఆర్‌ఎస్‌ఎస్ తమ ఆధీనంలోకి తీసుకొని చిన్నాభిన్నం చేస్తున్నాయని ఆమె విమర్శించారు. కొద్దిమంది వ్యాపారవేత్తలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం దేశ ఆర్థిక వ్యవస్థ పతనానికి కారణమవుతోందని ఆమె అన్నారు. కాంగ్రెస్ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని..అన్ని మతాలు, కులాలు, జెండర్ ప్రజల సమస్యల గురించి ఆలోచిస్తుందని, అందరి కలల సాకారం కోసం పని చేస్తుందని సోనియా అన్నారు. మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలను లక్ష్యంగా చేసుకొని బిజెపి దేశంలో విద్వేషాగ్నిని రగిలిస్తోందని ఆమె ఆరోపించారు. రాజ్యాంగ విలువలను కేంద్ర ప్రభుత్వ చర్యలు కాలరాస్తున్నాయని ఆమె విమర్శించారు. ఖర్గే నాయకత్వంలో 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించే లక్ష్యంతో పని చేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సోనియాగాంధీ పిలుపునిచ్చారు.

**క్రియాశీలక రాజకీయాలకు గుడ్‌బై కాదు..!:ఎఐసిసి చత్తీస్‌గఢ్ ఇంచార్జ్ కుమారిసెల్జా**

కాంగ్రెస్ ప్లీనరీలో మాట్లాడుతూ సోనియాగాంధీ చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీ శ్రేణుల్ని గందరగోళానికి గురి చేయడంతో వివరణ ఇచ్చేందుకు ఆ పార్టీ నేతలు యత్నించారు. భారత్‌జోడో యాత్రతో తన ఇన్నింగ్స్ ముగియడం ఎంతో సంతోషంగా ఉన్నదన్న సోనియా వ్యాఖ్యల అర్థం క్రియాశీలక రాజకీయాల నుంచి వైదొలగడానికి సంబంధించి కాదని ఎఐసిసి చత్తీస్‌గఢ్ ఇంచార్జ్ కుమారిసెల్జా తెలిపారు. పార్టీ అధ్యక్ష పదవి నుంచి వైదొలగడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారని సెల్జా పేర్కొన్నారు. ప్లీనరీలో సోనియా తన ప్రసంగంలో రాహుల్ చేపట్టిన

**భారత్‌జోడో యాత్ర గురించి ప్రస్తావించినపుడు ఈ వ్యాఖ్యలు చేశారు.**

శనివారం జరిగిన ప్లీనరీలో సోనియా నేతృత్వంలో కాంగ్రెస్ సాధించిన విజయాలపై ఓ వీడియోను ప్రదర్శించారు. 1998లో సోనియా పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిననాటి నుంచి పార్టీలో జరిగిన కీలక మార్పుల గురించి కూడాఅందులో ప్రస్తావించారు. ఆ వీడియో చూసిన తర్వాత సోనియా మాట్లాడుతూ..ఈ వీడియోను చూస్తే నేను ఎంత ముసలిదాన్ని అయిపోయానో అర్థమవుతోంది. అందుకే మల్లికార్జునఖర్గే నేతృత్వంలో యువతముందుకు రావాలి అని ఆమె పిలుపునిచ్చారు. పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ అధ్యక్షస్థానాన్ని చేపట్టిన ఖర్గేను ఆమె అభినందించారు. సోనియాగాంధీ 1998 నుంచి 2017 వరకు కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పనిచేశారు. ఆ తర్వాత ఆబాధ్యతలను తనతనయుడు రాహుల్‌కి అప్పగించారు.అయితే, 2019 లోక్‌సభ ఎన్నికల్లోపార్టీకి ఆశించిన స్థానాలు రాకపోవడంతో అధ్యక్షపదవికి రాహుల్‌రాజీనామా చేశారు. దాంతో, మరోసారి తాత్కాలిక అధ్యక్షురాలిగా సోనియా బాధ్యతలు చేపట్టాల్సి వచ్చింది. గతేడాది కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి నిర్వహించిన ఎన్నికల్లో తన కుటుంబసభ్యులను పోటీ చేయకుండా సోనియా సూచించారు. దాంతో, సోనియాకు అనుకూలమైన వ్యక్తిగా పేరున్న ఖర్గే అధ్యక్ష స్థానానికి భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు.

# అందరికి సమన్యాయం

తరం విద్యార్థులకు సమాచారం, విజ్ఞానాన్ని పొందటానికి అవకాశాలు విస్తృతంగ మెరుగ్గా ఉన్నాయన్నారు. విద్యార్థులు చదువులు పూర్తి చేసుకున్న తరువాత కేవలం తమనకు చదువు చెప్పిన వారిని మాత్రమే బోధకులను మాత్రమే కాక తాము చదువుకున్న సంస్థ అభివృద్ధికి పాటు పడిన సహాయక సిబ్బంది,కార్మికుల శ్రమను కూడ గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. జీవించే హక్కులో భాగంగ సుప్రీంకోర్టు గుర్తించిన వ్యక్తి గౌరవం అనే భావానికి ఇది నిజమైన అర్థం అని అన్నారు. న్యాయ విద్యార్థులు లా సబ్జెక్టులకు బయట ఉండే సాహిత్యం, తదితర విషయాలను చదివే అలవాటులను విద్యార్థులు పెపొందించుకోవాలన్నారు. వేడుకల సమయంలో సమాజానికి సంబంధించిన పెద్ద సమస్యల గురించి ఆలోచించే అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. చట్టం అమలు, న్యాయం అందించటంలో సానుభూతి అనేది చాలా ముఖ్యమైన అంశం అని, ఇదీ న్యాయమైన సమాజాన్ని అన్యమైన స్థితి నుంచి వేరు చేస్తుందని అన్నారు. సానుభూతి,దయాగుణం న్యాయం అందించటంలో కీలకమని అన్నారు. న్యాయం పట్ల దయతో కూడిన దృక్పథాన్ని సులభతరం చేస్తుందని, ప్రోత్సహిస్తుందన్నారు. పెద్ద సంఖ్యలో మోటారు ప్రమాద కేసులను పరిష్కరించేటపుడు దానిలో సాంకేతిక అంశాలను మానవీయ సహానుభూతి దృష్టిసమతూకం వేస్తూ సుప్రీంకోర్టు సానుభూతితో మిళితం అయి తీర్పులు ఇస్తుందన్నారు. సానుభూతి విలాసం కాదని పునరుద్ఘటించారు. చదువులో వృత్తి జీవితంలో మెరుగుగా రాణించినపుడే మన జీవితాలు మెరుగ్గా ఉంటాయన్నారు. సానుభూతి, కరుణ, స్నేహభావం విలువలను పెపొందించినపుడే విద్య సంపూర్ణమవుతుందని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ పేర్కొన్నారు. మన విద్యా సంస్థలు విద్యార్థుల మధ్య పోటీలను ప్రోత్సహించటలో తమను తాము పరిమితం చేసుకోకుండా తాదాత్మ్యం సహాను భూతులను కూడ కీలకమైన అంశాలుగ ఉండే విధంగ విద్యార్థుల జీవన దృక్పథాలను రూపొందించాలని ఆయన అన్నారు. జీవితంలో శ్రేష్టత అనేది సానుభూతి లేకుండ పోదని అన్నారు. పట్టాలు అందుకున్న పట్టభద్రులు ఈ విలువల కోసం తమ జీవితం అంతా పాటు పడుతూనే ఉండాలని డివై చంద్రచూడ్ సూచించారు. నల్సార్ వైస్‌చాన్సలర్ ప్రొ.శ్రీకృష్ణదేవరావు పేర్కొంటూ నల్సార్ రజతోత్సవ సంవత్సరంలో నల్సార్ కొత్త శిఖరాలను లక్ష్యాలను సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో యూనివర్సిటీ మల్టీ డిసిప్లినరీగా తీర్చిదిద్దుతామన్నారు. నల్సార్ విశేష విజయాలు సాధించిన ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆయన అభినందించారు. పట్టభద్రులు జీవితంలో అభివృద్ధి చెందాలని, అన్ని రంగాలలో మానవీయ విలువలను పాటించాలని సూచించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వంటి గొప్ప నాయకులు ఊహించిన న్యాయమైన సామాజిక ఆర్థిక వ్యవస్థను నిర్మించటానికి పట్టభద్రులు తమ మూలాలకు దగ్గరగా ఉండాలని ఆయన సూచించారు. స్నాతకోత్సవంకు ముందుగా రిజిస్ట్రార్ విద్యులతారెడ్డి ఆధ్వర్యంలో సాంప్రదాయక పద్దతిలో ఊరేగింపు జరిగింది.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ రామసుబ్రహ్మణ్యం, జస్టిస్ నరసింహా, మాజీ న్యాయమూర్తులు ఎస్ ఎస్‌ఎం ఖాద్రీ, పివి రెడ్డి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్‌పర్సన్ మనన్ కుమార్ మిశ్రా, మాజీ వైస్‌చాన్సలర్ రణభీర్‌సింగ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పిజి, డిగ్రీ న్యాయవిద్యను పూర్తి చేసుకున్నవారికి సర్టిఫికెట్స్‌ను అందజేశారు. బిఎ ఎల్‌ఎల్‌బిలో తన్వి ఆప్టే పద కొండు బంగారు పతకాలను సాధించారు. ఉత్తమ విద్యార్థులకు 58గోల్డ్‌మెడల్స్‌ను అందజేశారు. ప్రతిభ చాటిన ఉపాధ్యాయులకు కూడ ప్రశంసా పత్రాలు అందజేశారు. 18వ ఐసిసి అంతర్జాతీయ వాణిజ్య మధ్య వర్తిత్వ పోటీలో వరల్డ్ ఛాంపియన్ షిప్ గెలుచుకున్న విద్యార్థులకు మరింత ప్రశంసా పత్రం కూడ జట్టు సభ్యులకు అందజేశారు. నల్సార్ టీమ్ ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన న్యాయసంబంధ మధ్యవర్తిత్తం పోటీలో గెలిచిన మొదటి భారతీయ జట్టు దీనితో పాటు నల్సార్ ప్రచురించిన బుక్స్‌ను ఆవిష్కరించారు.

## వారం - వర్జ్యం

**26-2-2023 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
సప్తమి తె.04-46; భరణి ఉ.08-11
వర్జ్యం రా.08-33 ల 10-11
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** రుణాలు తీరుస్తారు. ఉత్సాహంగా గడుస్తుంది.

**వృషభం:** సంతానం గురించి ఆలోచిస్తారు. సమస్యలు పరిష్కారం.

**మిథునం:** శుభ కార్యాలకు అనుకూలం. సంతోషంగా గడుస్తుంది.

**కర్కాటకం:** ప్రతికూలతలు ఉంటాయి. సామాన్య ధన లాభం.

**సింహం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కన్య:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.సామాజిక సంఘర్షణకు లోనవుతారు.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఖర్చులు ఉంటాయి.

**వృశ్చికం:** మానసిక ఆందోళనకు లోనవుతారు. బంధువులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**మకరం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కుటుంబ సౌఖ్యం.

**కుంభం:** ఆర్థికంగా బాగుంటుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మీనం:** వ్యాపారులకు లాభదాయకం. పుణ్యకార్యాలు చేస్తారు.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

## 3 'ఐ'లతోనే ప్రగతి

కల్వకుంట్ల తారక రామారావు పాల్గొన్నారు. రానున్న రోజులలో మరిన్ని ఆవిష్కరణలను తీసుకురావాలని ఆశిస్తున్నట్లు మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. ఇన్నోవేసన్, ఇన్ఫ్రాస్ట్రక్చర్... ఇన్‌క్లూజీవ్ గ్రోత్... ఈ మూడు అంశాలు దేశాన్ని ప్రగతి బాటలో నడిపించేందుకు ఎంతో ప్రభావితం చేస్తాయని మంత్రి పేర్కొన్నారు. రెండో రోజు కార్యక్రమాల్లో భాగంగా డేటా ఎనలిటిక్స్,ఇంటిగ్రేటెడ్ హెల్త్‌కేర్, అంతర్జాతీయ సప్లై చైన్ వంటి అంశాలపై చర్చ కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో పాల్గొన్న జీవన్ సైంటిఫిక్ టెక్నాలజీ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ రవీందర్ తంగళ్లపల్లి భవిష్యత్తులో లైఫ్ సెన్సెస్ రంగంలో రానున్న సాంకేతికతలు,ఇంటిగ్రేటెడ్ హెల్త్ కేర్ మోడల్స్... వంటి అంశాలపై ఏర్పాటు చేసిన చర్చ సమావేశాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రెండు రోజులుగా జరుగుతున్న ఈ సదస్సులో స్టార్ట్ ఎక్స్పోలో 76 స్టార్టప్ సంస్థలు పాల్గొనగా.. టాప్ 5 స్టార్టప్‌లకు మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. వైకల్యం ఉన్నవారికి లేదా ప్రమాదంలో చేతులు పోగొట్టుకున్న వారికి కృతిమ చేతులను తయారు చేసిన ఎక్స్‌బాట్ డైనమిక్స్ స్టార్టప్ సంస్థ వ్యవస్థాపకుడు మనీష్ కుమార్‌కు బెస్ట్ స్టార్టప్ అవార్డు అందజేశారు. ల్యాంబ్ డేగన్ థెరప్యూటిక్స్ సంస్థ రెండో స్థానంలో,ప్రతిభ హెల్త్ కాన్ మూడో స్థానంలో,రాంజీ జెనో సెన్సార్ నాలుగో స్థానంలో,సత్య ఫార్మా సంస్థ ఐదో స్థానంలో నిలిచాయి. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో శాస్త్రవేత్తలు, పలు విద్యా సంస్థల ప్రముఖులు పాల్గొన్నారు.

# ఒకే గదిలో ఉంటున్న ఇద్దరు యువకుల ఆత్మహత్య

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఒకేగదిలో ఉంటున్న ఇద్దరు యువకులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ విజయపురికాలనీలో అద్దెకు ఉంటున్న ఇద్దరు ఆత్మహత్య చేసుకున్నారని సమాచారం రావడంతో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించామని తెలిపారు. ఒకే గదిలో ఉంటున్న ఇద్దరు ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలవరం రేపింది. మేడ్చల్ మండలం ఘణ్‌పూర్‌కు చెందిన తొంపల నివాస్ (19) చౌదరిగూడలోని విజయపురికాలనీలో అద్దెకు ఉంటూ ప్రిన్‌స్టన్ కళాశాలలో బి-ఫార్మసీ 3వ సంవత్సరం చదువుతున్నాడు. శనివారం సాయంత్రం గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. ఇదే గదిలో ఉంటున్న భద్రాది కొత్తగూడెం జిల్లా కోరుకొండకు చెందిన గొరుగుల సాయిగణేశ్ (21) ఎంజేఆర్ మాల్‌లో పనిచేస్తున్నాడని బాత్‌రూమ్‌లో విషపూరితమైన మాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. అదే ఇంటిలో కింద అంతస్థులలో ఉంటున్న ఉన్న ఒడిశాకు చెందిన యువకుడు గమనించి స్థానికులకు పోలీసులకు సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐ రామునాయక్‌లు ఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. మృతుల బంధువులకు సమాచారం ఇవ్వడంతో ఒకరు వచ్చి శవాన్ని చూశారని ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఇద్దరి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని ఈమేరకు మృతుల కుటుంబసభ్యుల ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని సీఐ పేర్కొన్నారు.



ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి నివాస్, సాయిగణేశ్ (ఫైల్)

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 14

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 25:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 14 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,656 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3209 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,86,377 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,466 మంది కోలుకోగా (99.50శాతం) శనివారం ఆరుగురు కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 79కు చేరింది. శనివారం జిహెచ్ఎంసి పరిధిలో 12 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# తెలంగాణ మోడల్‌ను కోరుకుంటున్న మహారాష్ట్ర ప్రజలు

## ● ముంబయి పర్యటనలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 25:** తెలంగాణ పాలనను మహారాష్ట్ర ప్రజలు ప్రతిరూపంగా కోరుకుంటున్నారని భారత్ రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) పార్టీ నాయకురాలు కల్వకుంట్ల కవిత శనివారం పేర్కొన్నారు. మహారాష్ట్ర అభివృద్ధిలో తమ పార్టీ కీలక భాగస్వామి అవుతుందని, ఇక్కడి ప్రజల కోసం తాము పనిచేస్తామని ఆమె ప్రకటించారు.
ఒక జాతీయ సదస్సులో పాల్గొనేందుకు ఆదివారం ముంబాయి వెళ్లిన కవిత అక్కడ మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతుందని, ముఖ్యంగా పొరుగునే ఉన్న మహారాష్ట్రలో ఇంకా ఎక్కువ చర్చ నడుస్తుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో 24 గంటల తాగునీరు ఇవ్వగలుగుతోందని, మహారాష్ట్ర ప్రభుత్వం ముంబాయిలో ఎందుకు అలా చేయలేకపోతోందని, రోజుకు రెండు గంటలు మాత్రమే తాగునీరు ఇస్తున్నదని ఎందుకు చెప్పలేకపోతున్నారని ఆమె ప్రశ్నించారు. తమ రాష్ట్రంలో బిఆర్ఎస్ కార్యకలాపాలను విస్తరించాలని మహారాష్ట్ర ప్రజలు అభ్యర్థిస్తున్నారని ఆమె తెలిపారు. తెలంగాణ మహారాష్ట్రతో దాదాపు 1,000 కి.మీ. సరిహద్దును పంచుకుంటోందని, అయితే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పరంగా చాలా తేడా ఉందని తెలిపారు.
తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు మహారాష్ట్రప్రజలు కోరుకుంటున్నట్లు చెప్పారు. మహారాష్ట్ర ఎన్నికల్లో పోటీ చేసే విషయమై బిఆర్ఎస్ పార్టీ ప్రకటన చేస్తుందని కవిత తెలిపారు.
దేశంలో ఇప్పటి వరకు విద్యుత్ తాగునీరు సాగునీరు అందించడం వంటి కనీస సదుపాయాలను ఎవరు కల్పించలేరని, కానీ తెలంగాణలో మాత్రం 98శాతం సదుపాయాల కల్పనను పూర్తి చేశామని, కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రమే ఇంత చేస్తే దేశ వ్యాప్తంగా ఎందుకు చేయేరని అన్నారు. మహారాష్ట్ర ప్రగతి శీల అభివృద్ధిలో బిఆర్ఎస్ పార్టీ భాగస్వామ్యం అవుతుందని ప్రకటన చేశారు. శివాజీ, అంబేద్కర్‌తో పాటు అనేక మంది మహానుభావుల స్ఫూర్తితో తాము ప్రజల కోసం పనిచేస్తామని అన్నారు. శరత్ పవార్, ఉద్దవ్ ఠాక్రే వంటి నాయకులను కలుస్తారా అని విలేకరులు అడగ్గా శరత్ పవార్‌తో కెసిఆర్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, ఉద్యమానికి కూడా ఆయన ఎంతగానో తోడ్పడ్డారని తెలిపారు.



# వీధి కుక్కల నియంత్రణకు జిహెచ్ఎంసి చర్యలు

## పురపాలక, జిహెచ్ఎంసి మార్గదర్శకాలు జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** కుక్కల బెడద నుంచి విముక్తి కోసం జిహెచ్ఎంసి చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న కుక్కకాటు సంఘటనలు దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేయాలనే సంకల్పంతో రాష్ట్ర పురపాలకశాఖ, జిహెచ్ఎంసి సంయుక్తంగా కుక్కల బెడద నివారణకు మార్గదర్శకాలు జారీ చేశారు. రాష్ట్రంలో కుక్కల బెడద సంఘటన జరగకుండా అన్ని పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఈ నేపథ్యంలో జిహెచ్ఎంసిలో కూడా జరుగుతున్న కుక్కల బెడద వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలో జంతు పరిరక్షణకు అనేక చర్యలు చేపటడం జరుగుతున్నది. నగరంలో నలువైపులా జంతు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, స్వచ్ఛంద సంస్థల సహకారంతో వాటిని నిర్వహించడం జరుగుతుంది. ఇటీవల పెంపుడు జంతువుల క్రిమిటోరియాలను కూడా ఆరు జోన్‌లలో ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నాట్లు, కక్కల భర్త్ కంట్రోల్ చేయడానికి, దీంతో పాటు రేబీస్ వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా 30 సర్కిల్లో 30 వాహనాలను ఏర్పాటు చేసి స్టెరిలైజేషన్‌తో పాటు వ్యాక్సినేషన్ చర్యలు చేయడం జరుగుతున్నది. గతంలో కుక్కల గణన సేకరణ సందర్భంగా 5.75లక్షల కుక్కట్లు ఉన్నట్లు నగరంలో ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, అందులో 75శాతం 80వాతం వరకు భర్త్ కంట్రోల్ చేయడం జరిగింది. జంతు పరిరక్షణకు జాతీయ యానిమల్ బోర్డు, సుప్రింకోర్టు ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నది. కుక్కకాటుకు నివారణకు ప్రజలను అప్రమత్తం చేసేందుకు తగిన కార్యాచరణ జిహెచ్ఎంసి ప్రకటించింది. ముఖ్యంగా కుక్కల కాటు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రజలు తెలుసుకునేందుకు అవగాహన కల్పించేందుకు కరపత్రాలను పంచుతున్నట్లు తెలిపారు. కుక్కకాటు నివారణకు పాఠశాల, కళాశాల విద్యార్థులు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులకు, స్వయం సహాయక సంఘాల మహిళలకు స్లమ్ ఫెడరేషన్ సభ్యులకు అవగాహన కల్పించనున్నారు.
- యానిమల్ భర్త్ కంట్రోల్, యాంటీ రేబీస్ ప్రోగ్రాం పర్యవేక్షణ కోసం ప్రతి జోన్‌కు ఒక జాయింట్ కమిషనర్ నియామకం
- వెంటర్నరీ విభాగం ద్వారా వీధి కుక్కల పట్టుకోవడం కోసం ప్రత్యేకంగా డ్రైవ్‌లను నిర్వహిస్తున్నారు. అన్ని సర్కిళ్లలో ఎక్కువ సంఖ్యలో వీధి కుక్కల స్టెరిలైజేషన్ ముమ్మరంగా చేపట్టారు.
- ఎక్కువ సంఖ్యలో కుక్కలు ఉన్న ప్రాంతాలను అంచనా వేయడం, గుర్తించడం, ఈ విషయంలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌లు, స్లమ్ లెవల్ ఫెడరేషన్‌లను కలుపుకుని అన్ని వీధి కుక్కలను స్టెరిలైజ్ చేయడం, వ్యాక్సినేషన్ వేయడం, ఆ ప్రాంతాల్లో కుక్కకాటుకు గురికాకుండా నిరోద చర్యలు చేపట్టడం జరుగుతుంది
-వీధి కుక్కలు గుమికూడకుండా ఉండేందుకు ఆహార పదార్థాలను వీధుల్లో/బహిరంగప్రదేశాలలో విసిరే మాంసదుకాణాలు, ఫంక్షన్ హాళ్లు, హోటళ్లు, మొదలైన వారిపై వేయకుండా నోటీసులు జారీ చేయడం ఆదేశాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
-మూసి నదికి ఇరువైపులా 100శాతం వీధి కుక్కలను పట్టుకోవడం కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం, వాటికి స్టెరిలైజేషన్ చేయడం కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం
- అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో, కళశాలలో పిల్లలకు, నప్రజలకు అవగాహన కల్పించనున్నారు
- వీధి కుక్కల దాహాన్ని తీర్చేందుకు వేసవిలో వాటి దాడులును తగ్గించడానికి అనువైపు ప్రదేశాలలో నీటి వసతి కల్పించడం అన్ని ఏర్పాటు చేయనున్నారు.
- ప్రలజు తమ ప్రాతాల్లో కుక్కల బెడద, స్టెరిలైజేషన్ చేయని వీధి కుకనకలను నివేదించడానికి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన 040 21 11 11 11కు ఫోన్‌కు గానీ, మై జిహెచ్ఎంసి యాప్‌కు ఫోన్ చేయవచ్చునని తెలిపారు.
-కుక్కకాటు నివారణకు స్వచ్ఛద సంస్థలు, జంతు ప్రేమికులు, ప్రజాప్రతినిధులు అందరూ కలిసి కృషి చేయాలని, ప్రజలు కూడా పూర్తి సహకరించాలని జిహెఎచ్ఎంసి కోరింది.

# దండకారణ్యంలో అలజడి

## ● కుందేడు అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు ● ముగ్గురు డిఆర్జీ జవాన్‌లు మృతి

**చర్ల, ప్రభాతవార్త :** దండకారణ్యంలో సామాంతర పాలన సాగిస్తున్న మావోయిస్టులు వరుస అలజడులకు పాల్పడుతున్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో వారి ఉనికి లేకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల సమన్వయంతో ప్రత్యేక ప్రణాళికలు రచించి ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో మహారాష్ట్ర, తెలంగాణ ఏవోబి ప్రాంతాలలో మావోయిస్టులకు భద్రత బలగాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం సాగుతుంది. మావోయిస్టులకు పెట్టని కోటలా ఉన్న దండకారణ్యంలో మావోల ఏరివేత లక్ష్యంగా నిత్యం కూంబింగ్ జరుగుతుంది. కూబింగ్‌కు వచ్చే పోలీసులకు మావోయిస్టులకు అక్కడక్కడా ఎదురు కాల్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ క్రమంలో కొన్ని సందర్భాలలో మావోయిస్టులు పై చెయ్యి సాధిస్తుండగా మరికొన్ని సందర్భాల్లో భద్రతా బలగాల దూకుడుకు మావోలు చనిపోతున్నారు. ఇలా నిత్యం దండకారణ్యంలో జరుగుతున్న అతర్యుద్ధంలో ఎందరో బలి అవుతున్నారు. గడిచిన నాలుగు రోజుల క్రితం ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర సరిహద్దులోని చెక్‌పోస్టులపై మావోయిస్టులు మెరుపుదాడి చేశారు. ఈ దాడిలో ఒక హెడ్‌కానిస్టేబుల్ మరో కానిస్టేబుల్‌తో పాటు ఓ పౌరుడు సైతం హతమయ్యాడు. తాజాగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా జేగురుగొండ పోలీసే స్టేషన్ పరిధిలోని కుందేడు అటవీ ప్రాంతంలో శనివారం మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారంతో మావోయిస్టులే లక్ష్యంగా కూంబింగ్ చేపట్టిన డిఆర్జీ బలగాలకు మావోలు తారసపడడంతో తిరుప్రయాణం అయ్యారు. ఈ క్రమంలో ముందుగానే భద్రత బలగాల రాకను పసిగట్టిన మావోలు ఈ ప్రాంతంలో మాటు వేసి భద్రత బలగాలపై కాల్పులకు తెగబడ్డారు. మావోయిస్టులకు దిగడంతో విధిగా డీఆర్జీ బలగాలు సైతం ఎదురుకాల్పులు జరిపారు. ఇరు వర్గాల మధ్య కొద్దిసేపు పరస్పర కాల్పులు చోటుచేసుకున్నాయి. మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో ముగ్గురు డీఆర్జీ జవాన్లు మృతిచెందారు. మృతిచెందిన వారిలో ఆసిరామ్‌సింగ్‌నాగ్, అసిస్టెంట్ కానిస్టేబుల్ కుంజం జోగా వంజం భీమా అనే జవాన్లు మృతిచెందారు. మావోయిస్టులు కాల్పులకు దిగటంతో భద్రత బలగాలు సమీపంలోని బేస్ క్యాంపు సమాచారం చేరవేశారు. దీంతో పోలీసు ఉన్నతాధికారులు హుటాహుటిన ఎదురుకాల్పులు ఘటన ప్రాంతానికి అదనపు బలగాలను తరలించి మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. దీంతో జేరుగుగొండ పోలీసు స్టేషన్ పరిధిలో అటవీ ప్రాంత గ్రామాలలో ఆందోళన నెలకొంది. ఎటు నుండి ఏ ప్రమాదం వచ్చి పడుతుందో అన్న ఆందోళన అక్కడి ప్రజానీకానికి నెలకొంది. దండకారణ్యంలో చోటుచేసుకున్న సంఘటన నేపథ్యంలో పోలీసులు సరిహద్దు ప్రాంతాలలో నిఘాను కట్టుదిట్టం చేశారు.



# ముమ్మరంగా కొనసాగుతున్న 'కంటి వెలుగు'

### ఇప్పటివరకు 53.85 లక్షల మందికి కంటి పరీక్షలు

### 6.93 లక్షల ప్రిస్కిప్షన్ అద్దాల పంపిణీకి రెఫర్

### జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో కంటివెలుగు శిబిరాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ప్రజల జీవితాలలో కొత్త కాంతులు వస్తున్నాయి. కంటి సమస్యలతో బాధపడే వారి ఇబ్బందులను తొలగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ప్రారంభించిన కంటి వెలుగు శిబిరాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారు. కంటి పరీక్షలు చేయించుకునేందుకు నగరాలు, పట్టణాలకు, ఆసుపత్రులకు వెళ్లే అవసరం లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో జనావాసాల వద్ద కంటి వెలుగు శిబిరాలు నిర్వహించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాల్లో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు క్యాంపులకు యువతీ యువకుల నుంచి వృద్ధుల వరకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తున్నది. వయస్సు నిమిత్తం లేకుండా కంటి వెలుగు క్యాంపులకు వచ్చి కంటి పరీక్షలు చేయించుకుంటున్నారు.
కంటి వెలుగు క్యాంపుల నిర్వహణలో ప్రజాప్రతినిధులు, అధికారులు చురుకైన పాత్ర వహిస్తూ ప్రజలు కంటి వెలుగు క్యాంపుల వద్ద సకాలంలో చేరుకునే విధంగా ముందస్తుగా అవగాహన కల్పించి తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తూ క్యాంపు విజయవంతానికి కృషి చేస్తున్నారు. కంటి పరీక్షల నిర్వహణలో వచ్చే ఖర్చుకు భయపడో, అవగాహన లేక పరీక్షలు చేయించుకోని వారికి కంటి వెలుగు కార్యక్రమం ఒక వరంలా మారిందని.. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు అందించడంతో ప్రజలు సంబురపడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 53,85,071 మంది ప్రజలకు 1500 వైద్య బృందాలతో కంటి పరీక్షలు నిర్వహించారు. 9,93,461 మందికి రీడింగ్ గ్లాసులు అందజేశారు.

# విద్యుత్ ఉద్యోగులకు త్వరలో పిఆర్సీ

### మంత్రి జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** విద్యుత్ ఉద్యోగులకు త్వరలో పిఆర్సీపై ఒక ప్రకటన చేస్తామని ఆ శాఖ మంత్రి జి జగదీశ్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు విద్యుత్ ఉద్యోగులకు పిఆర్సీని అమలు చేయాలని శనివారం విద్యుత్ జెఎసి వినతి పత్రం సమర్పించింది. దీనిపై మంత్రి సానుకూలత వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రితో మాట్లాడి వారం రోజుల్లోనే పిఆర్సీ అమలుపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# ఆర్టీసి ఇద్దరు డ్రైవర్లకు హీరోస్ ఆఫ్ ది రోడ్ పురస్కారాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రహదారి భద్రత కేటగిరీలో ఇద్దరు ఆర్టీసీ డ్రైవర్లకు ప్రతిష్టాత్మకమైన హీరోస్ ఆన్ ది రోడ్ పురస్కారాలు లభించాయి. అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ ఈ విషయాన్ని శనివారం ప్రకటించింది. పట్టణ, గ్రామీణ విభాగాల్లో ఈ అవార్డులను ఇచ్చింది. హైదరాబాద్ కుషాయిగూడ డిపోకు చెందిన కె రంగారెడ్డి, సూర్యాపేట్ డిపోలో పనిచేస్తున్న కె సోమిరెడ్డిలు ఈ పురస్కారాలకు ఎంపికయ్యారు. తమ సర్వీస్‌లో ప్రమాదర రహితంగా విధులు నిర్వర్తించినందుకుగాను ఇది దక్కింది. ఏప్రిల్ 18న ఢిల్లీలో ఈ పురస్కాలతో పాటు, ట్రోఫీలను కేంద్ర మంత్రి గడ్కరీ పంపిణీ చేయనున్నారు. ఆర్టీసీకి చెందిన ఇద్దరు డ్రైవర్లకు పురస్కారాలు లభించడంతో ఆ సంస్థ ఛైర్మన్, ఎండిలు గోవర్ధన్, సజ్జనర్‌లు అభినందనలు తెలిపారు.

# ఇంకా విషమంగానే వైద్య విద్యార్థిని ఆరోగ్యపరిస్థితి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన పిజి వైద్యవిద్యార్థిని ధరావత్ ప్రీతి(26) ఆరోగ్యపరిస్థితి ఇంకా విషమంగానే ఉందని నిమ్స్ వైద్యులు వెల్లడించారు. ఎక్మో వెంటిలేటర్‌పై నాలుగు రోజులుగా వైద్యం అందిస్తున్నా మన్నారు. ప్రీతి ఆరోగ్యపరిస్థితిని ఆరా తీసేందుకు రెండు రోజులుగా మంత్రులు సత్యవతిరాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావుతోపాటు గిరిజన సంఘాల నేతలు ఆసుపత్రికి వచ్చారు. అదేవిధంగా శుక్రవారం రాత్రి ప్రీతిని పరామర్శించేందుకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు నిమ్స్ ఆసుపత్రికి వెళ్లి ప్రీతి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. తిరిగి వెళుతున్న సమయంలో మంత్రి హరీశ్ రావు వాహనాన్ని లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర నేతలు అడ్డుకునే ప్రయత్నం చేస్తూ మంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన కొందరు లంబాడి ఐక్య వేదిక ప్రతినిధులను అరెస్టుచేసి పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

### ప్రీతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది: సునీతా లక్ష్మారెడ్డి

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన పిజి విద్యార్థిని ప్రీతి త్వరగా కోలుకోవాలని కోరుకుంటామని మహిళా కమిషన్ ఛైర్మన్ సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం నిమ్స్ ఆస్పత్రిలో ప్రీతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రీతి కండీషన్ క్రిటికల్‌గానే ఉందని అన్ని రకాలుగా వైద్యం అందించాలని వైద్యులకు చెప్పామన్నారు. ఆమె ఆరోగ్య పరిస్థితి మెరుగుపడాలని కోరుకుంటున్నామన్నారు. ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరమని బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని మహిళా కమిషన్‌గా ఘటనపై అన్నివిధాలుగా విచారణ చేపడతామన్నారు. బాధితురాలికి తప్పకుండా న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు.



నిమ్స్ ఆసుపత్రిలో మీడియాతో మాట్లాడుతున్న మహిళా కమిషన్ ఛైర్మన్ సునీతా లక్ష్మారెడ్డి

### నిందితుడు సైఫ్‌ను కఠినంగా శిక్షించాలి: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

దరావత్ ప్రీతి ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని ప్రీతిని ఈ విధంగా చూడటం బాధాకరమని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఎక్కడ కూడా మహిళలకు సరైన రక్షణ లేకుండా పోతున్నదని పీజీ విద్యార్థిని ప్రీతి ఎన్నో కళలు కని మంచి భవిష్యత్ ఊహించుకుంటున్న తరుణంలో సైకో సైఫ్ వంటి దుర్మార్గుల వల్ల వారి భవిష్యత్ పూర్తిగా దెబ్బతిన్నదని ఎట్టి పరిస్థితుల్లో అలాంటి వారిని క్షమించకూడదన్నారు. ప్రభుత్వం దీనిపై ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసి ప్రీతి కుటుంబానికి తగిన న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా కూతురు ప్రీతి నాలుగు రోజులుగా ఆస్పత్రిలోని బెడ్‌పై ఎలాంటి చలనం లేకుండా ఉండటంతో ఆమె దయనీయ పరిస్థితిని చూసి ప్రీతి తండ్రి నరేందర్ కన్నీమున్నీరుగా విలపిస్తున్నారు. త్వరగా కోలుకుని బయటికి రావాలని వేడుకుంటున్నాడు.

# ర్యాగింగ్ ఎక్కువగా ఉందని యుజిసి చెప్తున్నా పట్టించుకోని సర్కారు : రాంచంద్రారెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణలో ర్యాగింగ్ ఎక్కువగా ఉందని యుజిసి చెప్తున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రాంచంద్రారెడ్డి మండ్డిపడ్డారు. శనివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేవంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వరంగల్ మెడికో ప్రీతిపై జరిగిన ర్యాగింగ్‌ను ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ లవ్ జీహా ది పేర్కొడాన్ని కూడా ఖండిస్తున్నట్లు తెలిపారు. బండి సంజయ్ మాటాడే మాటలు అర్ధం లేదని మాటలని, వరంగల్ సిపి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలన్నారు. సంజయ్ సమాజాన్నివిడదీసే వ్యాఖ్యలుచేస్తున్నారన్నారు.

# జపాన్‌లో భూకంపం.. తీవ్రత 6.1

**టోక్యో, ఫిబ్రవరి 25:** జపాన్‌లో శనివారం భూకంపం సంభవించింది. ఉత్తర ద్వీపం హొక్కాయిడోలో ప్రకంపనలు నమోదయ్యాయని జపాన్ అధికారులు తెలిపారు. రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 6.1గా నమోదైందన్నారు. అయితే, ఎలాంటి సునామీ హెచ్చరికలూ జారీ చేయలేదన్నారు. భూకంప కేంద్రం నెమూరో ద్వీపకల్పంలో 61 కిలోమటర్ల లోతున ఉన్నట్లు గుర్తించామని నేషనల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఎర్త్ సైన్స్ అండ్ డిజాస్టర్ రీలసైలెన్స్ పేర్కొంది. పౌరులు గాయపడినట్లుగానీ, ఆస్తినష్టం గురించిగానీ వెంటనే ఎలాంటి సమాచారమూ లేదు. జపాన్‌లో 7 పాయింట్ల తీవ్రత వరకూ కొలిచే స్కేల్ ప్రకారం ఇప్పుడు సంభవించింది 5కన్నా తక్కువస్థాయిదని ఆ దేశ అధికారులు పేర్కొన్నారు.

## కొండగట్టు .. దోపిడీ ఘటనలో

# అంతర్రాష్ట్ర దొంగల ముఠాపై అనుమానాలు

## ● పొరుగు రాష్ట్రాలకు వెళ్లిన పోలీస్ బృందాలు



**మల్యాల, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే కలకలం సృష్టించిన జగిత్యాల జిల్లా మల్యాల మండల పరిధిలోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన దోపిడి ఘటనపై పోలీసులు సీరియస్‌గా తీసుకుని ఆగంతకులకు పట్టించుకునేందుకు మల్యాల సిఐ రమణమూర్తి ఆధ్వర్యంలో 12 పోలీస్ బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. ఆలయ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా గురువారం అర్ధరాత్రి ముగ్గురు భక్తుల ముసుగులో ఆలయం వెనుక భాగం తలుపులు బద్దలు కొట్టి ఆలయంలోని గర్భగుడిలో ప్రవేశించి స్వామివారికి చెందిన విలువైన 15 కిలోల వెండి అభరణాలను దోచుకెళ్ళిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సంఘటన అనంతరం ఆగంతకుల దృశ్యాలను పోలీసులు సేకరించారు. కాగా దుండగులు కాషాయం శాలువాలను వేసుకుని సెక్యూరిటి సిబ్బంది వలే నటిస్తూ ఆలయంలోకి ప్రవేశించిన దృశ్యాలు సిసి కెమెరాలలో చిక్కాయి. దీంతో వారు కొన్ని రోజులుగా కొండపైనే రెక్కి నిర్వహించి పక్క స్కెచ్ వేసి ఈ దోపిడికి పాల్పడ్డట్లు అంచనాకు వచ్చారు. కాగా దుండగులు ఇతర రాష్ట్రాలకు చెందిన వారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు పోలీసు బృందాలు తెలంగాణ సరిహద్దు మహారాష్ట్రతో పాటు కర్ణాటక ప్రాంతాలకు పోలీస్ బృందాలు తరలి వెళ్ళినట్లు తెలిసింది. దొంగతనానికి పాల్పడింది. అంతర్రాష్ట్ర ముఠాగానే భావించిన పోలీసులు ఈ మేరకు కొండగట్టులో ఒక రోజు ముందు సంఘటన జరిగిన తర్వాత సంబంధించిన వివిధ టెలికం కంపెనీల సెల్ సిగ్నల్స్, కాల్ డాటా సిడిఆర్, డ్రం సిడిఆర్ ఆధారంగా విచారణ వేగవంతం చేశారు. రాష్ట్రంలోనే సంచలనం కలిగించిన కొండగట్టు ఆలయంలో దోపిడి ఘటనపై ప్రభుత్వం కూడా సీరియస్ గా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈనెల 15న సిఎం కేసీఆర్ కూడా కొండగట్టుకు వచ్చిన నేపథ్యంలో కొండగట్టులో జరిగిన ఈ దోపిడిపై ప్రభుత్వం ఆరా తీస్తున్నట్లు కూడా సమాచారం. దోపిడి ముఠా కదలికలను ఎప్పటికప్పుడు పోలీసులు అన్వేషిస్తూ, వారిని రెండు రోజుల్లోపు పట్టుకునేందుకు పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

### కొండగట్టు ఆలయ వాచ్‌మన్ సస్పెన్షన్

ఆలయంలో జరిగిన దోపిడి ఘటన నేపథ్యంలో ఆలయ ఈవో వెంకటేష్ శనివారం శాఖ పరమైన చర్యలకు ఉపక్రమించారు. ఈ మేరకు ఆలయ నైట్ వాచ్‌మెన్ శంకర్‌ని సస్పెండ్ చేసినట్లు ఈవో వెంకటేష్ తెలిపారు. అంతేకాకుండా ఘటన జరిగిన రోజు విధులు నిర్వహిస్తున్న హుండీ కీపర్ చంద్రమౌళితో పాటు టెంపుల్ ఇన్స్పెక్టర్ యాదగిరిని వివరణ కోరుతూ మెమోలు కూడా జారీ చేశారు. కాగా ఆలయంలో సెక్యూరిటి నిర్వహిస్తున్న నలుగురు హోంగార్డులకు కూడా ఈవో మెమోలు జరిచేసి సంబంధిత వారిపై విచారణ చేపట్టి కొండగట్టు ఆలయానికి పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసినకై ఆలయానికి అదనంగా పోలీస్ సాయుధ బలగాలను కేటాయించాలని కోరుతూ ఆలయ ఈవో వెంకటేష్ ఈ మేరకు జగిత్యాల జిల్లా ఎస్పికి లేఖ రాశారు.

# వీధి కుక్కల నియంత్రణ అంతంతే!

**తిరుమలరావు**

రాష్ట్ర వ్యాప్తంగా వీధి కుక్కల నియంత్రణ విషయంలో మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు చేతులెత్తేసాయి. వీటి నియంత్రణ, వీటి సంరక్షణకు ప్రతి సంవత్సరం కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నప్పటికీ అవి క్షేత్రస్థాయిలో నిధులు సరిపోవడం లేదు. మరోవైపు కేటాయించిన నిధులలో భారీగా అవినీతి చోటు చేసుకోవడంతో కుక్కల నియంత్రణ, సంరక్షణ అటకెక్కింది. కుక్కల కారణంగా పేద, మధ్య కుటుంబాలు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుక్కకాటు వల్ల మృత్యువాత పడుతున్నారు. మరోవైపు కుక్కలను నియంత్రించేందుకు వెటర్నరీ విభాగంలో పూర్తిస్థాయిలో కూరుకుపోయింది. వీటి నియంత్రణకు సంబంధించిన చర్యలు తీసుకుంటే రాష్ట్రంలో వీధికుక్కల సంఖ్య ఇంత పెరిగే అవకాశం ఉండదు. కానీ అలా చేయడం లేదు. వీధి కుక్కలను ఒకచోట నుంచి పట్టుకుపోయి మరొక చోట వదులుతున్నారు. అక్కడి నుంచి ఫిర్యాదు చేస్తే మరొక చోట వదిలేయడం చేస్తున్నారు. అంతేతప్ప వాటి నియంత్రణ విషయంలో ఖచ్చితమైన చర్యలు తీసుకున్న దాఖలు లేవు. దీంతో వీటి కారణంగా ఇబ్బందులు తప్పడం లేదు. ప్రతి సంవత్సరం బడ్జెట్ లెక్కల్లో కుక్కల నియంత్రణ, ఇతరాల ఖర్చు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది రూపాయలు ఖర్చు చూపిస్తున్నారు. ఫలితాలు మాత్రం శూన్యం అని చెప్పొచ్చు. ఇక హైదరాబాద్ నగర వాసులకు ఎటువైపు నుంచి ఏ రూపంలో మృత్యువు తరుముకొస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంటికి క్షేమంగా వచ్చేది డౌటే అంటున్నారు. రహదారులపై ప్రయాణం చేసేటప్పుడు రహదారులు బాగా లేక ప్రమాదాలు, ఓపెన్‌నాలాలు, డ్రైనేజీ వ్యవస్థలు సక్రమంగా లేకపోవడంతో నాలాల్లో పడిపోవడం, కొట్టుకుపోవడం జరుగుతున్నాయి. హోర్డింగ్‌లు కుప్పకూలిపోవడం ఇలాంటి సంఘటనలు షరామామూలే అని చెప్పవచ్చు. ఏ శాఖను పరిశీలించినా అధికారుల నిర్లక్ష్యం తాండవం చేస్తుంది. వీధికుక్కల విషయంలో గత కొంత కాలంగా అధికారులు చేతులెత్తేశారు. దీంతో ఈ వీధి కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. అధికారుల నిర్లక్ష్యం, అవినీతి కారణంగా అంబర్‌పేటలో నాలుగు సంవత్సరాల ప్రదీప్ మృతి అందరి హృదయాలను కలిచివేసింది. బయటకు వెళ్లిన చిన్నారిని కుక్కలు దాడి చేసి చంపేసిన హృదయ విదారకర సంఘటన చూస్తే అధికారుల తీరుపై ఎవరికైనా ఆగ్రహం తెప్పించకమానదు. హైదరాబాద్ నగరాన్ని అలా తీర్చిదిద్దుతామ, ఇలా తీర్చిదిద్దుతామంటూ ప్రకటన చేస్తున్న నాయకులు ఈ సంఘటనపై నోరుమెదపడం లేదు. నగరంలో ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఓ నాలుగు రోజులు హడావుడి చేయడం, సమీక్షలు నిర్వహించడం, ఆ



తరువాత మరిచిపోవడం బల్దియాకు మామూలే. హల్‌చల్ చేయడం తప్ప చేసేదే ఏమీ ఉండదు. ఇక నగరంలో కుక్కకాట్లు ప్రతి సంవత్సరం 60 నుంచి 70వేలకు పైగా ఉంటున్నాయి. కుక్కకాట్ల విషయంలో సరైన చర్యలు లేకపోవడం, కుక్కల నియంత్రణ విషయంలో అధికారులు శ్రద్ధ తీసుకోకపోవడంతో జనాలు ఒక్కొక్కసారి రోడ్ల మీదకు రావాలంటే ఆందోళన చెందాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అధికారుల అవినీతి, సంవత్సరాల తరబడి పాతుకుపోవడం, అన్ని కలిసి ప్రజల పాలిట శాపాలుగా మారుతున్నాయి. కుక్కల నియంత్రణ కోసం జిహెచ్‌ఎంసి పరిధిలో పెద్ద యంత్రాంగమే ఉంది. కానీ ఈ యంత్రాంగం పనిచేసిన దాఖలాలు కనిపించవు. కుక్కల నియంత్రణకు సంబంధించి ప్రతిసంవత్సరం పాతికకోట్ల రూపాయల మేర ఖర్చు అవుతుందని లెక్కలు చెప్తున్నాయి. ఉద్యోగుల జీత భత్యాలు మొదలు, కుక్కల నిర్వహణ, వాటికి సంబంధించిన ఆహారం, వాహనాలు, ఇతరాలు అన్ని కలిసి భారీ వ్యయం అవుతున్నాయి. కానీ ఫలితం మాత్రం కనిపించడం లేదు. నగరంలో సర్కిల్‌కు ఒకటి చొప్పున ఉన్న డాగ్ స్క్వాడ్‌లోని రెండు బృందాలు ప్రత్యేకంగా కుక్కలు నియంత్రణ కోసం చర్యలు చేపట్టాల్సి ఉంది. పకడ్బందీగా చర్యలు చేపట్టేందుకు ఏజెన్సీలను నియామకం చేసింది. కానీ ఏజెన్సీ ప్రతినెల బల్దియా ఖజానా నుంచి డ్రా చేస్తుంది. కానీ కుక్కల నియంత్రణ విషయంలో ఫెయిల్ అయింది. నగరంలో రోజు జరుగుతున్నకుక్కకాట్ల లెక్కలు చూస్తే అధికారుల తీరు స్పష్టంగా తెలిసి పోతుంది. అయితే ఈ ఏజెన్సీలు పలువురు అధికారులకు సంబంధించినవే కావడంతో చర్యలు తీసుకోవడంలో వెనకంజ వేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు కుక్కల సంఖ్య పెరగకుండా వీధి కుక్కలను పట్టుకొచ్చి, వాటికి స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించి తిరిగి వైద్యం అందించిన తరువాత దాన్ని వదిలేయాల్సి ఉంటుంది. కానీ ఒక్కో కుక్కకు రూ.1500 స్టెరిలైజేషన్ కోసం ఖర్చు చేస్తున్నామంటూ అధికారులు లెక్కలు చూపుతున్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఆపరేషన్లు చేసినప్పటికీ కుక్కల సంఖ్య ఈ విధంగా ఎందుకు పెరుగుతుందో తెలియాల్సి ఉంటుంది. మరోవైపు కుక్కలు కాటువేసినా, రేబీస్ రాకుండా వ్యాక్సినేషన్ చేయాల్సి ఉంది. కానీ ఈ వ్యాక్సిన్ విషయంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా పలు గ్రామాలు, మున్సిపాలిటీలలో రేబీస్ వ్యాక్సిన్ కొరత సైతం వేధిస్తుంది. దీంతో కుక్కలు కరిచినప్పుడు ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇక గ్రామాలలో వెటర్నరీ అధికారులు ఎవరూ లేకపోవడంతో మరింత అధ్వాన్నంగా మారింది. కుక్కలు కరిచిన తరువాత వారు సమీప మండలాలు, పట్టణాలు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రాణసంకటంగా మారుతున్నది. డాగ్ క్యాచింగ్, స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ వంటి విధుల కోసం జిహెచ్‌ఎంసిలోని వెటర్నరీ విభాగంలోని పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే కాకుండా, నాలుగు ఏజెన్సీలు కూడా పనిచేస్తున్నాయి. ఈ ఏజెన్సీల్లో డాగ్ స్కాచర్లుగా పనిచేస్తున్న కార్మికులకు ఒక్కొక్కరికి రూ.15,500 జీతంగా చెల్లించాల్సి ఉండగా, ఏజెన్సీనిర్వాహకులు, వెటర్నరీ అధికారులు కుమ్మక్కై కేవలం రూ.9000 నుంచి రూ.10,000 మధ్య చెల్లిస్తున్నట్లు సమాచారం. నగరంలో కుక్కలు స్వైర విహారం చేసే కుక్కలను యానిమల్ కేర్ సెంటర్‌లకు పంపించాల్సి ఉంటుంది. దీని కోసం ఐదు యానిమల్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేశారు. యానిమల్ కేర్ సెంటర్‌లకు తరలించి మొదట వాటిని పరీక్షించాలి. స్టెరిలైజేషన్ ఆపరేషన్ జరిగిందా? లేదా అన్న విషయాన్ని నిర్ధారించుకుని, ఒకవేళ జరగకపోతే వెంటనే స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించిన తరువాత వాటిని కేర్‌లో సెంటర్‌లో కొద్ది రోజులు ఉంచిన తరువాత వాటిని పంపించాల్సి ఉంటుంది. అయితే వాటికి యానిమల్ కేర్ సెంటర్‌లో ఉన్నప్పుడు మంచి ఆహారాన్ని అందించాల్సి ఉంటుంది. కానీ అధికారులకు కుక్కలు పెట్టే ఆహారంలో సైతం కక్కుర్తిపడుతున్నారు. దీంతో అవి బయటకు వచ్చి చెత్తాచెదారం తింటున్నాయి. ఇలా కుక్కల ఆహారం విషయంలో కక్కుర్తి పడుతున్నారు. మరోవైపు కింది స్థాయి ఉద్యోగుల విషయంలో అదే పరిస్థితి నెలకొంది. ఇలా అడుగడుగునా కుక్కల నిధులను బొక్కేస్తుండడంతో కుక్కల నియంత్రణ కష్టతరంగా మారి, ప్రజల ప్రాణాలపైకి తెస్తుంది. ఈ విషయంలో ఉన్నతస్థాయి అధికారులు కార్యాలయాల్లో సమీక్ష నిర్వహించకుండా క్షేత్రస్థాయిలో పర్యటన చేయాల్సిన అవసరం ఉంది. అంతేకాకుండా వీధి కుక్కల నియంత్రణ విషయంలో చర్యలు తీసుకోకపోతే ప్రజలకు ప్రాణసంకటంగా మారే ప్రమాదం ఉంది. ●

కుక్కల సంఖ్య పెరగకుండా వీధి కుక్కలను పట్టు కొచ్చి, వాటికి స్టెరిలైజేషన్ ఆపరేషన్ నిర్వహించి తిరిగి వైద్యం అందించిన తరువాత దాన్ని వదిలేయాల్సి ఉంటుంది. కానీ ఒక్కో కుక్కకు రూ.1500 స్టెరిలైజేషన్ కోసం ఖర్చు చేస్తున్నా మంటూ అధికారులు లెక్కలు చూపుతున్నారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఆపరేషన్లు చేసినప్పటికీ కుక్కల సంఖ్య ఈ విధంగా ఎందుకు పెరుగుతుందో తెలియాల్సి ఉంటుంది. మరోవైపు కుక్కలు కాటు వేసినా, రేబీస్ రాకుండా వ్యాక్సినేషన్ చేయాల్సి ఉంది. కానీ ఈ వ్యాక్సిన్ విషయంలో కూడా అదే పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా పలు గ్రామాలు, మున్సిపాలిటీలలో రేబీస్ వ్యాక్సిన్ కొరత సైతం వేధిస్తుంది. దీంతో కుక్కలు కరిచినప్పుడు ప్రాణాలు కోల్పోతున్నాయి. ఇక



గ్రామాలలో వెటర్నరీ అధికారులు ఎవరూ లేకపోవడంతో మరింత అధ్వాన్నంగా మారింది. కుక్కలు కరిచిన తరువాత వారు సమీప మండలాలు, పట్టణాలు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితుల్లో చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రాణసంకటంగా మారుతున్నది. డాగ్ క్యాచింగ్, స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ వంటి విధుల కోసం జిహెచ్‌ఎంసిలోని వెటర్నరీ విభాగంలోని పర్మినెంట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులే కాకుండా, నాలుగు ఏజెన్సీలు కూడా పనిచేస్తున్నాయి. ఈఏజెన్సీల్లో డాగ్ స్కాచర్లుగా పనిచేస్తున్న కార్మికులకు ఒక్కొక్కరికి రూ. 15,500 జీతంగా చెల్లించాల్సిఉండగా, ఏజెన్సీ నిర్వాహకులు, వెటర్నరీ అధికారులు కుమ్మక్కై కేవలం రూ.9000 నుంచి రూ.10,000 మధ్య చెల్లిస్తున్నట్లు సమాచారం.

మహారాష్ట్ర

# మారిన గురి!

**ఎ.వి.వి ప్రసాద్**

శివసేనలో వర్గపోరు పరాకాష్ఠకు చేరుకొంది. మహారాష్ట్రలో అసలైన శివసేన ఏది?అనే తర్జనభర్జనలో అటు నాయకులు, ఇటు కార్యకర్తలు తలలు పట్టుకొంటున్న దశలో షిండేకు అనుకూలంగా ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవడం రాజకీయంగా పెద్ద సంచలనాన్నే సృష్టించింది. బాలాసాహెబ్ థాకరే నాయకత్వంలో అయిదున్నర దశాబ్దాల క్రితం ఆవిర్భవించిన శివసేన అస్తిత్వాన్ని కోల్పోయే దశకు చేరుకోవడం, చీలిక రావడం శివసైనికుల ఆత్మస్థైర్యాన్ని చాలావరకు దెబ్బ తీశాయి. అటువంటి తరుణంలో పార్టీ మరొకరి పరం కావడం ఉద్ధవ్‌థాకరేకు మింగుడుపడని వ్యవహారంలా మారింది. గత సంవత్సరం జూన్‌లో సంభవించిన పరిణామం శివసేనలో మౌలిక మార్పును తెస్తే గత శుక్రవారం (17,ఫిబ్రవరి) ఎన్నికలసంఘం ఇచ్చిన తీర్పు ఆ పార్టీ చరిత్రనే కొత్త మలుపు తిప్పింది. పార్టీకి చెందిన 55 మంది ఎమ్మెల్యేలలో 40 మంది ఒక్కసారిగా ప్లేటు ఫిరాయించడం గత సంవత్సరంలో పార్టీకి పెద్ద దెబ్బఅనుకుంటే, పార్టీ పేరు, ఎన్నికల గుర్తు అయిన 'విల్లు-బాణం' ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నాయకత్వంలోని చీలికవర్గానికే చెందుతుందని కేంద్ర ఎన్నికల సంఘం తీర్పుఇవ్వడం మరింత పెద్ద దెబ్బేనని చెప్పాలి. తిరుగుబాటు నేత షిండేకు మూడు వంతుల మంది పార్టీఎమ్మెల్యేల మద్దతు లభించడంతో ఉద్ధవ్‌థాకరే నాయకత్వంలోని మహావికాస్‌ఆఘాడీ ప్రభుత్వం కూలిపోయింది. ఆతర్వాత బిజెపి ఎమ్మెల్యేల మద్దతుతో షిండే ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటి నుంచి శివసేన పార్టీ, ఎన్నికల గుర్తు కోసం రెండు వర్గాలు ఉధృతమైన పోరాటాన్నే సాగించాయి. చివరికి షిండేకు అనుకూలంగా ఇసి తీర్పునిచ్చింది. అయితే సమస్యకు అది పరిష్కారం చూపలేకపోయిందనే చెప్పాలి. ఆ తర్వాత నుంచి పోరుమరింత ఉధృతమైంది. ఒక్కమాటలో చెప్పాలంటే మహారాష్ట్రలో రాజకీయంగా పూర్తి అశాంతి వాతావరణం నెలకొంది. ఎన్నికల సంఘం నిర్ణయాన్ని ఉద్ధవ్‌థాకరే సుప్రీంకోర్టులో సవాల్ చేశారు కానీ ప్రజారంగంలో ఎంత వరకు మద్దతు సాధించగలిగారన్నది ఇప్పటికీ సందేహమే. పార్టీని జనబాహుళ్యంలోకి తీసుకువెళ్లడంలో ఉద్ధవ్ సఫలీకృతులు కాలేదనే విమర్శలు ఉన్నాయి. నిజమైన శివసేన తనదేనని ప్రకటించాలని కోరుతూ ఆరు నెలలక్రితం షిండే ఇసికి ఒక పిటిషన్ సమర్పించారు. మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నదనేది ఆయనకు అనుకూలించే విషయం. బాలాసాహెబ్ కుమారునిగా ఉద్ధవ్‌థాకరే వారసత్వాన్నిప్రకటించుకోగలిగారు కానీ పార్టీపై తనదైన ముద్ర వేయలేకపోతున్నారు. ఈ రోజున శివసేన ఇంతటి సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ప్రధాన కారణం అదే. బాలాసాహెబ్ థాకరే 2012 నవంబర్‌లో మరణించిన తరువాత శివసేనలో వారసత్వ పోరు మొదలైనా, ఉద్ధవ్ అధికారంలోకి రావడంతో కొంతవరకు సద్దుమణిగింది. బిజెపితో పొత్తుకుదుర్చుకుని




విల్లు-బాణం

ముందుకు నడిచినథాకరే తరువాత ఆ పార్టీతో విభేదించడం, తరువాతి పరిణామాలలో శివసేనలో చీలికరావడం, చివరికి పార్టీపేరు, ఎన్నికలగుర్తు ఉద్ధవ్ చేతుల్లోంచి జారిపోవడం జరిగాయి. కాంగ్రెస్‌తోశివసేన చేతులు కలపడం సహజంగానే బిజెపి ఆగ్రహానికి కారణమైంది. అప్పటిదాకా షిండే ఎవరనేది కూడా పెద్దగా ఎవరికీ తెలియదనే చెప్పాలి. ఆయన మంత్రి అయింది కూడా ఉద్ధవ్ చలువవల్లనే. అటువంటి పరిస్థితిలో ఆయన నాయకత్వంలో ఏర్పడిన చీలిక వర్గానికే శివసేనపేరు, ఎన్నికల గుర్తు లభింపచేయడం ఆశ్చర్యాన్నే కలిగిస్తుంది. లెజిస్లేచర్ పార్టీలో షిండేకు మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నదనేది కనిపిస్తూనే ఉంది. అయితే అదే మద్దతు ఆయనకు పార్టీలో కూడా ఉన్నదని చెప్పడానికివీలులేదు. చీలిక వర్గం సాధారణంగా కొత్తపేరు పెట్టుకుంటుంది. లేదా అసలు పేరుకు అదనంగా మరో అక్షరం చేర్చుతుంది. కానీ షిండే చీలికవర్గానికే శివసేన పార్టీపేరు, ఎన్నికల గుర్తుపై పూర్తి హక్కు లభింపచేయడం ఒకకొత్త సంప్రదాయమనే చెప్పాలి. శివసేనలో చీలికఎలావచ్చిందో, ఎందుకు వచ్చిందో బహిరంగ రహస్యమే. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తనకు కొండంతఅండ అని షిండే తరచుగా అనడాన్నిబట్టి ఆయనకు ఎవరి అభయముద్ర ఉన్నదో స్పష్టంగా తెలుస్తుంది. అంతమాత్రంచేత సహజ న్యాయానికి విరుద్ధంగానిర్ణయాలు వెలువడడం ఆశ్చర్యాన్నే కలిగిస్తుంది. ఉద్ధవ్‌వర్గం 21వ తేదీన సుప్రీం కోర్టులో మరో పిటిషన్ వేసింది. షిండే గ్రూపులో ఉన్న ఎమ్మెల్యేలపై పెండింగ్‌లోఉన్న అనర్హత ప్రొసీడింగ్స్‌కు సంబంధించి వెంటనే నిర్ణయం తీసుకోవాలని ఉద్ధవ్‌వర్గం సుప్రీంకోర్టునుకోరింది. షిండే, ఆయన వర్గం ఎమ్మెల్యేలపై ఉన్న అనర్హత ప్రొసీడింగ్స్‌పై నిర్ణయం తీసుకునేలా అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించాలని కూడా ఉద్ధవ్‌వర్గం కోరింది. షిండే వర్గం ఎమ్మెల్యేల అనర్హత అంశం పెండింగ్‌లో ఉండగానే, షిండే చేత సిఎంగా ప్రమాణం చేయించడానికి గత సంవత్సరం అప్పటిగవర్నర్ బిఎస్ కోశ్యారీముందుకు వచ్చారు. ఇది ఎంతవరకు సమంజసమో న్యాయనిపుణులే తేల్చాలి. గవర్నర్ చర్యే వివాదాస్పదమైనప్పుడు ఈలోగా ఇసి కూడా అటువంటి నిర్ణయమే తీసుకోవడంతో అది కూడా ఇప్పుడు వివాదాస్పదంగామారింది. సమస్య వచ్చిన ప్రతిసారి ఉద్ధవ్‌వర్గంవేసే ఎత్తుగడలు బలమైనవి కాకపోవడంవల్లనే పార్టీఆయన చేతిలోంచి జారిపోవడానికి ప్రధాన కారణమనిపిస్తుంది. సుప్రీం కోర్టు చివరికి ఏంతేల్చినా, ఈలోగా జరగవలసినపరిణామాలు జరిగిపోతున్నాయి. పార్లమెంటులోని శివసేన ఆఫీసు కూడా షిండే వర్గం చేతుల్లోకి వెళ్లిపోయింది. షిండేకు బిజెపి మద్దతు సడలితే అప్పుడుఎలాంటి పరిణామాలు సంభవిస్తాయోమరి! శివసేనపై తనకు వారసత్వంగావచ్చిన హక్కును నిలబెట్టుకోవడానికి ఉద్ధవ్‌ఎలాంటి వ్యూహాలు రూపొందిస్తారో చూడాలి. ఏదిఏమైనా శివసేన భవిష్యత్తు అగమ్యగోచరమే! అనిపిస్తుంది. ●

అమెరికా

# ప్రపంచ బ్యాంకు వేదికపై తొలిభారతీయుడు!

**గన్ని మోహన్**

ప్రపంచంలోని అత్యున్నతస్థాయి వ్యవస్థల్లో భారతీయులు లేదా భారత మూలాలున్న ప్రముఖులు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అగ్రరాజ్యం అమెరికా పాలనలో ఇపుడు భారతీయులు కీలకపాత్ర పోషిస్తున్నారు. గూగుల్ సుందర్‌పిచాయ్, మైక్రోసాఫ్ట్ సత్యనాదెళ్ల ఇలా చెప్పుకుంటూపోతే ప్రపంచదేశాల్లో ప్రముఖ స్థానాల్లో ఉన్న భారతీయుల సంఖ్య వందల్లోనే ఉంది. అమెరికాలో ప్రత్యేకించి డెమొక్రాట్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవాస భారతీయులకు పదవులు పెరిగాయి. సాక్షాత్తూ ఉపాధ్యక్షురాలు కమలా హ్యారిస్, రానున్న అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దిగుతున్న నిక్కీ హేలీ వంటి వారు భారతీయ మూలాలున్నవారే. ఇపుడు అత్యున్నత స్థాయి అంతర్జాతీయ ఆర్థిక సంస్థ ప్రపంచ బ్యాంకుకు ప్రస్తుతం పనిచేస్తున్న అధ్యక్షుడు డేవిడ్‌మల్పాస్ స్థానంలో ప్రవాసభారతీయుడినే అగ్రరాజ్యం ఎంపిక చేసింది. ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడుగా మాస్టర్ కార్డ్ సిఇఒగా పనిచేసిన అజయ్‌పాల్‌సింగ్ బంగాను నామినేట్ చేస్తున్నట్లు బైడెన్ స్వయంగా ప్రకటించారు. హైదరాబాద్‌లో విద్యాభ్యాసం చేసిన బంగా అంచలంచెలుగా ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి మాస్టర్ కార్డ్ సిఇఒగా ఎదిగారు. పూణె స్వస్థలం అయినప్పటికీ బంగా తండ్రి హర్భజన్‌సింగ్ ఆర్మీలో లెఫ్టినెంట్ జనరల్ హోదాలో పనిచేసారు. పలుచోట్లకు బదిలీల కారణంగా బంగా కూడా విద్యాభ్యాసం ఆ విధంగానే కొనసాగించారు. ప్రపంచబ్యాంకులో అత్యధిక నిధుల వాటా ఉన్న అమెరికాకు ప్రపంచ బ్యాంకు అధ్యక్ష పదవికి నామినేట్ చేసే అధికారం ఉంది. అయితే ఈ పదవి నియామ కానికి ముందు డైరెక్టర్లబోర్డు ఆమోదించాల్సి ఉంది. మార్చి నెలాఖరు నాటికి బంగా నామినేషన్ అధికారికంగా వెలువడుతుందని అంచనా. ప్రపంచ బ్యాంకు పాలకవర్గ అధ్యక్షునిగా ఆర్థికరంగంలో అత్యంత అనుభవం ఉన్న బంగా తన శక్తి సామర్థ్యాలను నిరూపించుకునేందుకు ఇదొక వేదిక అవుతుందనే చెప్పాలి. జనరల్ అట్లాంటిక్ కంపెనీ వైస్‌ఛైర్మన్‌గా కొనసాగుతున్న బంగా మాస్టర్‌కార్డ్ సిఇఒగా ప్రపంచం దృష్టిలో పడ్డారు. ఐదేళ్ల క్రితమే భారతప్రభుత్వం ఆయన్ను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. మూడు దశాబ్దాలపాటు బహుళజాతి సంస్థలను నడిపించిన బంగాకు ఆర్థికరంగపరంగా విశేష అనుభవం ఉంది. నెస్లే, సిటీ గ్రూప్ వంటి అంతర్జాతీయ సంస్థలను నడిపించిన సామర్థ్యం ఉంది. ఈ నమ్మకంతోనే అమెరికా అధ్యక్షుడు స్వయంగా బైడెన్‌పేరును పరిగణనలోనికి తీసుకున్నట్లు తెలుస్తోంది. పర్యావరణ మార్పుల అంశంతోసహా ప్రపంచం ముందున్న ప్రస్తుత సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని అంతర్జాతీయ ఆర్థికసంస్థను బంగా ముందుకు నడిపించగలరన్న విశ్వాసం అమెరికా పాలకుల్లో ఉంది. మాస్టర్‌కార్డ్స్, జనరల్ అట్లాంటిక్ వంటి సంస్థల్లో పనిచేసిన బంగా వాతావరణ మార్పులను అధిగమించడం, హరిత పరివర్తనను శక్తివంతం చేయడంలో ప్రైవేటు మూలధనాన్ని సమీకరించేందుకు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చారని, ఇవే ప్రపంచ బ్యాంకులో రానున్న కాలంలో అతడి సామర్థ్యం నిరూపించగలవని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అలాగే ప్రపంచ బ్యాంకులో నామినీలుగా మహిళలను కూడా ప్రోత్సహించేందుకు ప్రస్తుత పాలకవర్గం కసరత్తులు చేస్తోంది. అమెరికా ఆర్థిక మంత్రి జన్నెట్ యల్లెన్ గతంలో ఆదేశ సెంట్రల్ బ్యాంకు ఫెడ్ రిజర్వు ఛైర్మన్‌గా కూడా వ్యవహరించారు. ఆమె సైతం బంగా నియామకాన్ని సమర్థించారు. అమెరికా పౌరుడైన బంగా తన వృత్తి నైపుణ్యంతో ఎదిగినందున ప్రస్తుత సవాళ్లకు అనుగుణంగా పనిచేయగలరన్న నమ్మకం వ్యక్తం చేసారు. అయితే బ్యాంకు అధ్యక్షుడిగా ఎవరు ముందుకు వచ్చినా అల్పాదాయ దేశాల ఆర్థిక లక్ష్యాలను నెరవేర్చగలిగే వారయి ఉండాలని అల్ప, మధ్యాదాయ దేశాలు అభిప్రాయపడుతున్నాయి. ఇప్పటికే ప్రపంచంలోని చాలా దేశాలు రుణభారంతో సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. ఈ జాబితాలో ముందు పాకిస్థాన్, శ్రీలంక వంటి దేశాలు ఎక్కువ ఉన్నాయి. ఈ దిశగా కొత్త అధ్యక్షుడు పని చేయాలని ఆదేశాలు నమ్మకంతో ఉన్నాయి. ప్రస్తుత అధ్యక్షుడు పదవి నుంచి ముందే దిపోవడానికి కారణాలు కూడా ఆలోచింపచేసేవిగా ఉన్నాయి. వాతావరణ మార్పులను పరిష్కరించడం కోసం బ్యాంక్ వనరులకు సరైన దిశానిర్దేశం చేయలేకపోయారని ఆ రంగంలో ప్రస్తుత అధ్యక్షుడు డేవిడ్ మల్పాస్ నెమ్మదించారని వైట్‌హౌస్ భావించింది. శిలాజ ఇంధనాలు వాతా వరణ మార్పులపై ప్రభావం చూపిస్తున్నాయో లేదో కూడా తనకు తెలిదని డేవిడ్ మల్పాస్ చేసిన వ్యాఖ్యలు ఆయనకు ప్రతికూలంగా మారాయి. ఆయనను శ్వేతసౌధం బహిరంగంగానే మందలించింది. ఆపై డేవిడ్ మల్పాస్ తన వ్యాఖ్యలకు క్షమాపణలు కూడా చెప్పారు. అదీ కాకుండా మల్పాస్ ను గత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నామినేట్ చేసారు. సహజంగానే రాజకీయ వ్యూహాల చట్రంలో ఇలాంటి ప్రముఖులకు ప్రతికూలత ఎక్కువ ఎదురవుతుంది. లోటుపాట్లను ఎత్తిచూపి స్థానభ్రంశం చేసేందుకు ఇవే దోహదం చేస్తాయి. ఆదిశగానే ఇపుడు డేవిడ్ మల్పాస్ ఏడాదిన్నర పదవీకాలం ఉండగానే తాను దిగిపోతున్నట్లు ప్రకటించారంటే శ్వేతసౌధం ఒత్తిడి లేకపోలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. ప్రపంచ దేశాల్లో భారతీయులు ప్రకాశిస్తున్న విధంగానే ఇపుడు ప్రపంచ బ్యాంకును కూడా నడిపించే సామర్థ్యం ఒక ప్రవాస భారతీయుడికి లభించిందనడంలో ఎలాంటి సందేహంలేదు. ●



అజయ్‌పాల్‌సింగ్ బంగా

# మానవ అంతరంగంలో అపశ్రుతులు- ఒక విశ్లేషణ

**సుంకవల్లి సత్తిరాజు**

ఎన్నో కోరికల చుట్టూ మానవ జీవితం అనునిత్యం పరిభ్రమిస్తున్నది. ఈ కోరికల సాధనలో కొంత మంది సఫలీకృతులై ఆనందంగా జీవించే అరుదైన అవకాశాలు కలగవచ్చు. అయితే ఎలాంటి ఆశలు లేకుండా ఇతరుల కోసమే తమ జీవితమన్నట్టు అలాంటి జీవితంలోనే ఆనందాన్ని అన్వేషించుకుని బతికే వారెంతో మంది ఉన్నారు. ఎంతో మంది తమ జీవితాలను సమస్తం త్యాగం చేసి, తుదకు ఆర్థికంగాను, ఆరోగ్యపరంగాను కష్టాలు ఎదురైతే ఎవరి వద్దా ఆసరా దొరకక, భద్రత లేక, అప్పటివరకు ఎవరికోసమైతే తమ జీవితాలను పణంగా పెట్టి, సర్వసుఖాలను త్యజించారో, వారంతా తప్పించుకు తిరిగే ధోరణి కనబరిస్తే సలహాలతో సరిపెడితే అవసరం లేనది వదిలేస్తే, ఆ పరిస్థితుల్లో బాధిత హృదయాల్లో చెలరేగే మానసిక సంఘర్షణ ఒక్కసారి ఊహించుకోవాలి. ఆ పరిస్థితి ఎంత భయానకమైన క్రుంగుబాటుకు కారణమవుతుందో వర్ణింప నలవికాదు. జీవించడానికి ఎలాంటి ఆధారం లేక, ఒంటరితనం ఆవహించి, చివరికి తినడానికి తిండిపెట్టే వారే కరవైతే చేసిన త్యాగాలు, బరువైతే దిక్కుతోచని దైన్యస్థితిలో కొట్టుమిట్టాడుతున్న అభాగ్యులకు ఉచితసలహాలు, ఖాళీ కంచాలు కడుపు నింపగలవా?తమ త్యాగాలు అర్థం లేనివై, తమ తలరాతలు తిరగబడి, తామునెత్తికెక్కించుకున్న వారే గతం మరిచి నరకానికి నిచ్చెనవేస్తుంటే, అలాంటి పరిస్థితులను తట్టుకోలేక, వారిలో చెలరేగిన మానసిక సంక్షోభం, సంఘర్షణ అల్లకల్లోల సాగరంలో చెలరేగిన బలమైన తుఫానులా మనసును ఆవహిస్తే కన్నీటి అలలు కకావికలం చేస్తుంటే, తట్టుకోలేక, ఏమాత్రం జీవించే మార్గం లేక, అనివార్యమైన పరిస్థితుల్లో తనువు చాలించే ఒక తీవ్రమైన మానసిక దౌర్బల్యం ఆత్మహత్య రూపంలో బహిర్గతం కావడం నడుస్తున్న చరిత్రలో జరుగుతున్న ఒక అవాంఛనీయ పరిణామం. నిరాశానిస్పృహలు నింగినంటిన తరుణంలో ఉచ్ఛ్వాస నిశ్వాసాలు కూడా బరువైన సమయంలో బలవంతంగా అంతిమ శ్వాస వదిలే అత్యంత మానసిక దుర్బలమైన స్థితి దాపురించి, ఊపిరి వదిలేయడానికి సాహసించడం వంటి అనేక సంఘటనలు నేటి సమాజంలో చూస్తున్నాం. ఎన్నో కారణాలు ఎంతోమంది జీవితాలను బలితీసుకుంటున్నాయి. సునాయాసంగా ఊపిరి తీసుకునే సంఘటనలు ఏర్పడుతున్నాయి. ఆర్థిక బాధలతో కొందరు, ఆకలి బాధలతో కొందరు అవమానభారంతో మరికొందరు, ఆత్మాభిమానంతో ఇంకొందరు, వయోభారంతో, అనారోగ్య కారణాలతో మరికొందరు ఆత్మహత్యలవైపు మళ్లింపబడుతున్నారు. ఎవరెన్ని ఉపన్యాసాలిచ్చినా కృత్రిమ కన్నీళ్లు కార్చినా, ఆత్మహత్యల పరంపర అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది. భరింపశక్యం కాని మనో క్లేశాలు సంభ వించడం వలనో, జీవించడానికున్న అన్నిమార్గాలు మూతబడి, ఎలాంటి సహాయం అందని అత్యంత దయ నీయమైన పరిస్థితులు ఏర్పడడం వలనో, క్షణికావేశం వలనో అర్థాంతరంగా తుదిశ్వాస విడిచే తీవ్రమైన మాన సిక రుగ్మతను క్లుప్తంగా ఆత్మహత్య అని నిర్వచించ వచ్చు. ప్రతీ మనిషి జీవితంలో ఎన్నో సంఘటనలు జరు గుతుంటాయి. జీవితమంటే సుఖదుఃఖాల సమ్మేళనం. కష్టాలు కన్నీళ్లు, మన వెంటే నీడలా అనుసరిస్తాయి. ఆనందం, విషాదం అన్నీ మన శరీరంలో ప్రాణమున్నం తవరకే. మనమున్నంతవరకే ఈ ఆవేదనలు, ఆక్రందనలు. ప్రాణం పోయిన తర్వాత ఏంజరుగుతుందో ఎవరికీ అంతుబట్టని వింత రహస్యం. మనశరీర అవయవాలన్నీ సక్రమంగా పనిచేసినంతవరకే మన వీరత్వం. ఒక్కసారి మన ఆరోగ్యం దెబ్బతిని, మంచానికి పరిమితమైన నాడు అప్పటి వరకు మనం అనుభవించిన భోగభాగ్యాలు కల మాదిరిగా కనుమరుగు కాక తప్పవు. బతికున్నంత కాలం ఈర్ష్యాద్వేషాలతో, ధనమదంతో, అహంకారంతో ఆధిక్యతా భావజాలంతో విర్రవీగిన గొంతులన్నీ మూగబోక తప్పవు. చేసిన మోసాలకు, ఘోరాలకు, తప్పిదాలకు ప్రాయశ్చిత్తం చెల్లించక తప్పదు. ఆకాశ హర్మ్యాల్లో విహరించినా, పట్టుపరుపులపై పవళించినా, పూరి గుడిసెలో కటిక నేలపై పరుండినా, పంచభక్ష్య పరమాన్నాలు భుజించినా, నోట్లకట్టల మధ్య, బంగారు ఆభరణాల మధ్య ఆడంబరంగా, దర్పంగా జీవించినా చివరకు మిగిలేది శూన్యం. ఎలా పుట్టామో అలాగే కన్నుమూయక తప్పదు. బతికున్నంత వరకు మన సంపదను చూసి, కాకుల్లా మూగిన వారంతా శవం పక్కన క్షణమైనా నిలవజాలరు. అందుకే మన జీవితాన్ని గురించి అంతరంగ మథనం సాగాలి.



ఎందుకు జన్మించామో ఆ జన్మకు సార్థకత ఎలా సమకూరుతుందో, ఒక్కసారి ఆలోచించుకోవాలి. విజ్ఞానం పెరిగింది. సౌకర్యాలు పెరిగాయి. విలాసవంతమైన జీవితం మానవ జీవితాలను మలుపు తిప్పింది. వైద్యసదుపాయాలు పెరిగాయి. సగటుమానవ ఆయుఃప్రమాణం పెరిగిందని భ్రమిస్తున్నాం. విలాసవంతమైన జీవితం గడుపుతున్నాం అనే భ్రమలో మనమున్నాం. కాని విలాసాలతో పాటుగా వికటించిన ఆరోగ్యం గురించి మరచిపోతున్నాం. భోగాలు రోగాలను తెచ్చిపెడుతున్నాయి. రోగాలకు సగటు జీవుల జీవితాలు తలకిందులైపోతున్నాయి. విలాసవంతమైన జీవితం గడుపుతూ కరెన్సీ పాన్పులమీద శయనిస్తూ, అదే జీవితమని భ్రమించడం తాత్కాలికం. పలు రోగాలతో ప్రతినిత్యం చస్తూ బతుకుతూ, బతుకు జీవుడా అనుకుంటూ జీవశ్చవాల్లా బతుకీడ్చడం కంటే నరకం మరొకటుండదు. ప్రతినిత్యం బతుకు కోసం పోరాటమే. ఏదో సాధించాలని ఆరాటమే. తినడానికి తిండి లేక ఆకలితో అలమటించే జనం కొందరు. అన్నీ ఉన్నా తినలేని అసహాయ పరిస్థితుల్లో మరికొందరు. ఎన్నిపోరాటాలు చేసినా తలకిందులుగా తపస్సు చేసినా 50 ఏళ్లకంటే ఎక్కువగా ఆరోగ్యంగా జీవించలేని దుస్థితి ఏర్పడింది. అంతకంటే పైబడి జీవించినా, అనా రోగ్య పీడితులుగా కాలం వెళ్లబుచ్చాలి. ఆరోగ్యం కోసం ఎంత తపించినా కాలుష్య కారకాల మధ్య జీవించడం, కల్తీ పదార్థాలు భుజించడం వంటి పలు కారణాల వలన మానవ ఆయుః ప్రమాణం హారతి కర్పూరంలా హరించుకుపోతు న్నది. ఈ మాత్రం జీవితానికి ఇతరులను వేధిం చుకుతినడం ఎందుకు? పీడించుకుతిని, జీవించ డమెందుకు?గాలిలో దీపాల్లా ఎప్పుడు ఆరిపో తామో తెలియని భద్రత లేని బతుకుల కోసం ఇంతటి స్వార్థం ఎందుకు? డబ్బు సంపాదన పేరుతో ఇతరుల పొట్ట కొట్టడం దేనికి? అహంకారంతో విర్రవిగి, అసూయతో చెలరేగి ఇతరుల జీవితాలను శాసించి వారి స్వేచ్ఛను హరించి, మనోవేదనకు గురిచేసి, ఆత్మహత్యలవైపు పురిగొల్పడం దేనికి సంకేతం? మనిషిలో మానవత్వం నశించిపోవడం వల్ల, మంచి చెడుల మధ్య విచక్షణ గుర్తించకపోవడం వల్ల ఎన్నో జీవితాలు బలైపోతున్నాయి. సమాజంలో చోటు చేసుకుంటున్న పలు కారణాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక, ఆరోగ్య సమస్యలు, ఇతరులు పెట్టే క్షోభ ఆత్మహత్యలకు దోహదం చేస్తున్నాయి. కొంత మంది ప్రేమల పేరుతో తీవ్రంగా వంచించబడి మనోవ్యాకులతకు గురవుతున్నారు. అమాయకులను ప్రేమపాశంలో బంధించి చల్లగా జారుకుంటూ, తప్పించుకునే వారిని చూస్తున్నాం. ఎన్నో ప్రేమ బంధాలు కృత్రిమ ప్రేమ బంధాలని తెలుసుకుని, మనసు వికలమై, తీరని ఆవేదనతో తల్లడిల్లిన హృదయాలకు నచ్చచెప్పుకునే స్థాయి దాటిపోయి, భరించలేని హృదయ భారంతో ఆత్మహత్యలకుపాల్పడుతున్న వారెందరో? ఆయువు తీరకుండానే అర్థాంతరంగా ఊపిరి తీసుకునే పరిస్థితులు ఎందుకు దాపురిస్తున్నాయి? మనిషికి మనిషి ఎందుకు బరువైపోతున్నాడు? మానవత్వం ఎందుకు కరవైపోతున్నది? ఆర్థిక సంబంధాలకు తప్ప మానవ సంబంధాలకు విలువ లేకుండాపోతున్నది. బతికున్నంత కాలం మనిషిని వేధించుకు తిని, అందులోనే పైశాచికానందంపొందుతూ విగత జీవిగా మారిన తర్వాత బతకడం చేతగాకపోయాడంటూ పోయిన వ్యక్తులపై కూడా రాళ్లేసే రాక్షసత్వం ప్రబలిపోయింది. ఆర్థికపరమైన వేధింపులు, మానసిక పరమైన ఒత్తిళ్లు, జీవించలేని దుర్భర పరిస్థితుల నేపథ్యంలో ఆత్మహత్యలకు ఒడిగట్టే అసహాయుల ఆవేదనలు వినాలి. ఆత్మహత్యలపై అన్ని కోణాల్లో కూలంకషమైన అధ్యయనం జరగాలి. అర్థవంతమైన జీవితాలను అర్థాంతరంగా ముగించాలని ఏ వ్యక్తి కోరుకోడు. బతుకు బరువై, భద్రత కరవై, జీవించడానికి కడవరకూ పోరాటం చేసే గత్యంతరం లేని పరిస్థితుల్లో తనువు చాలించాలని నిర్ణయించుకునే నిస్సహాయ వ్యక్తుల గురించి కూలంకుషంగా తెలుసుకోవాలి. వారి అంతరంగంలో చెలరేగిన అపశృతులను, అల్లకల్లోల పరిస్థితులను అర్థం చేసుకుని, అండగా నిలబడితే ఆత్మహత్యలను నివారించడం సాధ్యపడుతుంది. ఎలాంటి భద్రత, భరోసా కల్పించకుండా మానసిక నిపుణులతో కౌన్సిలింగ్ ఇప్పించడం వలన ప్రయోజనం శూన్యం. కాలే కడుపుకు అన్నంకావాలి కానీ ఉచిత సలహాల వలన కడుపు నిండదు. అలాగే బరువెక్కిన హృదయాలకు స్వాంతన కావాలి. ఆత్మహత్యలకు గల కారణాలపై కూలంకషంగా అధ్యయనం జరగాలి. ప్రాణం చాలావిలువైనది. అలాంటి ప్రాణాలను అతి సునాయాసంగా త్యజించడం దేనికి సంకేతం? ఇకనైనా మారాలి. ఇతరుల ప్రాణాలను ఆత్మహత్యల రూపంలో బలిగొంటున్న వారి నైజంమారాలి. మానవీయ కోణంలో ఆలోచించి ఆత్మహత్యల నిరోధానికి కుటుంబాలు, సమాజం, ప్రభుత్వాలు ధీటైన పరిష్కార మార్గాలు అన్వేషించవలసిన అవసరం ఏర్పడింది. ●

# వణికిస్తున్న మరో వైరస్

## అడెనో వైరస్‌తో బెంగాల్‌లో ఆందోళన




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** కరోనా వైరస్ మహమ్మారినుంచి బయటపడుతున్నామని సంతోషించ లోపే ప్రపంచాన్ని మరో వైరస్ చుట్టుముడుతోంది. అదికూడా భారత్‌లోనే వెలుగులోకి వస్తున్నదని చెపుతుంటే మరింత ఆందోళన కలుగుతోంది. కొద్దిరోజులుగా పశ్చిమబెంగాల్‌ను అడెనో వైరస్ టెన్షన్ పుట్టిస్తోంది. కొంతకాలంగా ఈవైరస్ బారిన పడిన చిన్నారులు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. అడెనోతో పెద్దలు కూడా అనారోగ్యం బారినపడు తున్నారు. ఇంచుమించు జనవరి నుంచి ఈకేసులు పెరుగుతున్నాయి. వీరిలో ఎక్కువగా జలుబు, జ్వరం, గొంతు నొప్పి, ఊపిరితిత్తుల సమస్యలతోపాటు న్యుమోనియా వంటి లక్షణాలున్నాయి. ఈ రోగులు దగ్గడం, తుమ్మడంతోపాటు ఒకరిని తాకడం వల్లకూడా మరొకిరిక సోకే ప్రమాదం ఉంది. అడెనోవైరస్‌ను అంత తేలికగా తీసుకోకూడదని చెపుతున్నారు. గుండెసంబంధిత వ్యాధులు, కిడ్నీ సమస్యలు రోగనిరోధకశక్తి తక్కువ ఉన్నవాళ్లు శ్వాస సంబంధిత వ్యాధులున్నవారిపై ఈ వైరస్‌ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందని చెపతున్నారు. ఈ వైరస్‌సోకిన వారికి ఎలాంటిప్రత్యేక చికిత్సలులేవు. లక్షణాలను బట్టి వైద్యం చేస్తున్నారు. కొంతమంది పిల్లల్ని ఆసుపత్రుల్లోనే ఉంచి చికిత్సచేస్తున్నారు. మరికొందరికి ఆక్సిజన్‌కూడా ఏర్పాటుచేయాల్సివస్తోంది. స్వాబ్‌టెస్ట్‌ద్వారా ఈ వైరస్‌ను గుర్తిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే మేలని అంటున్నారు. ఈ వైరస్ వ్యాప్తినిముందు అత్యవసరంగా అరికట్టాలని చెపుతున్నారు.కరోనా మార్గదర్శకాల తరహాలోనే తరచూ చేతులను సబ్బునీళ్లతో కనీసం 20 సెకన్లపాటు శుభ్రంచేసుకోవాలి. మాస్కులు ధరించాలని, ముక్కునోరు కళ్లను పదేపదే తాకవద్దని షేక్‌హ్యాండ్ మానుకోవాలని చెపుతున్నారు. ఒక్క పశ్చిమబెంగాల్‌లోనే ఈకేసులు క్రమేపీ పెరుగుతున్నాయి.అడెనోవైరస్ లక్షణాలుంటే వైద్యుల్ని సంప్రదించాలని సూచిస్తున్నారు. చిన్నపిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు. పెద్దవారికి కూడాసోకే అవకాశం ఉంది. కాబట్టి అప్రమత్తత అవసరం అంటున్నారు. అడెనోవైరస్ భయం పశ్చిమబెంగాల్ చట్టుపక్కల రాష్ట్రాలను వెంటాడుతోంది. ఒకరినుంచి మరొకిరిక సోకే ప్రమాదం ఉండటంతో అందరిలో టెన్షన్‌మొదలయింది.బెంగాల్‌లో ఇప్పటికే ఒకటిరెండు మరణాలు సంభవించాయి.అయితే ప్రభుత్వంనుంచి మాత్రం అధికారికంగా నిర్ధారణ కాలేదు.

## సిద్ధి జిల్లాలో ఘోర ప్రమాదం

# 15 మంది మృతి, 61 మందికి గాయాలు





**భోపాల్, ఫిబ్రవరి 25:** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని సిద్ధిజిల్లాలో జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో 15 మంది చనిపోయారు. వీరిలో ఎక్కువమంది కోల్ గిరిజనులు కావడం గమనార్హం. కోల్‌మహాకుంభ్‌మేళాను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సాత్నా జిల్లాలో ప్రారంభించారు. చుర్హత్ రేవా హైవేపై ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అదుపు తప్పిన ఒక ట్రక్కు మూడు బస్సులను ఢీకొనడంతో ఈప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా. ఈ మూడు బస్సుల్లోను సిద్ధి, సింగ్రౌలి జిల్లాలకు చెందిన గిరిజనులే మహాకుంభ్‌లో పాల్గొనేందుకు వెళుతున్నారు. ఈ మూడు బస్సులను ఒక టర్నింగ్ పాయింట్‌కు అతిసమీపంలో పార్కుచేసి ఉంచారు. మోహనియా టన్నెల్‌కు సమీపంలో ఉన్న టర్నింగ్ పాయింట్‌వద్ద నిలిపి ఉన్న ఈ బస్సులను ట్రక్కు అదుపు తప్పి ఢీకొన్నది. ఎనిమిది మంది అక్కడికక్కడే చనిపోయారు. మరో ఏడుగురు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. రోడ్డుసైడు షాపులనుంచి తినుబండారాలు కొనుగోలు చేసుకునేవారు ఎక్కువగా మృతిచెందినట్లు తేలింది. మొత్తంగా చూస్తే 15 మంది చనిపోయారు. 61 మంది తీవ్రంగా గాయపడినట్లు తేలింది. వీరిని రేవా, సిద్ధి జిల్లా ఆసుపత్రుల్లో చేర్చారు. సాత్నా జిల్లాలోనే ఉన్న శివరాజ్‌సింగ్ చౌహాన్ కేంద్రహోంమంత్రి అమిత్‌షాలు వెంటనే స్పాట్‌కు తరలివెళ్లారు. బిజెపి అధ్యక్షుడు విడిశర్మ, ఇతరులు కూడా ఆప్రాంతానికి తరలివెళ్లారు. మృతులు కుటుంబాలకు ఒక్కొక్కరికి పదిలక్షల పరిహారం ప్రకటించారు. తీవ్ర గాయాలపాలయినవారికి రెండు లక్షల రూపాయలు, స్వల్పగాయాలయిన వారికి లక్షరూపాయలు పరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని, వారి విద్యార్హతల ఆధారంగా ఉపాధి కల్పిస్తామని, ప్రభుత్వ పథకాల పరిధిలో ఉచిత పక్కాగృహాన్ని మంజూరు చేస్తామన్నారు. ప్రమాదానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని, రోడ్ల పరిస్థితులను అధ్వాన్నంగా మార్చిందని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు.

మృతుల కుటుంబాలకు 50 లక్షలు పరిహారం ఇవ్వాలని, తీవ్రంగా గాయపడిన వారికి 25 లక్షలు, స్వల్పగాయా లయిన వారికి పదిలక్షలు చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు.

## అమెరికాలో తుపాకీతో కాల్చుకుని

# బిలియనీర్ ఆత్మహత్య!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడుల సంస్థ లీ ఈక్విటీ అధినేత, బిలియనీర్ థామస్ లీ (78) ఆత్మహత్య చేసుకున్నారు. తన ఆఫీసులోనే తుపాకీతో కాల్చు కుని ఆయన చనిపోయినట్లు న్యూయార్క్ పోస్ట్ కథనం వెల్లడించింది. ఆయన ఆత్మహత్యకు గల కారణాలు మాత్రం తెలియ రాలేదు. అమెరికా కాలమానం ప్రకారం, గురువారం ఉదయం మన్‌హట్టన్‌లోని తన కార్యాలయానికి వచ్చిన థామస్ లీ చాలా సేపటి వరకు గది నుంచి బయ టకు రాలేదు. దీంతో ఆయన వ్యక్తిగత సిబ్బంది లోపలికి వెళ్లి చూడగా లీ బాత్రూమ్‌లో రక్తపు మడుగులో కనిపించారు. దీంతో వెంటనే ఆమె 911కు కాల్ చేసింది. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకునేలోపే ఆయన మరణించారు. ఆయన తలకు బులెట్ గాయమైమంది. లీ తనను తాను కాల్చుకుని మరణించి ఉంటారని పోలీసులు వెల్లడించినట్లు అమెరికా మీడియా కథనాలు తెలిపాయి. ఆయన మరణంపై కుటుంబసభ్యులు ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే అందులో మృతికి గత కారణాలను వారు పేర్కొనలేదు. 78యేళ్ల లీ అమెరికాలో ప్రముఖఇన్వెస్టర్, ఫైనాన్షియర్.ప్రైవేట్‌ఈక్విటీ మార్కెట్, పెట్టుబడి వ్యాపారాలకు ఆయనను మార్గదర్శకుడిగా భావిస్తారు. 1974లో థామస్ హెచ్ లీ పార్ట్నర్స్ పేరుతో ఒసంస్థ స్థాపించారు. ఆ తర్వాత 2006లో లీ ఈక్విటీని ప్రారంభించారు. దాదాపు 5 దశాబ్దాలుగా వందలాది సంస్థల్లో ఆయన 15 బిలియన్ డాలర్లకుపైగా పెట్టుబడులు పెట్టారు. వ్యాపారవేత్తగానే కాకుండా, దాతగా ఆయనకు మంచి పేరుంది. దిలింక్లన్ సెంటర్, మ్యూజియం అండ్‌మోడ్రన్ ఆర్ట్, బ్రాండీస్ యూనివర్సిటీ,హార్వర్డ్ యూనివర్శిటీ, మ్యూజియం ఆఫ్ జెవిష్ హెరిటేజ్‌వంటి సంస్థల్లో ఆయన ట్రస్టీహోదాలో బోర్డు సభ్యుడిగా వ్యవహరించారు.

## ట్రంప్‌ను అంతమొందిస్తాం: ఇరాన్ తీవ్ర హెచ్చరిక



**వాషింగ్టన్, ఫిబ్రవరి 25:** అమెరికా, పశ్చిమ దేశాల ఆంక్షలతో సతమతమవుతోన్న ఇరాన్ ఆయుధ సంపత్తిని పెంచుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ క్రమం లోనే తాజాగా ఓ క్రూజ్ క్షిపణిని అభివృద్ధి చేసింది. ఈ సందర్భంగా ఆ దేశ రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఒకరు మాట్లాడుతూ తమ టాప్ కమాండర్‌ను చంపినందుకు అగ్రరాజ్యంపై ప్రతీకారం తీర్చుకుంటామని అన్నారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్‌ను అంతమొందిస్తామంటూ తీవ్ర హెచ్చరికలు చేశారు. 1చ650 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని ఛేదించే క్రూజ్ క్షిపణిని ఇరాన్ అభివృద్ధి చేసిందని రెవల్యూషనరీ గార్డ్స్ ఏరోస్పేస్ ఫోర్స్ అధినేత అమిరాలి హాజీజాదే వెల్లడించారు. ఈ సందర్భంగా ఇరాన్ అధికారిక టివి ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన అమెరికాపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2020లో బాగ్దాద్‌లో అమెరికా జరిపిన డ్రోన్ దాడిలో ఇరాన్ మిలిటరీ కమాండ్ ఖాసీమ్ సులేమాని మరణించారు. దానికి ప్రతీకారంగా ఇరాక్‌లోని అమెరికా దళాలపై మాబలగాలు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించాయి. అయితే అమా యక సైనికులను చంపాలన్నది మా ఉద్దేశంకాదు. మా లక్ష్యం ట్రంప్. ఆయనను అంతమొందించేందుకు ఎదురుచూస్తున్నాం. సులేమాని హత్యకు ఆదేశాలు జారీచేసిన మైక్ పాంపియో, ఆ దేశమిలిటరీ కమాండర్లు కూడా ప్రాణాలతో ఉండ కూడదు అని హాజీజాదే తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సులేమానీ మరణం తర్వాత అమెరికా, ఇరాన్‌మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్న విషయం విదితమే. అగ్రరాజ్యంపై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ పదేపదే హెచ్చరిస్తూనే ఉంది. ఈ క్రమంలోనే రష్యాతో మిత్రబంధాన్ని పెంచుకుంటున్న ఇరాన్, మాస్కోకు డోన్లనుకూడా సరఫరా చేసింది.ఉక్రెయిన్‌పై యుద్ధంలో రష్యా ఆ డ్రోన్లనుఉపయోగించడంపై అమెరికా సహా పశ్చిమదేశాలు ఆందోళనవ్యక్తం చేశాయి.

## భారత గగనతలంపైనా గతేడాది ఓ బెలూన్..

### అది నిఘా బెలూనా.? కాదా..?

### తేల్చలేకపోయామన్న రక్షణవర్గాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** భారత గగనతలంపైనా అనుమానాస్పద బెలూన్ ఒకటి యేడాది క్రితం కనిపించిన ఉదంతాన్ని రక్షణవర్గాలు గుర్తు చేశాయి. అయితే, అది నిఘా బెలూన్‌గా ఆ సమయంలో భావించలేదని ఆ వర్గాలు పేర్కొన్నాయి. అప్పట్లో దానిని వాతావరణ పరిశీలన కోసం పొరుగు దేశం ఏదైనా వదిలితే దారి తప్పి వచ్చినట్లుగా భావించామని ఆ వర్గాలు తెలిపాయి. అంతేగాక ఆ బెలూన్ చైనా నుంచి వచ్చిందా లేదా మయన్మార్ నుంచి వచ్చిందా స్పష్టంగా చెప్పలేమన్నారు. తాజా పరిణామాల్లో అమెరికా గగనతలంపై చైనా నిఘా బెలూన్ల వ్యవహారం వెలుగు చూడటం, వాటిలో కొన్నింటిని అమెరికా రక్షణశాఖ కూల్చి వేయడంతో భారత రక్షణశాఖ అలర్టయింది. గతేడాది భారత్‌లోని అండమాన్,నికోబార్ దీవులపై ఆకాశంలో ఓ పెద్ద బెలూన్‌లాంటి వస్తువును స్థానికులతోపాటు రక్షణశాఖ అధికారులు గుర్తించారు. అది భారత్‌లోని పలు రాడార్ వ్యవస్థలను తప్పించుకొని వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే, ఆ సమయంలో అది ఎక్కడి నుంచి వచ్చింది..? దానిని ఏ ఉద్దేశంతో ప్రయోగించారు..? కూల్చేయాల్నా..? వద్దా..? అనేది నిర్ణయించేలోపే అది సముద్ర గగనతలంలోకి వెళ్లిపోయిందని అధికారులు పేర్కొన్నారు. ముమ్మందు అలాంటి బెలూన్లు కనిపిస్తే..వాటిని వెంటనే పసిగట్టి..అవి నిఘా బెలూన్లా..? కాదా..? అనేది వేగంగా గుర్తించి చర్యలు తీసుకునేలా తగు జాగ్రత్తలు తీసుకోనున్నట్లు రక్షణవర్గాలు తెలిపాయి. వాటిని కూల్చేందుకు అమెరికా మాదిరిగా ఖరీదైన సైడ్‌విండర్ క్షిపణులు కాకుండా..యుద్ధ విమానాలు లేదా భారీ మెషిన్ గన్‌లు అమర్చిన రవాణా విమానాలను వినియోగించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు రక్షణవర్గాలు తెలిపాయి.

# కోర్టుల్లో పెండింగ్ కేసులపై కిరెణ్ రిజిజు ఆందోళన

## అది జడ్జీల తప్పుకాదు, వ్యవస్థలోనే లోపమని వ్యాఖ్య




**ఉదయ్‌పూర్, ఫిబ్రవరి 25:** దేశంలోని కోర్టుల్లో భారీగా పేరుకుపోయిన పెండింగ్ కేసులపై కేంద్ర న్యాయశాఖమంత్రి కిరెణ్‌రిజీజు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందులో న్యాయమూర్తుల తప్పేమీ లేదని, వ్యవస్థలోనే లోపాలున్నాయని ఆయన అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆయన తెలిపారు. సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఉదయ్‌పూర్‌లోని మోహన్‌లాల్ సుఖాడియా యూనివర్సిటీలో శనివారం "సస్టెయినెబుల్ డెవలప్‌మెంట్ ఇన్ ఇండియా: ఎవల్యూషన్ అండ్ లీగల్ పర్‌స్పెక్టివ్‌" అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో రిజీజు ప్రసంగించారు.

"దేశంలో పెండింగ్ కేసులు 4.90 కోట్లు దాటాయి. ఈ స్థాయిలో పెండింగ్ కేసులుండటం దేశానికీ, సమాజానికీ ఏమాత్రం మంచిది కాదు. న్యాయమూర్తుల పరిస్థితి కూడా ఏమంత బాగాలేదు. రోజుకు ఒక్కో న్యాయమూర్తి 50..60 కేసులు చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంది. పాత కేసులు పరిష్కరిస్తున్నప్పటికీ..కొత్త కేసులు రెట్టింపు సంఖ్యలో వస్తున్నాయ్యి అని ఆయన పేర్కొన్నారు."కోర్టుల్లో పెండింగ్ కేసులు ఈస్థాయిలో ఎందుకు పెరుగుతున్నాయని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు. వాస్తవానికి న్యాయమూర్తులు ఎంత కష్టపడ్తారో వారికి తెలియదు. ఇందుకు జడ్జిలను నిందించకూడదు. వ్యవస్థలోనే లోపాలున్నాయి. పెండింగ్ కేసులు తగ్గాలంటే దేశవ్యాప్తంగా న్యాయస్థానాల్లో సాంకేతికతను విరివిగా వాడాల్సి ఉంది. హైకోర్టులు, దిగువ కోర్టులు, ట్రిబ్యునళ్లలో సాంకేతికతను అందుబాటులోకి తీసుకొస్తున్నాం. ఇప్పటికే కొన్ని హైకోర్టులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేసుల విచారణ చేపడుతున్నాయి. ఇది శుభ పరిణామమ్మ అని రిజీజు అన్నారు. పెండింగ్ కేసుల కొండను తగ్గించడానికి సాంకేతికతను వాడటం అతిపెద్ద ఆయుధమని ఆయన అన్నారు. న్యాయ వ్యవస్థను కాగితరహితంగా మార్చడమూ..ఇందులో భాగమని ఆయన పేర్కొన్నారు. పర్యావరణపరంగానూ ఇది మేలు చేస్తుందన్నారు. గ్రీన్ ఎనర్జీ విషయంలో ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో ఉన్నదన్నారు.

## బర్డ్‌ఫ్లూతో 11 యేళ్ల బాలిక మృతి

### అప్రమత్తంగా ఉండాలని

### డబ్ల్యూహెచ్‌ఓ హెచ్చరిక




**పారిస్, ఫిబ్రవరి 25:** హెచ్5ఎన్1 బర్డ్‌ఫ్లూ వైరస్ మరోసారి కలకలం సృష్టిస్తోంది. కంబోడియాకు చెందిన 11 యేళ్ల బాలిక ఈ వైరస్‌తో ప్రాణాలు కోల్పోవడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ అప్రమత్తమైంది. అన్ని దేశాలు బర్డ్‌ఫ్లూ పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. జ్వరం, దగ్గు, గొంతునొప్పి లక్షణాలతో ఈ బాలిక ఫిబ్రవరి 16న తీవ్ర అనారోగ్యానికి గురైంది. పరీక్షలు నిర్వహించగా బర్డ్‌ఫ్లూ ఉన్నట్లు తేలింది. అయితే ఆ అమ్మాయి మృతి చెందింది. అనంతరం బాలిక తండ్రి సహా ఆమెతో సన్నిహితంగా మెగిలిన 12 మంది నమూనాలను అధికారులు సేకరించారు. తండ్రికి కూడా పాజిటివ్‌గా ఉన్నట్లు తేలింది. అయితే అతని లో ఎలాంటి లక్షణాలు లేవు. మిగతావారి నమూనాల ఫలితాలు ఇంకా రావాల్సి ఉంది. వీరి పరిస్థితిపై కంబోడియా అధికారులతో ప్రపంచ ఆరోగ్య సంస్థ తరచూ సంప్రదింపులు జరుపుతోంది. కోళ్లు, ఇతర పక్షుల్లో మాత్రమే కనిపించే బర్డ్‌ఫ్లూ వైరస్ మనుషులకు అత్యంత అరుదుగా సోకుతుంది. ఈ వైరస్ సోకిన పక్షులతో మనుషులకు డైరెక్ట్ కాంటాక్ట్ ఉంటేనే అది సోకే అవకాశముంది. అయితే బాలికకు, ఆమె తండ్రికి బర్డ్‌ఫ్లూ ఎలా సోకిందనే విష యంపై అధి కారులు ఆరా తీస్తున్నారు. వీరిద్దరు కోళ్లు, పక్షులతో సన్నిహితంగా మెలిగారా అనే విషయాన్ని తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే బాలిక నుంచే ఆమె తండ్రికి వైరస్ సోకిందా? అనే విషయంపై ఇప్పుడే ఎలాంటి అంచనాకు రాలేమని అధికారులు పేర్కొన్నారు. పక్షుల్లో బర్డ్‌ఫ్లూ వైరస్ కేసులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయని, కొందరు మానవులకు కూడా ఈ వైరస్ వ్యాపిస్తోందని డబ్ల్యూహెచ్‌ఓ చెప్పింది.

# అఖిలేష్‌పై అసెంబ్లీలో సిఎం యోగి ఫైర్





**లక్నో, ఫిబ్రవరి 25:** అసెంబ్లీలో ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, సమాజ్‌వాది చీఫ్ అఃలేష్‌యాదవ్ మధ్య మాటల యుద్ధం నడిచింది. ఓ హత్యకేసులో సాక్షిగా ఉన్న వ్యక్తిని బహిరంగంగా చంపడంపై సభలో వీరిద్దరిమధ్య మాటల తూటాలుపేలాయి. ఈ సందర్భంగా సీఎం యోగి మాఫియాను వదిలిపెట్టే ప్రసక్తేలేదంటూ సంచలన వ్యాఖ్యలు చేసారు. రాజుపాల్ హత్యకేసులోప్రధాన సాక్షి అయిన ఉమేష్‌పాల్ దారుణ హత్యకు గురయ్యాడు. తన నివాసంలో ఉండగానే కొందరు గుర్తు తెలీని వ్యక్తులు పెట్రోలు బాంబులతో దాడిచేసి కాల్పులుజరపడంతో ఆయన మృతిచెందారు. అయితే యుపి అసెంబ్లీ సమా వేశాల్లో భాగంగా ఈ దారుణఘటనపై యోగి సర్కార్‌పై మాజీ సిఎం అఃలేష్ యాదవ్ ఆగ్రహం వ్యక్తంచేసాడు. ఈ ఘటనలోయుపి ప్రభుత్వం పోలీసులు పూర్తిగా విఫలం అయ్యారని సభలో ఫైర్ అయ్యారు. ఉమేష్ హత్యలో గ్యాంగ్ వార్ వంటిపరిస్థితి కనిపించదన్నారు. ఈ క్రమంలోనే అఃలేష్‌కు సిఎం యోగి కౌంటర్ ఇచ్చారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ బాధితుల కుటుంబం ఆరోపించిన అతిక్ అహ్మద్ సమాజ్‌వాది పార్టీకి చెందిన వ్యక్తి. చమాజీ ఎంపి అన్నారు. మీరు నేరస్తులకు మద్ద తిస్తున్నారు. వారికి పూలమాలలువేసి స్వాగతిస్తున్నారు. తర్వాత రాష్ట్రంలో శాంతిభద్రతలగురించి నాటకాలు ఆడుతున్నారంటూ ఘాటుగా స్పందించారు. మాఫియాలో అతిక్ అహ్మద్‌కూడా భాగమేనని ఇలాంటి చర్యలు అసలు సహించబోమన్నారు. మాఫియాను వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. మాఫియాకు గాడ్‌పాదర్ అఃలేష్‌యాదవ్ అంటూ ఆయనవైపు వేలుచూపిస్తూ యోగి వ్యాఖ్యలు చేసారు. దీనితోసభలో గందరగోళం నెలకొంది. అఃలేష్ సైతం నేరస్తులు మీవాళ్లే అంటూ ఎదురుదాడికి దిగారు. రామరాజ్యంలోపోలీసులు పూర్తిగా విఫలఅం అయ్యారని ఆరోపించారు. పట్టపగలే కాల్పులు జరుగుతున్నాయని, బాంబులు విసురుతున్నారని సాక్షిని చంపారని పోలీసులు ఏంచేస్తున్నట్లని ప్రశ్నించారు. డబుల్ ఇంజన్లు ఎక్కడున్నాయి. ఇది సినిమా షూటింగా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. 2015లో రాజుపాల్ హత్య జరిగింది. రాజుపాల్ అలహాబాద్ పశ్చిమ నియోజకవర్గంనుంచి పోటీచేసి గెలిచారు. విజయం సాధించిన కొద్దినెలల్లోనే ఈ దారుణం జరిగింది. ఇక ఎన్నికల్లో మాజీ ఎంపి అతిక్ అహ్మద్ సోదరుడు ఖలీద్ అజీంను రాజుపాల్ ఓడించాడు. మరోవైపు ఈ కేసులో అతిక్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే అష్రఫ్‌లు నిందితులుగా ఉన్నారు.


# థాకరేతో కేజ్రీవాల్ భేటీ

## ముంబయి రాజకీయాల్లో వేడి



**ముంబయి, ఫిబ్రవరి 25:** ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ మహా రాష్ట్రలో శివసేన బాలాసాహెబ్‌ఠాక్రే అధినేత ఉద్ధవ్ థాక్రేను కలిసారు. ముంబయిలోని బాంద్రాలో ఉద్ధవ్ నివాసంలో జరిగిన ఈ సమా వేశంలో పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ ఎంపిలు రాఘవ్ ఛద్దా, సంజయ్‌రౌత్‌లు కూడా పాల్గొన్నారు. కేజ్రీవాల్‌కు ఉద్ధవ్ ఆయన తనయుడు ఆదిత్యథాక్రే, భగ వంత్ మాన్‌లను స్వయంగా స్వాగతం పలికారు.తమ ఆహ్వానాన్ని మన్నించి మాతోశ్రీకి వచ్చినందుకు ట్వీట్టర్‌లో ఆదిత్య ధన్యవా దాలు తెలిపారు. ఉద్ధవ్ మాట్లాడుతూ దేశాన్ని బలోపేతంచేసే మార్గాలపై నేతలంతా చర్చించినట్లు తెలిపారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లోఅనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించినట్లు తెలిపారు. మోడీ నేతృత్వంలోని బిజెపి అధికారంలోకి రాకుండా అడ్డుకునేందుకు విపక్షాలన్నీ ఐక్యంగా పోరాటంచేయాలనినిర్ణయించుకున్నట్లు తెలిపారు. మూడేళ్లుగదా ఉద్ధవ్‌ను కలవాలనుకుంటున్నా కోవిడ్ ఇతర కారణాలవల్ల కలవలేకపోయానని కేజ్రీవాల్ తెలిపారు. శివసేన పార్టీపేరు, గుర్తును మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే వర్గం లాక్కున్నదని విమర్శించారు. థాకరేకు మద్దతిస్తూ భవిష్య త్తులోజరిగే ఎన్నికల్లో ఉద్ధవ్ గెలుస్తారని ధీమాప్రకటించారు. హటాత్తుగా థాకరేతో కేజ్రీవాల్ భేటీకావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఏడాది బృహన్‌ముంబయి మున్సిపల్‌కార్పొరేషన్ ఎన్నికలు జరగను న్నాయి. ఢిల్లీమున్సిపల్‌ఎన్నికల్లో గెలిచి జోష్‌లో ఉన్న ఆప్‌బిఎంసి ఎన్నికలపై సైతం దృష్టిపెట్టే యోచనలో ఉంది. అంతేకాకుండా ఈ ఎన్నికల్లో ఆప్ ఉద్ధవ్‌శివ్‌సేన రెండూకలిసి పోటీచేసే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతానికి స్పష్టతమాత్రం రాలేదు. ఇదేవిషయమై కేజ్రీవాల్ వివరణను కూడా దాటవేసారు. ఎన్నికలొస్తే మీకే తెలుస్తుందన్నారు.

## కూచ్‌బెహార్‌లో కేంద్ర మంత్రి కాన్వాయ్‌పై రాళ్లదాడి



**కోల్‌కత్తా, ఫిబ్రవరి 25:** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిసిత్‌ప్రామాణిక్‌కాన్వాయ్‌పై రాళ్లదాడి జరిగింది. బెంగాల్‌లోని కూచ్‌బెహార్‌కువెళుతుండగా ఈ రాళ్లు రువ్విన సంఘటన చోటుచేసుకోవడంతో పోలీసులు జోక్యంచేసుకుని అల్లరి మూకలను చెదరగొట్టారు. మంత్రి ప్రమాణిక్ మాట్లాడుతూ తృణమూల్ కాంగ్రెస్ మద్దతుదారులే ఈచర్యలకు పాల్పడినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి వాహనానికి ఉన్న విండ్‌షీల్డ్ మొత్తం ఈ రాళ్లదాడిలో దెబ్బతిన్నది. గుంపులను చెదరగొట్టేందుకు పోలీసులు టియర్‌గ్యాస్‌నుప్రయోగించారు. కూచ్‌బెహార్‌నుంచే కేంద్రమంత్రి ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేంద్ర మంత్రి అయిన తనకే రక్షణ కరువయితే ఇక సామాన్యప్రజల సంగతేమిటని ఈ సందర్భంగా ఆయన మమతా బెనర్జీపై ధ్వజమెత్తారురు. బెంగాల్‌లోకొనసాగుతున్న ప్రజాస్వా మ్యం ఎలా ఉందే ఈ సంఘటన రుజువు చేస్తోందని ఆయన విమర్శించారు. స్థానిక బిజెపి కార్యాలయానికి వెళుతున్న సమయంలోనే ఆయన కాన్వాయ్‌పై ఈ దాడిజరిగింది. ఒక గిరిజనుడి మృతిపట్ల స్థానికులు కేంద్రమంత్రిపై ఆగ్రహంతో ఉన్నారని, బిఎస్‌ఎఫ్‌దళాలు ఈ ఘాతుకానికి పాల్పడ్డాయి. హోంశాఖపరిధిలోనే బిఎస్‌ఎఫ్ పనిచేస్తున్న సంగతి తెలిసిందే. టిఎంసి ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ మాట్లాడుతూ గిరిజనుడి హత్యలోప్రజల ఆందోళనను ప్రామాణిక్ అణిచివేస్తున్నారని, వాస్తవాలను బయటికి రానీయడంలేదని ఆరోపించారు. ఈసంఘటనపై ప్రామాణిక్‌కు వ్యతిరేకంగా నిరసనప్రదర్శనలు చేయనున్నట్లుకూడా ప్రకటించింది. టిఎంసి నేత ఉదయన్‌గుహా మాట్లాడుతూ ఈప్రాంతానికి ప్రామాణిక్ వచ్చినపుడల్లా నల్లజెండాలు ప్రదర్శిస్తామని ప్రకటించారు.


# ఒక్కరోజులో కరోనా కేసులు 180, మృతులు జీరో

## దేశంలో మొత్తం బాధితులు 4,46,85,799

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 180 కేసులు నమోద య్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,799కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,945 మందికోలుకోగా 2090 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,764కుచేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81శాతంగాఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,516కి చేరగా,79,88,953 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,570కి చేరింది. అందులో 67,57,713మంది కోలుకున్నారు. 71,581మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,616చేరింది.అందులో 40,33,073మంది కోలుకున్నారు.40,311 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,826కి చేరింది. అందులో 35,56,709 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ప్రపంచదేశాలను వీడని మహమ్మారి

## 67.95 కోట్లకు పెరిగిన కరోనా బాధితులు, 67.97 లక్షలకు చేరిన మృతులు



**జెనీవా, ఫిబ్రవరి 25:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. శనివారం నాటికి ప్రపంచంలో మొత్తం 67.95 కోట్లమందికిపైగా వైరస్‌బారినపడి 67.97 లక్షలమంది చనిపోయారు. మరో 40,558 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.61 కోట్లమందికి కరోనాసోకి 20.16 లక్షలమంది చనిపోయారు. మరో 6468 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.88 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.44 కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.09 లక్షలమంది చనిపోయారు. మరో 7754 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.97 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.55 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.42 కోట్లకుపైగా బాధితులుంటేవారిలో 15.36 లక్షలమందిచనిపోయారు. మరో 15,530 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.80 కోట్లకుపైగా నమోదుకాగా 13.50 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.62కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.10 లక్షలమంది చనిపోయారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లమందికికరోనాసోకి 2,58,576 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,58,077 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరా డుతు న్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 26,076 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లవరకూ నమోదుకాగా మరో 1,34,831 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలు వెళ్లాయి.

# 20 లక్షల వాహనాలు తుక్కులోకి!

**భువనేశ్వర్, ఫిబ్రవరి 25:** రోడ్లపై రవాణాకు పట్టు కోల్పోయి, 15 యేళ్లపైబడిన 20 లక్షలకుపైగా వాహనాలను రద్దు చేయనున్నారు. ఒడిశా రాష్ట్ర వాణిజ్య, రవాణా శాఖ మంత్రి టుకుని సాహు అసెంబ్లీలో ఈ విషయాన్ని వెల్లడించారు. రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీ పాలసీ-2022 ప్రకారం, వాహన కాలుష్యాన్ని తగ్గించడానికి 20 లక్షలకుపైగా వాహనాలను దశల వారీగా రోడ్ల నుంచి తొలగిస్తామన్నారు. 15 యేళ్లకుపైగా రవాణాలో ఉపయోగిస్తూ పట్టు కోల్పోయిన 20,39,500 వాహనాలను గుర్తించామన్నారు. రద్దు చేయనున్న వాహనాల్లో 12,99,351 ద్విచక్ర వాహనాలు ఉన్నాయని తెలిపారు. దీనికి సంబంధించి స్క్రాపింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. డొక్కు వాహనాలు రద్దు చేయడంతో వాహన కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం స్క్రాపింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు.

## లిక్కర్ స్కాం..
# బుచ్చిబాబు రిమాండు పొడిగింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో వున్న హైదరాబాద్‌కు చెందిన చార్టెడ్ అకౌం టంట్ గోరంట్ల బుచ్చిబాబు జుడిషియల్ రిమాండును ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మరోమారు పొడిగిస్తూ శనివారం ఆదేశాలు జారీ చేసింది. బుచ్చిబాబు రిమాండు గడువు ముగియడంతో సిబిఐ అధికారులు శనివారం ఉదయం రౌస్‌అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసు విచారణ ఇంకా పూర్తికానందున బుచ్చిబాబు రిమాండును మరో రెండువారాలు పొడిగించాలని సిబిఐ అధికారులు కోరారు. ఇదే సమయంలో ఇప్పటివరకు ఈ కేసుకు సంబంధించిన పురోగతిని కూడా వారు కోర్టుకు వివరించారు. దీనిపై విచారించిన న్యాయమూర్తి బుచ్చిబాబు రిమాండును మరో రెండు వారాల పాటు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం బుచ్చిబాబును జైలుకు తరలించారు. కాగా ఈ కేసు తదుపరి విచారణ మార్చి తొమ్మిదవ తేదీకి వాయిదా పడింది.

# వైద్యవిద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

## తెలంగాణ గిరిజన సంఘం

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** వైద్యవిద్యార్థిని ప్రీతి ఆత్మహత్యా యత్నానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. నిందితుడిని జీవిత ఖైదుగా శిక్ష వేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మూడ్ ధర్మనాయక్ డిమాండ్ చేశారు. నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ఇప్పుడిప్పుడే చదువులపై ఆసక్తి చూపుతూ పైచదువులు చదువుతున్నటువంటి గిరిజన బాలికలపై కొంతమంది అనాలోచిత వైఖరిలతో ఇబ్బందులు పెడుతూ ర్యాగింగ్ చేసే ప్రయత్నం చేస్తున్నారని వారి మీద ప్రత్యేక దృష్టిపెట్టి ర్యాగింగ్ జరగకుండా చూడాలని ధర్మనాయక్ డిమాండ్ చేశారు. ర్యాగింగ్ విషయాన్ని ముందే పసిగట్టి ఉంటే ఈ రోజు డాక్టర్ ప్రీతి ప్రాణానికి హాని కలిగి ఉండేది కాదన్నారు. విద్యార్థులు సరైన ఆలోచన అవగాహనతో ఉండాలన్నారు. ఇప్పటికీ అనేక కాలేజీల్లో జూనియర్ విద్యార్థులపై అఘాయిత్యాలు దాడులు చేస్తున్నారని అటువంటివి చాలా వరకు బయటికి రాకుండా జరుగుతున్నాయన్నారు. ర్యాగింగ్ వల్ల ప్రీతి ఆత్మహత్య యత్నానికి కారణమైతే కొంతమంది రాజకీయ నాయకులు లవ్ జిహాద్ అని తప్పుడు కోణం నుంచి ప్రచారం చేస్తున్నారని తక్షణమే ప్రీతికి ఇబ్బందిపెట్టిన వారికిపై కఠినచర్యలు తీసుకోవాలని.. అమ్మాయికి మెరుగైన వైద్య చికిత్సను అందించాలని డిమాండ్ చేశారు.

# మత్స్యకారుల ఉద్యమ నేత ఎ.ఎల్.మల్లయ్య కన్నుమూత

## నేడు బన్సీలాల్‌పేటలో అంత్యక్రియలు


ఎ.ఎల్.మల్లయ్య (ఫైల్)

**హైదరాబాద్ (సైఫాబాద్), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** పెదల పెన్నిది, సేవామూర్తి, తెలంగాణ గంగపుత్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎ.ఎల్. మల్లయ్య (85) శనివారం మధ్యాహ్నం హైద రాబాద్ నగరంలో మృతి చెందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య ఛైర్మన్‌గా, నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిషర్మెన్ (ఎన్ఎఎఫ్) ఛైర్మన్‌గా పలు ఎన్నో పదవులు అలంకరించారు. నల్లగొండ జిల్లా నర్సింగ్‌బట్లలో 1938 మే 25న ఆయన జన్మించారు. 1955లో స్వగ్రామం నుంచి హైదరాబాద్ నగరానికి కాలినడకన వచ్చారు. 1956లో ఆర్య సమాజ్‌లో చేరిన మల్లయ్య సేవలు అందించారు. నాడు ఆర్య సమాజ్ అధినేత రాజ్‌పాల్ నాయకత్వంలో 1958లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ తరువాత నుంచి ఆయన మత్స్య కారుల సంక్షేమం కోసం దశాబ్దాలపాటు రాజీలేని పోరాటాలు నిర్వహించారు. రాజకీయ పార్టీల ఆశలకు, పదవులకు తలవొగ్గకుండా మత్స్య కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారు. మల్లయ్య మృతి పట్ల గంగపుత్ర సంఘం నాయకులు, వివిధ పార్టీల నాయకులు, మిత్రులు, అభిమానులు తదితరులు ఆనేకమంది ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేశారు. బండమైసమ్మలోని ఆయన స్వగృహంలో పార్థివ దేహాన్ని ఉంచారు. 26వ తేదీ ఆదివారం బన్సీలాల్‌పేట స్మశానవాటికలో ఆయన అంత్య క్రియులు జరుగుతాయని బంధువులు తెలిపారు.

# కేంద్రం సొమ్ముతో సోకులు పడుతున్న కెసిఆర్

## మోడీ రాజ్యం వస్తే పేదోళ్లకు ఇళ్లు ఇస్తాం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి బండి సంజయ్




**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** పాస్‌పోర్టుల బ్రోకర్‌గా పనిచేసిన కేసీఆర్‌ను రాష్ట్రానికి సీఎం ఎలా చేశారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండిసంజయ్ విమర్శించారు. ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా శనివారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద బీజేపీ శక్తికేంద్రం ఇన్‌చార్జి తాళ్లపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్‌కు బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదోళ్ల గుర్తు పువ్వుగుర్తు, పెద్దోళ్ల గుర్తుకారు, చేయిగుర్తు అని తెలియచెప్పడానికే ఈ మీటింగ్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇద్దరు నాయకులు ఉన్నారని ఒకరేమో నోట్లో వేలు పెడతాడని మరొకరేమో అందరికి ప్రచారం చేస్తారని తెలిపారు. ఇక్కడ వందపడకల ఆస్పత్రులు ఉండవని కేంద్రంలో డిగ్రీ కళాశాల, ఫైర్‌స్టేషన్, లెదర్‌పార్కు, టెక్స్‌టైల్‌పార్కులు లేవని పేర్కొన్నారు. ఇంటింటికి నీళ్ల అన్నారు, మిషన్ భగీరథ నీళ్ల లేవు, కానీ కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో మాత్రం ఫుల్లు నీళ్ల ఉన్నాయన్నారు. మిషన్‌భగీరథ పనులకొరకు కేసీఆర్ కుటుంబ సభ్యులు పైపుల కంపెనీలు పెట్టుకున్నారని ఈ పథకం ద్వారా కేసీఆర్ కుటుంబం కోట్లు సంపాదించుకుందని ఆరోపించారు. గ్రామాలలో నీళ్ల లేవు గాని బెల్టుషాపులు కోకొల్లలుగా ఉన్నాయన్నారు. కేసీఆర్ రాత్రంతా తాగి పొద్దుందాకా నిద్రపోయి లేవడని, పరిపాలనపై సోయిలేదని ఎద్దేవా చేశారు. ఎంతోమంది యువకులు పేదోళ్ల కొట్లాడి తెలంగాణ తెస్తే కేసీఆర్ దొర రాజ్యమేలుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో 24గంటల కరెంట్ ఇస్తున్నానని కేసీఆర్ చెప్పుకుంటున్నాడు. ఒకవేళ 24గంటల కరెంట్ ఇచ్చినాడంటే తాను రాజీనామా చేస్తానని అన్నారు. జఫర్‌గడ్ మండలం డీసీ తండాలో కరెంట్ బకాయిలు ఉన్నాయని ఆరునెలల నుంచి కరెంట్ కట్ చేశారని, కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో మాత్రం 24గంటల కరెంట్ ఉంటుందన్నారు.

కేసీఆర్ అల్లునికి పెట్రోల్ దొరుకుతుందని, కానీ అగ్గిపెట్టె దొరకదట అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబంలో నెలకు24లక్షలు జీతాలు వస్తున్నాయని ఇక్కడ లెదర్‌పార్కు పెడితే ఎంతమంది ఉపాధి పొందేవారని గుర్తుచేశారు. కేసీఆర్ ఎన్నికల సమయంలో అమలుకాని హామీలు ఇచ్చి యాసభాషతో ప్రజలను బురిడి కొట్టించి గెలిచి ఫామ్‌హౌస్‌లో పడుకుంటాడని విమర్శించారు. ప్రధాని మోడీ మన రాష్ట్రానికి 2లక్షల 40వేల ఇండ్లు ఇవ్వడం జరిగిందని, కానీ కేసీఆర్ డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఒక్కటి కూడా కట్టలేదని విమర్శించారు. ఎందుకంటే మోడీ పేరు చెబితే మోడీకి ఓటువేస్తారని ఇవ్వట్లేదన్నారు. దళిత బంధుపేరు మీద డబ్బులు వసూలు చేస్తున్నారని, కేసీఆర్‌ను ఏ పథకం అడిగినా పైసలు లేవంటున్నాడని, కేసీఆర్ బిడ్డ కవితమాత్రం దొంగసారా దందా, డ్రగ్స్ దందా చేయడానికి కట్ల డబ్బులు వస్తున్నాయన్నారు. యాదగిరి గుట్ట గుడిని పైసల కొరకు కట్టినారట అని మంత్రి కేటీఆర్ అంటున్నాడన్నారు. పువ్వుగుర్తును గెలిపిస్తే ఉచిత విద్యను ఉచిత వైద్యాన్ని అందిస్తామన్నారు. మోడీ ఇచ్చే పైసలను కేసీఆర్ దారితప్పించాడని, ఆయుష్మాన్ భవ పథకం ద్వారా ఉచితంగా ట్రీట్మెంట్ ఇస్తున్నామన్నారు. మోడీపాలన వస్తే ఒక్క సంవత్సరంలోనే 70వేల ఇండ్లు కట్టిస్తామని, ఈఆరుసంవత్సరాల నుంచి నష్టపోయిన రైతుకు కేసీఆర్ ఒక్కపైసా ఇవ్వలేదని, ఫసల్‌భీమా నుంచి మోడీ ఇస్తున్నాడన్నారు. కేసీఆర్ రాష్ట్రంలోని ఒక్కొక్కరి పేరుమీద లక్షా ఇరవై వేల అప్పుచేశాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ సార్ మళ్లీ వస్తే అప్పుకు అప్పుతెస్తాడని, బీజేపీ వస్తేనే మన అప్పులు తీరుస్తాడని తెలిపారు.

హుజూరాబాద్, దుబ్బాక ఎలక్షన్‌లలో ఓటుకు పదివేలు ఇచ్చినా కూడా అక్కడిప్రజలు పైసలు తీసుకుని బీజేపీకి ఓటువేశారని చెప్పారు. పేదోళ్లరాజ్యం రావాలని, ఈ ఒక్క కుటుంబాన్ని తెలంగాణ నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇన్నిసంవత్సరాలు టీడీపీకి, కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చారు. ఈ ఒక్కసారి బీజేపీని గెలిపించాలని సంజయ్ కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి గుండె విజయరామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, రాష్ట్రనాయకులు మాదాసు వెంకటేశ్, బొజ్జపల్లి సుభాష్, రడపాక పవన్, ప్రభారి వేముల అశోక్, నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటింటికి తెలుగుదేశం

## ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో చంద్రబాబు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 25:** తెలంగాణలో తెలుగుదేశం పూర్వవైభవం దిశగా అడుగులు పడుతున్న వేళ యువత,మహిళలు,విద్యావంతులకు పెద్దపీట వేస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. రాష్ట్రంలో ఆదివారం నుంచి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం మొదలవుతుందని ఆయన తెలిపారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని ప్రకటించారు. శనివారం కాసాని తన నివాసంలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. రాష్ట్రంలో పది రోజులపాటు మండలం యూనిట్‌గా ప్రతి బూత్ స్థాయిలో ఇంటింటికే తెలుగుదేశం కార్యక్రమం ఉంటుందని కాసాని తెలిపారు. అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ సంస్థల్లో డివిజన్ల వారీగా కొనసాగుతుందని చెప్పారు. ఇంటింటికి తిరిగి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేసుకుంటూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా చేపడతామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అన్ని డివిజన్లలో ఇంటింటికి టిడిపి కార్యక్రమంలో భాగంగా నాడు ఎన్టీఆర్,చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ ఫలాలు ప్రజలకు వివరిస్తామని స్పష్టం చేశారు. కిలో రూ.2 బియ్యం పథకం, పట్వారీ,పటేల్ వ్యవస్థ రద్దు,మహిళలకు ఆస్తి హక్కు,బీసీ వర్గాలకు పెద్దపీట వంటి అంశాలు వివరించడంతో పాటు టిడిపి పూర్వ వైభవం కోసం సలహాలు,సూచనలు స్వీకరిస్తామన్నారు. పది రోజుల తర్వాత మరో 20 రోజుల పాటు ప్రతి మండలంలో అన్ని గ్రామాల్లో బస్సు యాత్రలు చేపడతామని తెలిపారు.

టిడిపి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకునిఉ మార్చి 27వ తేదీన సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో 'సింహగర్జన' పేరిట లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని.... ఆ సభకు ముఖ్య అతిథిగా చంద్రబాబు హాజరవుతారని కాసాని వెల్లడించారు.

# అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలి

## మావోయిస్టు ఆజాద్

**చర్ల, ప్రభాతవార్త :** ఖాయితీ లంబాడ సహా 11 బీసీ కులాలను, ఎస్టీ తెగలోకి కలిపే అసెంబ్లీ తీర్మాణాన్ని వెనక్కి తీసుకునేంతవరకు పోరాడాలని ఇదొక రాజకీయ ఓటు బ్యాంకు ఎత్తుగడలో భాగం, ఆదివాసీ అస్తిత్వానికే ప్రమాదం పొంచి ఉందని మావోయిస్టు భద్రాద్రికొత్తగూడెం అల్లూరిసీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం పత్రికలకు లేఖ విడుదల చేశారు. రాజ్యంగంలోని 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీ స్వయం పాలన కోసం గిరిజన చట్టాలు ఉన్నాయని, 1996 పెసా చట్టం ప్రకారం సర్వాధికారాలు గ్రామసభలకే చెల్లుతాయి కాబట్టి ఆదివాసీల శ్రేయోభిలాషి దివంగత బీడీ శర్మ నా విధాన్ నా లోక్‌సభ సబ్‌పే ఉపర్ గ్రామ్‌సభ (అసెంబ్లీ కాదు .. పార్లమెంట్ కాదు .. అన్నింటికి మించి గ్రామసభ) మా ఊర్లో మా రాజ్యంగా అభివర్ణించాడు కావున ఆదివాసీ ప్రాంతాలపైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కానీ, ఆదివాసేతరులకు కానీ, ఎలాంటి అధికారులు ఉండవన్నారు. అందువలన అటవీ ప్రాంతంలో ఏ పనులు చేయాలన్న పెసా చట్ట ప్రకారం గ్రామసభ ఆమోదం తీసుకోవాలన్నారు. కానీ ఆదివాసీ చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి సాకుతో అనేక చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుందన్నారు. గనుల పేరుతో లక్షలాది మంది ఆదివాసీలను నిర్వాసితులను చేస్తూ వారి భూములను, అడవులను అటవీ సంపదను, ఖనిజ సంపదను అప్పనంగా దేశ, విదేశీ కార్పొరేటర్‌లకు దోచి పెడుతుందని అన్నారు. ఇదిలా ఉండగా సీఎం కేసిఆర్ శాసనసభలో మరో అడుగు ముందుకేసి పెసా గ్రామసభ అనుమతి తీసుకోకుండానే రాజ్యంగంలో 5వ షెడ్యుల్డ్‌ను ఉల్లంఘిసూ ఖయితీ, లంబాడా, వాల్మీకి బోయ, బేదర, కిరాతక, నిషాది, పెద్దబోయలు, తలయారి, చుండువాళ్ళు, బాగ్ మధురాలు, చమర్ మదురాలు మొదలగు 11 బీసీ కులాలను ఎస్టీ తెగలో కలపాలని తీర్మానం చేయడం చట్ట విరుద్ధమన్నారు. అసెంబ్లీలో కేసిఆర్ చేసిన తీర్మాణానికి వ్యతిరేకంగా మిలిటెండ్ పోరాటాలు సాగించాలని ఆదివాసీలకు మావోయిస్టు నేత ఆజాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో ఆయన పేర్కొన్నారు.

# ఎల్ఐసిలో పెట్టిన ప్రజల సొమ్ముతో ఆటలా?

## కేంద్రానికి ఎమ్మెల్సీ కవిత ప్రశ్నల వర్షం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 25:** ఆదానీ వ్యవహారంపై కేంద్రానికి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. ట్విట్టర్ వేదికగా ప్రజల పైసలతో ఆటలా? అని కవిత ప్రశ్నించారు. ఎల్ఐసి పెట్టుబడులు ఆవిరవుతుంటే కేంద్రం ఎందుకు మౌనం వహిస్తోందని మండిపడ్డారు.సిబిఐ,ఈడీ రాజకీయ ప్రయోజనాల కోసమేనా మౌనం? అని ధ్వజమెత్తారు. ప్రజల డబ్బులతో ఆటలాడటం ఎంత వరకు సమంజసం అని అన్నారు. ఎల్ఐసిలో పెట్టుబడులు పెట్టిన ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని ట్విట్టర్‌లో ప్రశ్నించారు. ఆదానీ కంపెనీల్లో ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసి పెట్టిన పెట్టుబడుల విలువ 11శాతం మేర పడిపోవడం పట్ల కవిత స్పందించారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వానికి ట్విట్టర్‌లో ప్రశ్నల వర్షం కురిపించారు. ఇంత పెద్ద కుంభకోణం జరిగి దాదాపు రూ.12 లక్షల కోట్లు నష్టపోయామని అన్నారు. అయినా సిబిఐ,ఈడీ,రిజర్వ్ బ్యాంక్ వంటి సంస్థలు ఎందుకు మౌనంగా ఉంటున్నాయని నిలదీశారు. ఆ సంస్థలను కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించుకుంటారా అని మండిపడ్డారు. అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రిసెర్చ్ రిపోర్ట్ బహిర్గతం అయినప్పటి నుంచి ఆదానీ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీతో దర్యాప్తు జరిపించాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ విషయాన్ని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు. దీనిపై కేంద్రం స్పందించి... జేపీసీ ఏర్పాటు చేసి ఉంటే ప్రజలు నష్టపోయేవారు కాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్రం కళ్లు తెరవాలని కోరారు. జేపీసీని నియమించాలని ట్విట్టర్ వేదికగా డిమాండ్ చేశారు.

# ఎసిబి అధికారుల వలలో పంతులమ్మ

## కాపుకాసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న వైనం

**మధిర, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ఓ ప్రధానోపాధ్యాయురాలు ఎఫ్ఏసీ తనకున్న హోదాను అడ్డుపెట్టుకొని కాంట్రాక్టర్ వద్ద కమీషన్ కోసం కక్కుర్తి పడి ఏసీబీకి చిక్కిన వైనం ఇది. శనివారం మధిర పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మన ఊరు మన బడి కింద నూతనంగా రూ. 24 లక్షల 82 వేలతో అదనపు గదుల నిర్మాణం అభివృద్ధి పనులను చేపడుతున్నారు. ఈ పనులకు సంబంధించి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ఫాతిమా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపధ్యాయురాలు మాతంగి శ్రీలత సంయుక్తంగా పట్టణానికి చెందిన మునుగోటి వెంకటేశ్వరరావుకు నామినేటెడ్ పద్ధతి కింద పనులను అప్పగించారు. పనులు ప్రారంభించిన తొలిరోజు నుండే కాంట్రాక్టర్ నుండి కమిషన్ మొత్తం రూ. 50 వేలు డిమాండ్ చేయడం, దీనికి కాంట్రాక్టర్ పనులు పూర్తయ్యాక చెల్లిస్తానని చెప్పడం జరిగినట్లు సమాచారం. అయితే సదరు కాంట్రాక్టర్ అభివృద్ధి పనులు నిర్మాణ పనులను 95శాతం పైగా పూర్తి చేసినప్పటికి బిల్లుల చెల్లింపులో కమీషన్ ఇవ్వలేదన్న కారణంతో తాత్సారం చేస్తూ పనులు పూర్తిచేసే క్రమంలో అనేక ఇబ్బందులకు గురిచేస్తూ మానసికంగా ఆర్థికంగా క్షోభకు గురిచేసిందని కాంట్రాక్టర్ మునుగోటి తెలిపాడు. ఈ క్రమంలో తాను చేసిన పనులకు సంబంధించి బిల్లులో రావలసిన బిల్లులో భాగంగా రూ.783,000 మంజురైన చెక్కును ఫిబ్రవరి మొదటి వారంలో ఇవ్వాల్సి ఉండగా 20 రోజులుగా తనను తిప్పించుకుంటూ చెక్కును మంజూరు చేయలేదని, దీనికి కారణంగా తమకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాలని డిమాండ్ చేయడం జరుగుతూ వస్తుందని మునుగోటి తెలిపారు. తాను గత్యంతరం లేని పరిస్థితుల్లో ఏసీబీని ఆశ్రయించానని ఈ క్రమంలో శనివారం తాను ముందస్తుగా ఎసిబి సూచించిన విధంగా రూ. 25 వేలను హెచ్ఎం ఎఫ్ఎసి మాతంగి శ్రీలతకు ఇవ్వగా, ఆమె తీసుకుని లెక్కించుకొని మిగిలిన మొత్తాన్ని త్వరలోనే చెల్లించాలంటున్న సమయంలో అక్కడే కాపుకాసి ఉన్న ఎసిబి ఎసిపి సూర్యనారాయణ సిబ్బంది రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని పట్టుకున్నారన్నారు. మునుగోటి వెంకటేశ్వర్లు నెలరోజుల క్రితం ఈ సంఘటనకు సంబంధించి హెచ్ఎం కమిషన్ కోసం చెక్కులు జారీ చేయకపోవడం విషయమై తమకు ఫిర్యాదు చేశారని ఎసిపి సూర్యనారాయణ తెలిపారు. శనివారం హెచ్ఎం రూ.25 వేలు లంచంగా తీసుకుంటున్న సందర్భంగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. నిందితురాలిని నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎసిపి సూర్యనారాయణ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి లోతైన దర్యాప్తు నిర్వ హిస్తున్నామని పూర్తిస్థాయి వివరాలు విచారణ తర్వాత కోర్టుకు వెల్లడిస్తామని ఎసిపి సూర్యనారాయణ తెలిపారు.



# తెలంగాణలో రాష్ట్రపతి పాలన విధించాలి

## పట్టపగలే వీధికుక్కలు పసిపిల్లలపై దాడులు చేస్తున్నాయి

## బిఆర్ఎస్ గూండాలు ప్రతిపక్షాలపై కుక్కల్లా దాడులు చేస్తున్నారు

## గవర్నర్‌ను కలిసి వినతిపత్రం అందించిన వైఎస్ షర్మిల

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణలో ఏ వర్గానికి రక్షణ లేదని, సర్కారును రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. శనివారం గవర్నర్ తమిళి సై సౌందర్‌రాజన్‌ను కలిసి షర్మిల వినతి పత్రం అందించారు. అనంతరం షర్మిల మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులు తారాస్థాయికి చేరాయన్నారు. తెలంగాణాలో లా అండ్ ఆర్డర్ లేదని, ప్రతిపక్షాలకు మాట్లాడే స్వేచ్ఛ లేదని, మహిళలకు గౌరవం లేదన్నారు. కెసిఆర్ నియంత పాలనలో ప్రతిపక్షాల గొంతు నొక్కి సమాజాన్ని, ప్రజాస్వామ్యాన్ని అవమానించే విధంగా వ్యవహరిస్తున్నాని, అందుకే రాష్ట్రాన్ని పాలించే నైతిక హక్కులేదన్నారు. సర్కార్‌ను రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అనే పదానికి అర్థమే లేదన్నారు. దేశంలో భారత రాజ్యాంగం అమలవుతుంటే తెలంగాణలో కెసిఆర్‌న రాజ్యాంగం అమలవుతుందన్నారు. రాజ్యాంగం ప్రజలకు ఇచ్చిన స్వేచ్ఛకు విలువ లేకుండా పోయిందన్నారు. ప్రమాణం చేసిన రాజ్యాంగాన్ని అవమానిస్తూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుతున్నారన్నారు. ప్రతిపక్షాల అన్న పదం వింటేనే కెసిఆర్, బిఆర్ఎస్‌కు ఎందుకు అంత అసహనం అన్నారు. ప్రతిపక్షాలు ప్రజల కోసం కొట్లాడుతుంటే విపరీతంగా దాడులు చేస్తున్నారన్నారు. ఇదే అఫ్ఘనిస్తాన్ లా వాళ్లు తాలిబన్లలా వ్యవహరిస్తున్నారు. పట్టపగలే వీధి కుక్కలు దాడి చేసి చిన్న పిల్లలను దాడి చేసి చంపేస్తే ఒక్కరూ సమాధానం చెప్పలేదన్నారు. ఆ వీధి కుక్కల్లా బిఆర్ఎస్ నాయకులు ప్రతిపక్షాల మీద దాడి చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాల ప్రజల పక్షాలు, అన్న సోయి కూడా లేదన్నారు. ఒక్క హామి నిలబెట్టుకోకుండా అన్ని వర్గాలను మోసం చేసి నియంతలా పాలిస్తున్నారన్నారు. ఏ నియోజకవర్గంలోనైనా ప్రతిపక్షాలను బయటకు రానివ్వడం లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ యువ నాయకుడిని దాడి చేసి కొట్టారని, పోలీసులను, యంత్రాంగాన్ని గుప్పెట్లో పెట్టుకుని దాడులు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీలో నాయకులు, కార్యకర్తలు లేరని, ఉన్నదల్లా గుండాలన్నారు. తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం సాదించారని ప్రశ్నించారు. ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు చాలా అవినీతికి పాల్పడ్డారన్నారు.

తెలంగాణలో లా అండ్ ఆర్డర్ లేదనడానికి ఎన్నో సంఘటనలు రుజువు ఉన్నాయన్నారు. పోడు భూముల కోసం కొట్లాడిన, మహిలలను జుట్టు పట్టుకు లాక్కెళ్లారన్నారు. లాయర్లను నడిరోడ్డుపై నరికేసినా చర్యలు లేవన్నారు. రాష్ట్రంలో ఏ వర్గానికి రక్షణ లేదు, డ్రగ్స్, అల్కాహాల్ విచ్చల విడిగా అందుబాటులో ఉందన్నారు. డ్రగ్స్ కుంభకోణంలో పెద్దపెద్ద వాళ్లున్నారని పేర్లు వస్తున్నా, ఎవరిని అరెస్టు చేయడం లేదన్నారు. ఇదే పాలన ఎక్కడుంది లా అండ్ ఆర్డర్ అన్నారు. గవర్నర్ మేము చెప్పిన దానికి ఏకభవించారని, రాష్ట్రపతిని కలిసి ఈ విషయాన్ని ప్రస్తావిస్తామన్నారు.

# కంటోన్మెంట్‌లో రోడ్ల విస్తరణకు భూములు ఇవ్వండి

## కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు వినోద్‌కుమార్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 25:** కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ శనివారం లేఖ రాశారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని రోడ్డు విస్తరణ పనుల కోసం రక్షణ శాఖ స్థలాలు ఇవ్వాలని ఆయన మరోసారి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే జిహెచ్ఎంసీలో కంటోన్మెంట్ బోర్డు విలీనం చేయాలని పెద్ద ఎత్తున డిమాండ్స్ ఉన్నాయని, కంటోన్మెంట్ మాకు అప్పగిస్తే జిహెచ్ఎంసీ తరహాలో అభివృద్ధి చేస్తామన్నారు. ట్రాఫిక్‌తో పాటు జనాభా పెరుగుతున్న కారణంగా అనేక రహదారులను ఏర్పాటు చేసి కొత్త కారిడార్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట్ రోడ్లు విస్తరణ పనులకు రక్షణ శాఖ స్థల ఇవ్వాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు కోరారు.

# మీ ఊరికి వస్తే రాళ్లతో కొట్టిస్తావా?

- ఇదేనా మీ సంస్కారం.. నీవు ప్రజాప్రతినిధివేనా?
- బిజెపి ఎమ్మెల్యేపై ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి ధ్వజం

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** మీ ఊరికి వస్తే రాళ్లతో కార్యకర్తలపై దాడిచేయించడం సిగ్గు చేటని మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం దుబ్బాక మండల పరిధిలోని బాల్వంత పూర్‌లో సర్పంచ్ సొడు బాల్‌లక్ష్మీకిష్టయ్య ఆధ్వర్యంలో మలన్న సాగర్ ప్రాజెక్ట్ సాగునీరు బాల్వంతపూర్ గ్రామం చేరుకోగా ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి కాల్వలను పరిశీలించారు. అనంతరం అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్‌లో సర్పంచ్ పోతనక రాజయ్య ఆధ్వర్యంలో గ్రామంలో వంజరి సంఘం భవనం, గౌడ సంఘం భవనం, సిసిరోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజచేశారు. అలాగే బొప్పాపూర్‌లో గ్రామ సర్పంచ్ మండమీది బాలమణిమల్లయ్య ఆధ్వర్యంలో గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభించ డంతో పాటుగా బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ గతంలో బొప్పాపూర్ గడ్డంటేనే ఉద్యమాల గడ్డ, తెలంగాణలో ఏ ఉద్యమం చేసిన బొప్పాపూర్ గ్రామం ముందుండేదని తెలిపారు. మల్లన్నసాగర్ ప్రాజెక్ట్ ద్వారా మండుటెండల్లో కూడవెల్లివాగులో సాగునీరు పారుతుందంటే అది కేవలం సిఎం కేసిఆర్‌తోనే సాధ్యమైందన్నారు. రైతులకు 24 గంటలపాటు విద్యుత్, రెండపడకల ఇండ్లు, రైతు బీమా, పెట్టుబడి సహాయం, ఇలా చెప్పుకుంటూ పోతే తెలంగాణలో అనేక అభివృద్ధి పనులు చేసుకోవడం జరిగిందన్నారు. బొప్పాపూర్ సర్పంచ్ బండమీది బాలమణి, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కమలాకర్‌రావు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు గ్రామాభివృద్ధికి నిధులు కోరగా గ్రామానికి ట్రాన్స్‌పార్మర్, సిసి రోడ్లు, సంఘాల భవనలకు నిధులు కేటాయించి భూమిపూజ చేయడానికి గ్రామానికి వచ్చామన్నారు. ఏ పార్టీ అయిన ఏ కార్యక్రమమైన ఏ ప్రాంతంలోనైనా జరుపుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉందన్నారు. పార్టీ కార్యక్రమం కార్యకర్తలతో గ్రామంలో జరుపుకుంటే ఎమ్మెల్యే అయివుండి ప్రజాస్వామ్యాన్ని కాపాడవల్సింది పోయి ఇతర ప్రాంతాల నుండి గూండాలను గ్రామానికి తీసుకువచ్చి కార్యకర్తలపై రాళ్లతో దాడి చేయించడం ప్రజాస్వామ్యం కాదన్నారు. ఇదేనా మీ సంస్కారం అంటు ప్రశ్నించారు. గొప్పగొప్ప మాటాలు మాట్లాడే ఎమ్మెల్యే గ్రామాభివృద్ధికి గ్రామానికి వస్తే మేమేదో ఎమ్మెల్యే గద్ద తీసుకుపోతున్నట్లు, ఆయనదేమో గుంజుకు పోయినట్లు భావించిన ఎమ్మెల్యే బిజెపి గూండాలతో బిఆర్ఎస్ కార్యకర్తలపై దాడి చేయించడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి దేశంలోని అనేక రాష్ట్రాలు మన అభివృద్ధి పనులను అనుసరిస్తున్నాయన్నారు.

### బిఆర్ఎస్ కార్యకర్తలపై రాళ్లదాడి చేసిన బిజెపి కార్యకర్తలు

అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని బొప్పాపూర్‌లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి శనివారం గ్రామానికి వస్తున్న క్రమంలో వివిధ గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ముందస్తుగా బొప్పాపూర్ గ్రామం చేరుకున్నారు. అప్పటికే గ్రామంలో ఇతర ప్రాంతాల నుండి వచ్చిన బిజెపి కార్యకర్తలు ఉండగా అక్కడికి చేరుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలను చూసి బిజెపి కార్యకర్తలు నినాదాలు చేయడంతో బిఆర్ఎస్ కార్యకర్తలు కూడా నినాదాలు చేశారు. కొంతసేపు ఇరు పార్టీల కార్యకర్తల మధ్య కొంతసేపు వాగ్వివాదం జరిగింది. ఇదే క్రమంలో బిజెపి కార్యకర్తలు బిఆర్ఎస్ కార్యకర్తలపై రాళ్లు విసరడంతో పోతరెడ్డిపేట గ్రామానికి చెందిన గ్రామరైతు సమితి అధ్యక్షుడు కుమ్మరి బాగులు తలకు గాయాలు తగిలాయి.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

# పత్తి బేళ్లకు నాణ్యత నియంత్రణ

**ఎగుమతుల పెంపే లక్ష్యం**

**నాణ్యత లేని ఉత్పత్తుల దిగుమతి అరికట్టడంపై దృష్టి**

**క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ జారీ చేసిన కేంద్రం**

**తెలంగాణ రాష్ట్ర పత్తి సాగుపై క్యూసిఒ ప్రభావం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** పత్తి ఉత్పత్తుల నాణ్యతను మరింత పెంచే దిశగా కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. నాణ్యత లేని పత్తి దిగుమతులను తనిఖీ చేయడం, దేశంలోని వస్త్ర ఎగుమతు నాణ్యతను మెరుగుపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తాజాగా పత్తి బేళ్లకు క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ (క్యూసిఒ)ను జారీ చేసింది. పత్తి బేళ్ల కోసం క్యూసిఒను విడుదల చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దేశీయంగా ఉత్పత్తి చేయబడిన పత్తి నాణ్యతను తనిఖీ చేయడం రైతులకు మరియు పరిశ్రమలకు ప్రయోజనకరంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో దేశ పత్తి బ్రాండింగ్ మొత్తం విలువను పెంచేందుకు పెద్ద ఎత్తున చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా తప్పనిసరిగా పత్తి నాణ్యతను క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ నిర్ధారిస్తుంది. ఈ ఆర్డర్‌ల కింద ఉన్న వస్తువులను బిఐఎస్ గుర్తు లేకుండా ఉత్పత్తి చేయడానికి, విక్రయించానికి లేదా దిగుమతి చేసుకునేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబడదని స్పష్టం చేసింది. దేశంలో పత్తి ఉత్పత్తికి సంబంధించి వివిధ సమస్యలు నెలకొన్న నేపథ్యంలో ఈ క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్‌ను తీసుకొచ్చేందుకు కారణమైంది. గత ఏడాది ప్రపంచ వ్యాప్తంగా పత్తి కొరత కారణంగా రికార్డు స్థాయిలో అధిక ధరలు చోటు చేసుకున్నాయి. జనవరి నెల నుండి 10 నెలల్లో ధరలు 200 శాతం పెరుగుదల నమోదు చేసుకుంది. దేశంలోని వస్త్ర పరిశ్రమ ఎక్కువగా పత్తిపై ఆధారపడి ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో డిమాండ్, సరఫరాలో అసమతుల్యత కారణంగా దేశీయ పత్తి ధరలు రికార్డు స్థాయిలో 356 కిలోలు 1 లక్షా 10 వేల రూపాయలకు చేరుకున్నాయి. దీంతో దేశంలో వస్త్ర ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో నాసి రకం పత్తి దిగుమతులను అరికట్టడానికి, ఎగుమతులను పెంచడానికి కాటన్ బేల్స్‌కు నాణ్యతా నియంత్రణ ఆర్డర్‌ను రూపొందించడం జరిగినట్లు సంబంధిత కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి రచనాషా వెల్లడించారు. ప్రధానంగా ఇతర దేశాల నుండి నాణ్యత లేని పత్తి దిగుమతి అవుతున్నాయని, దీనికి అడ్డుకట్ట వేయడంతో పాటు, నాణ్యతా నియంత్రణ సమస్యలను అధికమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. కాగా కాటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సిఏఐ) అంచనా ప్రకారం 2022-23 సంవత్సరంలో పత్తి ఉత్పత్తి అంచనాను 33 మిలియన్ బేళ్లకు (ఒక్కొక్కటి 170 కిలోలు) పరిమితం చేసింది. మరోపక్క గత మూడేళ్లుగా వస్త్రాల ధరలు స్థిరంగా పెరగడం వల్ల పత్తి ఉత్పత్తి నిలిచిపోవడం ఆందోళన కలిగిస్తోందని ఆర్థిక సర్వే 2023 పేర్కొంది. కాగా దేశంలో అత్యధికంగా పత్తి సాగు చేసే మూడు రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి కావడం విశేషం. మహారాష్ట్ర, గుజరాత్‌తో పోటీ పడుతూ తెలంగాణ రైతులు అత్యధిక విస్తీర్ణంలో పత్తినిసాగు చేస్తూ ఉత్పత్తి చేస్తున్నారు. 2020-21 సంవత్సరంలో రాష్ట్రంలో ఏకంగా 60 లక్షల ఎకరాల్లో పత్తి సాగైంది. ఈ ఏడాది ఇది 50 లక్షల ఎకరాల్లో సాగైంది. ఈ విధంగా అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్న తెలంగాణ రైతులపై పత్తి క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్ ప్రభావం అధికంగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారవర్గాలు భావిస్తున్నాయి.



## గెస్ట్ లెక్చరర్లను ఆటో రెన్యువల్ చేయాలి

**కన్సాలిడేట్‌గా 12 నెలల వేతనం అందజేయాలి**

**అసెంబ్లీలో సిఎం ఇచ్చిన మాట మేరకు జిఓ ఇవ్వాలి**

**మంత్రి సబితకు గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తన్న గెస్ట్ లెక్చరర్లను ప్రతి సంవత్సరం ఆటో రెన్యువల్ చేయాలని.. అదేవిధంగా గెస్ట్ లెక్చరర్లకు కన్సాలిడేట్‌గా 12 నెలల వేతనం అమలు చేయాలని గవర్నమెంట్ జూనియర్ కాలేజెస్ గెస్ట్ లెక్చరర్ల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామెర ప్రభాకర్, అసోసియేట్ ప్రెసిడెంట్ కె మహేష్‌కుమర్, కోశాధికారి కృష్ణ, అర్చన, వందన, శ్రీకాంత్ తదితరులు శనివారం విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 405 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గత 8, 9 సంవత్సరాలుగా పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లను ఆటో రెన్యువల్ చేయాలని ప్రభాకర్ కోరారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని గెస్ట్ లెక్చరర్లు పడుతున్న సమస్యలపట్ల ఇటీవల సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా ఈ విద్యా సంవత్సరం నుంచే కన్సాలిడేట్‌గా 12 నెలల వేతనం అమలయ్యేలా చూడాలని మంత్రిని కోరారు. కాలేజీల్లో పూర్తి సమయం ఉంటూ.. రెగ్యులర్ లెక్చరర్లతో సమానంగా పనిచేస్తున్న పీరియడ్ విధానం వల్ల పూర్తివేతనం పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. పీరియడ్ విధానం గెస్ట్ లెక్చరర్ల పాలిట గుదిబండగా మారిందన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఆలస్యం చేయకుండా ఈ విద్యా సంవత్సరం నుంచే కన్సాలిడేట్‌గా 12 నెలల వేతనం వర్తించేలా చర్యలు తీసుకోవాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.




వజ్రాల నగలతో ఉడాయించిన కారు డ్రైవర్ నుంచి జప్తు చేసిన నగలను మీడియాకు చూపుతున్న పశ్చిమ మండల డిసిపి జోయల్ చిత్రంలో పశ్చిమ మండల అదనపు డిసిపి ఇక్బాల్ సిద్ధిఖీ

## ఎస్ఆర్‌నగర్ దోపిడీలో వీడిన మిస్టరీ

**నగలతో ఉడాయించిన కారు డ్రైవర్ అరెస్టు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** సంజీవరెడ్డి నగర్ పరిధిలో ఈ నెల 17వ తేదీన ఏడు కోట్ల రూపాయల విలువైన వజ్రాల నగలతో ఉడాయించిన కారు డ్రై వర్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. రాధికా డైమండ్స్ అనే నగల దుకాణంలో డ్రైవర్‌గా పనిచేస్తున్న వలిశెట్టి శ్రీనివాస్ పోసి (33) అక్కడ పనిలో కుదిరి కొంతకాల మే అయినా నగల దుకాణంలో వున్న నగలను చూసి దుర్బుద్ధికి లోనై వీటిని ఎలాగైనా కాజేసి జీవితంలో స్థిరపడాలని నిర్ణయించుకున్నాడు. కోట్ల రూపాయల విలువ చేసే బంగారు, వజ్రాల నగలను ఇతను తన కారులో రవాణా చేస్తుంటాడు. కారులో ఇతనితో పాటు దుకాణంలోని ఇంకొందరు ఉద్యోగులు కూడా వుంటారు. ఇందులో భాగంగా ఈ నెల 17వ తేదీన అక్షయ్ కుమార్, అభినవ్ అనే ఇద్దరు ఉద్యోగులు వెంటరాగా శ్రీనివాస్ కారును డ్రైవ్ చేశాడు. వీరంతా ఎస్ఆర్ నగర్‌కు వచ్చిన తరువాత ఒక నగల దుకాణం వద్ద కారును ఆపారు. మొదట అక్షయ్ కుమార్ కొన్ని నగలను నగల దుకాణం లోకి తీసుకువెళ్లి కారులో ఏడుకోట్ల రూపాయల వజ్రాల నగ లను జాగ్రత్తగా చూడాలని శ్రీనివాస్ కు సూచించాడు. అక్షయ్ కుమార్ లోపలికి వెళ్లిన సమయంలో అభినవ్ అనే మరో ఉద్యోగి కారులో నుంచి దిగి కొంత దూరంలో వున్నాడు. ఇదే అదనుగా శ్రీనివాస్ కారును వేగంగా స్టార్ట్ చేసి ఒక్క ఉదుటున వెళ్లిపోసాగాడు. ఇంతలో అభినవ్ దీనిని గమనించి కారును ఆపగా శ్రీనివాస్ అతన్ని క త్తితో బెదిరించి ఉడాయించాడు. దీని తరువాత అక్షయ్ కుమార్ ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్‌లో దీనిపై ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమో దు చేసుకుని విచారణ చేబట్టగా కారులో నగలతో సహా ఉడాయించిన శ్రీనివాస్ మొదట తన కారును బాలనగర్‌కు వెళ్లాడు. అనంతరం కారును అక్కడ వుంచి రోడ్డు, రైలు మార్గంలో తన సొంతవూరు అయిన ఎపిలోని కొవ్వూరుకు వెళ్లాడు. అక్కడి నుంచి తిరిగి శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు వచ్చాడు. శనివారం ఉదయం ఈ న గలను ఎస్ఆర్ నగర్‌లోనే తనకు తెలిసిన వ్యక్తులకు అమ్మేందుకు సిద్దపడగా దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు దాడిచేసి శ్రీనివాస్‌ను పట్టుకున్నారు. ఇతని వద్ద నుంచి ఏడు కోట్ల రూపాయల వజ్రాల నగలను జప్తు చేశారు. ఈ కేసుపై వేగంగా స్పందించిన పోలీసులను డిసిపి అభినందించారు. ఈ సమావేశంలో పశ్చిమ మండల అదనపు డిసిపి ఇక్బాల్ సిద్ధిఖీ, పంజాగుట్ట ఎసిపి మోహన్ కుమార్, ఎస్ఆర్ నగర్ ఇన్‌స్పెక్టర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుకు అధికారుల కొర్రీలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగును భారీగా పెంచాలనే లక్ష్యంతో తెలంగాణ సర్కార్ ముందుకు వెళుతుండగా, అధికారులు మాత్రం పలు కొర్రీలు పెడుతున్నారు. ఈ ఏడాది రాష్ట్రంలో పామాయిల్ సాగును 2 లక్షల ఎకరాలకు విస్తరించాలని ప్రభుత్వం నిర్దేశించింది. అందుకు అనుకూలమైన జిల్లాలను ఎంపిక చేసి రైతులను ప్రోత్సహించే దిశగా చర్యలు చేపట్టింది. పామాయిల్ సాగులో రాష్ట్రంలోనే కొత్తగూడెం జిల్లా మొదటి స్థానంలో ఉంది. కొత్తగూడెం జిల్లాలో దాదాపు 50 వేల ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 15 వేల ఎకరాల్లో పామాయిలో తోటలను రైతులు వేశారు. ఈ విస్తీర్ణాన్ని మరింత పెంచాలని ప్రభుత్వం లక్ష్యాలను నిర్ధారించింది. మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా రానున్న రోజుల్లో 25 లక్షల ఎకరాలకు పామాయిల్ సాగును విస్తరించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతోంది. అయితే పామాయిల్ సాగు విషయంలో అధికారులు అడుగడుగునా అడ్డుపడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా హక్కు పత్రాలు చేతిలో ఉన్నప్పటికీ ఆర్వోఎఫ్ఆర్ భూముల్లో సాగుకు ఆయిల్ పామ్ మొక్కలు ఇచ్చేది లేదంటూ ఆంక్షలు విధిస్తుండటంతో రైతులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఇక అటవీ హక్కుల చట్టం పరిధిలో హక్కు పత్రాలు ఉన్నా పామాయిల్ సాగుకు అధికారులు ఆసక్తి చూపడం లేదని అంటున్నారు. మరోపక్క పోడు భూముల్లో బోర్లు వేయవద్దని, వేసినా వాటికి విద్యుత్ కనెక్షన్లు ఇవ్వవద్దని అధికారులు అడ్డుతగులుతున్నారని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్టు

**200 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్న రాచకొండ పోలీసులు**




నకిలీ డాకుమెంట్లను చూపిస్తున్న సిపి చౌహాన్

**హైదరాబాద్ (నేరేడ్‌మెట్), ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఓ అంతరాష్ట్ర ముఠాను రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 200 కిలోల బంజాయిని స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు శనివారం రాచకొండ కమీషనర్ డిఎస్.చౌహన్ కమీషనరేట్ కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. ఒడిస్సా నుంచి నగరానికి వివిద పద్దతుల్లో గంజాయిని అక్రమంగా అక్రమంగా తీసుకొచ్చి అక్రమార్జనకు పాల్పడున్న అంతరాష్ట్ర ముఠాను అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురిని అరెస్టు చేశారు. ముంబాయికి చెందిన షేక్ మహ్మద్ ఇబానాన్, రిక్మద్దీన్ అబ్దుల్ రాజాక్ శేక్,అహ్మద్ మొహ్మద్ ఇషాక్‌లను అరెస్టు చేశారు. ఒడిస్సాకు చెందిన జల్లా ఆదిత్య ఒడిస్సా నుంచి గంజాయిని నగరానికి అక్రమంగా ట్రాన్స్‌పోర్టు చేస్తాడు. ఇతను పంపించిన గంజాయిని ముంబాయికి చెందిన నుస్రో తీసుకొని ఇతరులకు విక్రయిస్తుంటారు. కాగా ఈ కుసులో ముఖ్యమైన నుస్రో, జల్లా అదిత్యా పరారీలో ఉన్నారు. పోలీసులు గంజాయిని ట్రాన్స్‌పోర్టు చేస్తున్నారనే సమాచారంతో చౌటుప్పల్లో కాపుకాసి గంజాయితో వెళ్లుతున్న లోడ్ ట్రాలీని అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి రూ.60లక్షల విలువజేసే 200 కిలలోల గంజాయి, ఓ డ్రాగన్, కత్తి, ఇనుపరాడ్లు, 4మొబైల్ ఫోన్లను స్వాదీనం చేసుకున్నారు.

ఫేక్ డ్యాకుమెంట్లతో కోట్లాది విలేవ జేసే స్థలాలను కబ్జాలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు

బీబీనగర్, ఎస్ఓటీ మల్కాజిగిరి పోలీసులు సంయుక్తంగా ఫేక్ డాక్యూమెంట్లు తయారు చేసి స్థలాలను అమాయకులకు విక్రయిస్తున్న ఆరుగురి ముఠా సభ్యులను అరెస్టు చేశారు.వీరి వివరాలను రాచకొండ సీపీ డిఎస్ చౌహాన్ వివరాలను వెల్లడించారు. వీరి వద్ద నుంచి పోలీసులు రూ.7లక్షల నగదు, 9ఫేక్ సేల్ డీడ్లు, రెండు కార్లు,7 సెల్ ఫోన్లను స్వాదీనం చేసుకున్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఖాళీ స్థలాల్లో ఎవరు కబ్జాలో ఉండకుండా ఉన్న భూములను ఎంచుకుంటారు. పాత సేల్ డీడ్లను తయారు చేసి విలువైన బూములను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ కేసులో పాత నేరస్థులైన చేర్యాలకు చెందిన దొది దర్మారెడ్డి,దొంతి సత్తిరెడ్డి (50), యాదాద్రి రాఘవాపూరంకు చెందిన పాత నేరస్థుడైన దొంతి సత్తి రెడ్డి, ఉప్పర్ పల్లి సయ్యద్ నజీర్( మృతి చెందాడు),సనత్‌నగర్‌కు చెందిన ఎండి చౌకత్ అలి, బోరబండకు చెందిన చాకలి రాము, అమీర్‌పేట్‌కు చెందిన వల్లపు రాములు, గొరె రమేష్, రసూల్ పురకు చెందిన ఎండి.ఇబ్రాహిం,వాలి బాలక్రిష్ణ తధితరులు ఓ. ముఠాగా ఏర్పడి గత కొంతకాలంగా ఫెక్ డాక్యూమెంట్లను సృష్టించి భూములను విక్రయిస్థుంటారు. దీంతో బాదితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు 6గురిని అరెస్టు చేయగా మరో విద్దరైన బాలి బాలకృష్ణ, ఎండి ఇబ్రాహింలు పరారీలో ఉన్నారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని నిందితులను రిమాండ్‌కు తరలించారు.

## కరెన్సీనోట్లపై రాతలు, గీతలు ఉన్నా చెల్లుబాటు

**స్పష్టం చేసిన రిజర్వ్ బ్యాంక్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** కరెన్సీ నోట్లపై రాతలు, గీతలు ఉన్నా అవి చెల్లుబాటు అవుతాయని రిజర్వ్ బ్యాంక్ స్పష్టం చేసింది. అయితే నోట్లు త్వరగా పాడవకుండా ఉండేందుకు మాత్రం ఎలాంటి రాతలు రాయొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేసింది. కరెన్సీ నోట్లపై రాతలు, గీతలు ఉండకూడదని, డబ్బు నోట్లపై ఏమైనా రాసినా, పిచ్చిగీతలు ఉన్నా అవి చెల్లవని, అలాంటి నోట్లను ఎవరూ తీసుకోరని, దీనిపై ఇప్పటికే రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలు ఇచ్చిందని ప్రస్తుతం ఎక్కడ చూసినా పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీంతో అలజడి రేగడంతో గందరగోళం నెలకొంది. ఈ ప్రచారంపై ప్రెస్ బ్యూరో ఆఫ్ ఇండియా (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ స్పందించింది. అలాంటి ప్రకటనల్లో ఎటువంటి నిజం లేదని కొట్టిపారేసింది. గీతలు, రాతలు ఉన్న కరెన్సీ నోట్ల విషయమై రిజర్వ్ బ్యాంక్ ఎలాంటి మార్గదర్శకాలను ఇవ్వలేని తేల్చిచెప్పింది.

## భారీగా పడిపోయిన ఉల్లి ధరలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** తెలంగాణలో ఎప్పటికప్పుడు రేటు పెరుగుతూ సామాన్యులను ఏడిపించే ఉల్లి ధరలు ఈ సారి మాత్రం భారీగా తగ్గాయి. హైదరాబాద్ మార్కెట్లో అయితే ఉల్లి ధరలు దారుణంగా పడిపోయాయి. మొన్నటి వరకూ 100 రూపాయలకు 3 నుండి 4 కేజీల ఉల్లి అమ్మగా, ప్రస్తుతం 100 రూపాయలకు 8 కేజీల ఉల్లి ఇస్తున్నారు. హైదరాబాద్ మలక్‌పేట్ హోల్‌సేట్ మార్కెట్లో కిలో 10 రూపాయల నుండి 13 రూపాయల వరకూ అమ్ముతున్నారు. రెండు మూడు రోజుల క్రితం 20 రూపాయలకు కేజీ వరకూ విక్రయించామని, ప్రస్తుతం మార్కెట్‌కు భారీ ఎత్తున ఉల్లి రావడంతో వాటి ధరలు తగ్గుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. ఉల్లి ధరలు గత నెలలో సుమారు 19 శాతం తగ్గాయి. గత సంవత్సరంతో పోలిస్తే ధర సుమారు 32 శాతం తగ్గిందని మార్కెట్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ ఏడాది దేశంలనే ఉల్లి రికార్డు స్థాయిలో ఉత్పత్తి కావడం, మండీల్లో సరఫరా ఎక్కువ ఉండటంతో రైతులు కోరుకున్న ధర లభించడం లేదు. దేశ వ్యాప్తంగా దాదాపు 317 లక్షల టన్నులకు పైగా ఉల్లి దిగుబడి వచ్చినట్లు అంచనా. ఇది అంతకు ముందు సంవత్సరం కంటే దాదాపు 51 లక్షల టన్నులు అధికం.

## హెచ్‌సియు విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ విజయకేతనం

**ప్రెసిడెంట్‌గా ప్రజ్వల్.. జనరల్ సెక్రటరీగా కృపమరియ జార్జ్ విజయం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** ఆ హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ప్యానల్ విజయ కేతనం ఎగురవేసింది. అధ్యక్షులుగా ప్రజ్వల్.. జనరల్ సెక్రటరీగా కృప మరియ జార్జ్ ఎన్నికయ్యారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘ ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ, ఏఎస్ఏ, డీఎస్‌యు కలిసి ఫ్యానల్‌గా పోటీ చేయగా.. ఏబీవీపీ, ఓబీసీఎఫ్, ఎస్ఎల్‌వీడీ వేరొక ప్యాన్‌ల్‌గా పోటీ చేసింది. యూనివర్సిటీలో ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్, స్పోర్ట్స్ సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ, కల్చరల్ సెక్రటరీ, ఐసీసీ జీఎస్ సీఏఏహెచ్(ఇంటిగ్రేటెడ్), ఐసీసీ జీఎస్ సీఏఎస్‌హెచ్(రీసెర్చ్), ఐసీసీ జీఎస్ సీఏఎస్‌హెచ్(పీజీ) పదవులకు పోటీ జరిగింది.

## బిజెపిని గద్దె దించేందుకు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధం

- భావసారూప్య పార్టీలతో సమర్థవంతమైన కూటమి
- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే

**రాయ్‌పూర్. ఫిబ్రవరి 25:** ప్రజా వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని 2024 ఎన్నికల్లో గద్దె దించేందుకు భావసారూప్య పార్టీలతో సమర్థవంతమైన ప్రత్యామ్నాయాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే అన్నారు. అందుకు అవసరమైతే ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని ఆయన అన్నారు. కాంగ్రెస్ 85వ ప్లీనరీ రెండోరోజైన శనివారం ఆయన ప్రసంగించారు. ఈరోజున దేశంలో నెలకొన్న సంక్లిష్ట పరిస్థితుల్లో సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించగల ఏకైక పార్టీ కాంగ్రెసేనని ఆయన స్పష్టం చేశారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ సారథ్యంలోని కూటమి దేశానికి సమర్థవంతమైన సేవలు అందించిందని ఆయన గుర్తు చేశారు. ప్రజా వ్యతిరేక, అప్రజాస్వామిక బిజెపి ప్రభుత్వాన్ని ఓడించడమే ప్రధాన లక్ష్యంగా, దేశ ప్రజల సంక్షేమం కోసం పోరాడేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. రానున్న రాష్ట్రాల అసెంబ్లీల ఎన్నికల్లోనూ, 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని ఆయన పేర్కొన్నారు. తనకుతాను 'ప్రధాన సేవక్'గా చెప్పుకుంటున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ తన మిత్రుల ప్రయోజనాల కోసం పని చేస్తున్నారని ఖర్గే విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసేందుకు కుట్ర జరుగుతోందని ఖర్గే ఆరోపించారు. కాంగ్రెస్ ప్లీనరీని అడ్డుకునేందుకు పార్టీ కార్యకర్తల ఇళ్లపై దర్యాప్తు సంస్థలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దాడులు జరిపించిందని, పలువురు కార్యకర్తలను అరెస్ట్ చేయించిందని ఖర్గే గుర్తు చేశారు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్నవారిది పేదల వ్యతిరేక డిఎన్ఎ అని ఖర్గే అన్నారు. కేంద్రంలోని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం రావాలని ఖర్గే పిలుపునిచ్చారు. రాహుల్ నేతృత్వంలో జరిగిన భారత్ జోడో యాత్ర దేశానికి శుభోదయమని, ఈ యాత్రలో పెద్ద సంఖ్యలో జనం పాల్గొన్నారని, తమ హృదయాల్లో కాంగ్రెస్ స్థానం చెక్కు చెదరలేదని చాటి చెప్పారని ఖర్గే అన్నారు. యువతకు రాహుల్ స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ ప్లీనరీలో యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఆయన సోదరి ప్రియాంకాగాంధీ,చత్తీస్‌గఢ్ సిఎం భూపేశ్ బఘేల్, ఆ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు మోహన్ మార్కం, తదితర నేతలు పాల్గొన్నారు. ప్లీనరీ రెండోరోజు సమావేశంలో 15,000మంది ప్రతినిధులు పాల్గొన్నారు. మొదటిరోజు ప్లీనరీలో పార్టీ అత్యున్నత విభాగం సిడబ్ల్యూసికి ఎన్నికలు నిర్వహించరాదని కాంగ్రెస్ స్టీరింగ్ కమిటీ నిర్ణయించింది. సిడబ్ల్యూసి సభ్యులను నామినేట్ చేసే అధికారం పార్టీ అధ్యక్షుడు ఖర్గేకు అప్పగించాలని కమిటీ నిర్ణయించింది. ఆదివారం కూడా ప్లీనరీ సమావేశాలు జరగనున్నాయి.

## మొదలైన ఎన్నికల సందడి

≫ తెలుతున్నారు. నవంబర్,డిసెంబర్‌లలో సాధారణ అసెంబ్లీ ఎన్నికలు ఉండనున్నందున ఇప్పటి నుంచే ప్రజల్లో ఉంటున్నారు. నియోజకవర్గాల్లో బిజీగా ఉంటున్నారు. విపక్షాలైన బిజెపి,కాంగ్రెస్ పార్టీలు కూడా పాదయాత్రలు, కార్నర్ మీటింగ్‌ల పేరుతో రోజూ జనంలోనే ఉంటున్నారు. రాష్ట్రంలో ఏ మూలకు ఏ సంఘటన జరిగినా అక్కడి నుంచే స్పందిస్తున్నారు. బిఆర్ఎస్ సర్కార్ వైఫాల్యాలు ఇవేనంటూ జనంలోకి వెళ్లి చిట్టాలు చదువుతున్నారు. ఇదే సమయంలో విపక్షాల ప్రచారాలను తిప్పికొట్టేందుకు అధికార పక్ష నేతలు తీవ్రయత్నాలు చేస్తున్నారు. సాధారణ ఎన్నికలే లక్ష్యంగా పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు ప్రజల్లోకి వెళుతున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో ఇప్పటికే ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలతో పాటు ఈ ఎన్నికల్లో టికెట్ ఆశిస్తున్న ఇతర నేతలు కూడా ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పాదయాత్రలు,సైకిల్ యాత్రలు,ఇంటింటికి ఎమ్మెల్యే వంటి కార్యక్రమాలతో బిజీగా ఉంటున్నారు. ఎనిమిదేళ్ల పాలనలో బిఆర్ఎస్ సర్కార్ అందించిన పథకాల ద్వారా లబ్ధిపొందిన వారిని నేరుగా కలుస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. బిఆర్ఎస్‌కు ప్రత్యర్థి పార్టీలుగా భావిస్తున్న బిజెపి,కాంగ్రెస్‌లు వచ్చే ఎన్నికల్లో అభ్యర్థులెవరో తేల్చుకోలేకపోతున్న తరుణంలో అధికార పార్టీ నాయకులు ప్రజల్లోకి వెళ్తుండటంతో శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న కొన్ని నియోజకవర్గాల్లో అయితే మంత్రులే ప్రజల సమస్యలు పరిష్కరించడానికి సైకిల్ యాత్రలు,పాదయాత్రలు చేస్తామని,ప్రజలకు ఏమైనా సమస్యులుంటే అక్కడికక్కడే పరిష్కరిస్తామని ప్రకటిస్తుండటం ఎన్నికల వేడిని సూచిస్తోంది.

పార్టీకి 33 జిల్లాల్లో ఉన్న జిల్లా పార్టీ అధ్యక్షులు ఎన్నికలకు సమాయత్తమవుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకుగాను పార్టీ అధిష్ఠానం నుంచి స్పష్టమైన ఆదేశాలు వెళ్లినట్లు ఈ ఆదేశ్రాల అమలులో భాగంగానే జిల్లా స్థాయిలో పార్టీని గ్రౌండ్‌లో మరింత పటిష్టంగా మార్చేందుకు జిల్లా అధ్యక్షులు చర్యలు ప్రారంభించారు. కొన్ని జిల్లాల పార్టీ అధ్యక్షులు ఇప్పటికే జిల్లాలో ఉన్న నియోజకవర్గాల్లోని బూత్ స్థాయి నాయకులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికలకు సిద్ధం కావాలని, పార్టీ కార్యక్రమాలన్నీ పటిష్టంగా అమలు అవ్వాలని జిల్లా అధ్యక్షులు బూత్ స్థాయి నాయకులకు ఆదేశిస్తున్నారు. చాలా చోట్ల బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యేలు కావడంతో సొంత నియోజకవర్గంలో వ్యవహారాలను చక్కబెట్టుకుంటూనే జిల్లా పార్టీ బాధ్యతలను వారు మోస్తున్నారు. అదనంగా సమయం కేటాయిస్తున్నారు.

**కెసిఆర్,కెటిఆర్‌పర్యటనలతో క్యాడర్‌లో జోష్...**

బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జిల్లా యాత్రలు చేయడం కేడర్‌లో జోష్ పెంచింది. కెసిఆర్ జిల్లా పర్యటనలు తక్కువగా చేస్తున్నా, కెటిఆర్ మాత్రం రెండు,మూడు రోజులకు ఏదో ఒక జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనల్లో భాగంగా ఆయా జిల్లా నియోజకవర్గ స్థాయి పార్టీ నేతలకు ఆయన దిశానిర్దేశం చేస్తున్నారు. ఎన్నికల ఏడాదిలో గ్రూప్ గొడవలు పక్కన పెట్టేలా పార్టీని మరింత పటిష్ట పరచడానికి తీసుకోవాల్సిన చర్యలపై నాయకులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారు. అధికారిక కార్యక్రమాల అనంతరం నియోజకవర్గాల స్థాయిలో నిర్వహిస్తున్న బహిరంగ సభల్లో కెటిఆర్ చేస్తున్న ఉత్తేజ పూర్వక ప్రసంగాలో పార్టీ క్షేత్ర స్థాయి నాయకులు ఉత్సాహాన్ని నింపుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కెటిఆర్ విపక్షాలపై విరుచుకుపడుతున్న తీరు ఎన్నికల సభలను గుర్తు చేస్తోంది. త్వరలో కెటిఆర్ వరంగల్ పర్యటన కూడా చేయనున్నారు. దీని కోసం కడియం శ్రీహరి,రాజయ్య, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఏర్పాట్లలో బిజీగా ఉన్నారు.

## కెఎంసి ఎదుట గిరిజన సంఘాల ఆందోళన

**ప్రిన్సిపాల్, హెచ్ఒడి, సూపరింటెండెంట్‌పై చర్యలు తీసుకోవాలి**

**గిరిజన బిడ్డకు న్యాయం చేయాలి**



ధర్నా చేస్తున్న గిరిజన సంఘాల నాయకులు

**ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్:** పీజీ వైద్య విద్యార్థి ప్రీతికి న్యాయం చేయాలని పలు గిరిజన సంఘాలు కాకతీయ మెడికల్ కళాశాల ముందు ధర్నా చేపట్టారు. గత మూడు రోజుల క్రితం ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళన కరంగా ఉండటంతో పలు విద్యార్థి గిరిజన దళిత సంఘాలు నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయనతో పాటు నిర్లక్ష్యం వహించిన అనస్తషియా హెచ్‌వోడీ నాగార్జున్‌రెడ్డి, కేఎంసీ ప్రిన్సిపాల్ మోహన్‌దాస్, ఎంజీఎం సూపరిండెంట్ చంద్రశేఖర్‌లను వెంటనే విధుల నుండి తొలగించాలని వారు ధర్నా చేపట్టారు. గిరిజన విద్యార్థి సంఘాల ఐక్య వేదిక నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్థంభించింది. సంఘటన స్థలాన్ని చేరుకున్న పోలీసులు నాయకులను అదుపులోకి తీసుకున్నారు. గేటులోపలకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

**పోలీసుల భారీబందోబస్తు**

ముందస్తుగా గిరిజన సంఘాలు ధర్నాలు, రాస్తారోకోలు చేపడుతారనే సందర్భంగా పోలీసులు గట్టిబందోబస్తును ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సత్వరంగా ముందస్తు చర్యలతో పాటు ధర్నా కారులను అడ్డగించి శాంతిభద్రతలకు విఘాతం కలకుండా చర్యలు తీసుకున్నారు. ఆత్మహత్య యత్నానికి పాల్పడిన ప్రీతి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్య బృందం తెలిపారు. ప్రత్యేక వైద్యుల బృందంతో ఆమెకు చికిత్స అందిస్తున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి.

**ప్రీతి కుటుంబ సభ్యుల పరామర్శ**

నీమ్స్‌లో చికిత్స పొందుతుండగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, హ్యూమన్ రైట్స్ కమీషన్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.




# విశ్వవ్యాప్త సంచలనం

**మన తెలుగు సినిమా 'ఆర్‌ఆర్‌ఆర్'కు హాలీవుడ్ క్రిటిక్స్ ప్రతిష్టాత్మక అవార్డులు.. ఉత్తమ యాక్షన్, ఉత్తమ స్టంట్స్, ఉత్తమ సాంగ్, బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిల్మ్‌గా గౌరవం..**



మన టాలీవుడ్‌కు గర్వకారమైన చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్' ప్రపంచవ్యాప్తంగా సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే..ఈచిత్రం విజయవిహార యాత్ర ఇపుడు వరల్డ్‌వైడ్‌గా కొనసాగుతూనే ఉంది.. మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోలుగా దర్శక శిఖరం ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించారు. ఈచిత్రం ప్రమఖ హాలీవుడ్ క్రిటిక్స్ అవార్డుల్లో కూడ మురిసి మెరిసింది.. బెస్ట్ యాక్షన్ చిత్రంగా, బెస్ట్ స్టంట్స్, అలాగే బెస్ట్ సాంగ్ విభాగాల్లో అవార్డులు అందుకుంది.. ఇపుడు మరో ప్రెస్టీజియస్ అవార్డును యూనిట్ అందుకుంది.. బెస్ట్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ కేటగిరీలో మొదటిస్థానంలో నిలిచి తెలుగు చిత్రసీమ ఖ్యాతిని 'ఆర్‌ఆర్‌ఆర్' ప్రపంచంలోనే అందరగొట్టింది.. దీంతో యూనిట్ అనందం వ్యక్తంచేసింది.. అవార్డుల వేడుకలో చిత్ర దర్శకుడు రాజమౌళి, రామ్‌చరణ్ మాట్లాడుతూ, తమ నుంచి మంచి మంచి చిత్రాలు వస్తాయన్నారు. ఈ విజయంతో అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.




## నా బ్రదర్ ఎన్టీఆర్... చెర్రీ పోస్ట్



తాజాగా పాన్ వరల్డ్ స్థాయిలో మన తెలుగు చిత్రం 'ఆర్‌ఆర్ ఆర్' పేరు మార్మోగుతోంది.. శనివారం ఉదయం నుంచి ప్రముఖ హాలీవుడ్ అవార్డుల్లో మొత్తం నాలుగు కేటగిరీల్లో ఈ చిత్రం అవార్డులు గెలుచుకున్న సంగతి విదితమే.. అంతేకాదు మరో ప్రముఖ హాలీవుడ్ అవార్డ్స్ క్రిటిక్స్ చాయిస్ అవార్డుల్లో బెస్ట్ యాక్టర్ ఇన్ యాక్షన్ మూవీ విభాగంలో మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్‌ల పేర్లు కూడ ఆర్‌ఆర్‌ఆర్ నుంచి పలు హాలీవుడ్ స్టార్స్‌తో కలిసి కన్పిస్తున్నాయి. ఈ నామినేషన్‌కు సంబంధించి చరణ్ తాజాగా చేసిన పోస్ట్ ఆసక్తి గా మారింది. బ్రాడ్ పిట్, నికోలస్ కేజ్, తాం క్రూయిజ్ వంటి దిగ్గజ నటులతో నా బ్రదర్ ఎన్టీఆర్ పేరు , నా పేరు కలిపి చూడటం అనేది చాలా ఆనందంగా ఉంది..అంటూ పోస్ట్ చేశారాయన.. దీంతో ఈ హ్యాపీ మూమెంట్‌తోపాటు తన నుంచి ఈ పోస్ట్ రావటంతో అభిమానులు మరింత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రామ్‌చరణ్ పోస్ట్‌చేసిన కొద్దిక్షణాల్లోనే వైరల్ అయ్యింది.

## చరణ్ ఒక గ్లోబల్ స్టార్: ఆనంద్ మహీంద్ర



దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కించిన హిస్టారికల్ బ్లాక్‌బస్టర్ మూవీ ఆర్‌ఆర్‌ఆర్..తో ఇందులోనటించిన హీరోలు, సంగీత దర్శకుడు అంతా గ్లోబల్‌గా భారీ రీచ్‌ను సొంతం చేసుకున్నారు. తాజాగా రామ్‌చరణ్ పేరు అంతర్జాతీయ స్థాయిలో మూడు, నాలుగు రోజులుగా సెన్సేషన్ అవుతోంది.. దిగ్గజ ఇంటర్నేషనల్ మీడియాసంస్థల నుంచి పిలుపురావటం, పలు హాలీవుడ్ అవార్డుల వేడుకల్లో చరణ్‌ను ప్రెజెంటర్‌గా ఆహ్వానించటం తెలిసిందే.. దీంతో అభిమానులు గ్లోబల్ స్టార్‌గా పిలుస్తున్నారు. కాగా దేశ ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్ర రామ్‌చరణ్‌పై తాజాగా పెట్టిన పోస్ట్ వైలర్ అవుతోంది. ఆయన హాజరైన ఇంటర్వ్యూపై మాట్లాడుతూ, ' ఈ మనిషి ఒక గ్లోబల్ స్టార్ ఇది పీరియడ్' అంటూ సింగిల్‌లైన్‌లో భారీ హైని అయితే మెగాఫ్యాన్స్‌కు అందించారు. దీంతో ఈ పోస్ట్ మరింత క్రేజీగా మారింది.. చెర్రీ అభిమానులైతే దీన్ని బాగా ఎంజాయ్ చేస్తున్నారు.

## మిథున్ చక్రవర్తి తనయుడు హీరోగా 'నేనెక్కడున్నా'

బాలీవుడ్ సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి కుమారుడు మిమో చక్రవర్తి తెలుగు చిత్రసీమకు హీరోగా పరిచయం అవుతున్నారు. మాధవ్ కోదాడ దర్శకత్వంలో ఆయనకు తొలిచిత్రమిది.. ఇందులో ఎయిర్‌టెల్ ఫేమ్ సశాచెత్రి హీరోయిన్‌గా నటిస్తోంది..కెవిఆర్ సమర్పనసలో మారుతి






శ్యాం ప్రసాద్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు ఈచిత్రం టైటిల్‌ను వెల్లడించటంతోపాటు పోస్టర్, టీజర్‌ను విడుదల చేశారు. నేనెక్కడున్నా ..టైటిల్, టీజర్ విడుదల అనంతరం సురేష్‌బాబు మాట్లాడారు.. టీజర్ చాలా ఆసక్తికరంగాఉందన్నారు. కథ బాగుంటే కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాలకు, ఇలాంటి కొత్త ప్రయత్నాలుకు ప్రేక్షకుల ఆదరణ లభిస్తుంద న్నారు. సినిమా విజయం సాధించాలని కోరుకుం టున్నట్టు తెలిపారు. చిత్ర దర్శకుడు మాధవ్ కోదాడ మాట్లాడుతూ, జర్నలిజం, రాజకీయం నేపథ్యంలో వస్తున్న థ్రిల్లర్ మూవీ అన్నారు. ఊహించని మలుపులతో సినిమా ఉంటుందన్నారు. చిత్ర నిర్మాత మారుతి శ్యాంప్రసాద్‌రెడ్డి మాట్లా డుతూ, సినిమా చిత్రీకరణపూర్తయిందని, ప్రస్తు తం సెన్సార్ సన్నాహాల్లో ఉన్నామని త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు.

## 'మారుతినగర్ సుబ్రహ్మణ్యం'

కథలో ముందుండి, కథను ముందుకు నడిపించే నాయకుడిని కథానాయకుడు అంటారు. విలక్షణ నటుడు రావు రమేష్ తొలిసారి ఆయన నాయకుడిగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. ఆయన పోషించబోయేది రెగ్యులర్ హీరో రోల్ మాత్రం కాదు. కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమా చేయటానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మధ్యకాంలో ప్రేక్షకులుకంటెంట్ బేస్డ్ సినిమాలను ఆదరిసు






న్నారు. హిందీలో ఆయుష్మాన్ ఖురానా, రాజ్‌కుమార్ రావు, నవాజుద్దీన్ సిద్దిఖీ వంటి నటులు చేసే సినిమాల తరహాలో ఈసినిమా ఉండబోతోంది.. రావు రమేష్ టైటిల్ పాత్రలో పీబీఆర్ సినిమాస్ సంస్థ ప్రొడక్షన్ నెం.2గా రూపొందుతోంది.. ఈచిత్రానికి మారుతినగర్ సుబ్రహ్మణ్యం టైటిల్ పెట్టారు. పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ మూవీస్ పుష్ప, కేజీఎఫ్ , ధమాకా తర్వాత ఆయన ఫుల్ లెంగ్త్ రోల్ చేస్తున్న చిత్రమిది.. ఇందులో నటి ఇంద్రజ కీలకపాత్రలో నటిస్తున్నారు.లక్ష్మణ్ కార్య ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా అధికారికంగా మేకర్స్ ప్రకటించారు. దర్శకుడు లక్ష్మణ్ కార్య మాట్లాడుతూ, వినోదాత్మక కుటుంబ కథాచిత్రమన్నారు. రావు రమేష్‌గారు లీడ్‌రోల్ చేయటానికి అంగీకరించటం మా ఫస్ట్ సక్సెస్ అన్నారు. కథ నచ్చి ఆయన ఓకే చేశారన్నారు. నడి వయసులో ఉన్న మధ్యతరగతి నిరుద్యోగ జీవితంలో క్షణక్షణం జరిగే ట్విస్టులతో రెండు గంటల పాటు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుందన్నారు. ప్రస్తుతం ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, మార్చి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందన్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.

## సినిమా పూర్తయ్యే వరకూ తలస్నానం చేయలేదు: రితిక సింగ్

జాతీయ అవార్డు గ్రహీత, 'గురు' సినిమా పేమ్ రితిక సింగ్ ప్రధానపాత్రలో రూపందిన సర్వైవల్ క్రైమ్‌థ్రిల్లర్ డ్రామా 'ఇన్ కార్'.. ఇన్‌బాక్స్ పిక్చర్స్ బ్యానర్‌పై అంజుమ్ ఖురేషీ, సాజిద్ ఖురేషి నిర్మిస్తున్న ఈచిత్రానికి హర్షవర్దన్ దర్శకత్వం వహిస్తున్నారు. పాన్‌ఇండియా స్థాయిలో రూపొందిన ఈచిత్రంలో సందీప్ గోయత్, మనీష్ ఝుంజోలియా, జ్ఞాన్ ప్రకాష్ కీలకపాత్రల్లో నటిస్తుననఆనరు. యదార్ధ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈచిత్రం ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రాన్ని మార్చి 3న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా రితికసింగ్ మీడియాతో మాట్లాడారు. చాలా సీరియస్, కంప్లీట్ రాఫిల్మ్ అన్నారు. ఈసినిమా షూటింగ్ చాలా డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ అన్నారు. చాలా విషయాలు నేర్చుకున్నానని అన్నారు. ఈపాత్ర చేసే అవకాశం ఇచ్చిన దర్శకుడు




హర్షకు ధన్యవాదాలు అని తెలిపారు. చాలా భావోద్వేగానికి గురిచేసిన చిత్రమన్నారు. చివరి క్షణం వరకు పోరాడే పాత్ర చేశానని వివరించారు. కొన్ని సీన్లు చేస్తున్నపుడు టీం అంతా ఏడ్చేసిందన్నారు. అందరూ చూడా ల్సిన సినిమా అని అన్నారు. దాదాపు షూటింగ్ కార్‌లో చేశామని, ఈ కథకు కంటిన్యూటీ చాలా ముఖ్యవని, ఈసినిమా పూర్తయ్యే వరకూ తలస్నానం చేయలేదన్నారు. దర్శకుడు హర్షవర్ధన్ మాట్లాడుతూ, యదార్ధ సంఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమన్నారు. సమాజంలో కొందరు మహిళలు మానసికంగా, శారీరకంగా ఎలా హింసకు గురవుతున్నారో చూపించామన్నారు. రితిక సింగ్ అద్భుతంగా నటించారని, ఇది ఒక సవాల్‌తో కూడుకున్న పాత్ర అన్నారు. ఈసినిమా కోసం దాదాపు 32 రోజులపాటు ఆమె తలస్నానం చేయకుండా ఒకే డ్రెస్‌తో ఉన్నారని అన్నారు. చాలా అంకితభావంతో నటించారని అన్నారు. ఈసినిమాతో తప్పకుండా ఆమెకు మరో జాతీయ అవార్డు వస్తుందనే నమ్మకం ఉందన్నారు ఈచిత్రంలో రితిక సింగ్‌తోపాటు సందీప్ గోయర్, మనీష్ ఝుంజోలియా, జ్ఞాన్ ప్రకాష్ తదితరులు నటిస్తున్నారు.


## 'భీమదేవరపల్లి బ్రాంచి' టీజర్

ఎబి సినిమాస్ మరియు నిహాల్ ప్రొడక్షన్స్ పతాకంపై అంజి వల్గుమాన్, రాజవ్వ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ కీర్తి లత గౌడ్, అభిరామ్ , రూప శ్రీనివాస్, సాయిప్రసన్న నటీనటులుగా రమేష్ చెప్పాల దర్శకత్వంలో డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజానరేందర్ చెట్లపెల్లి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం భీమదేవరపల్లి బ్రాంచి.. ఇంతకుముందు ఎంతో మంది దర్శకులు, నిర్మాతలు



స్వయంగా రామ్‌గోపాల్‌వర్మ తన సినిమాలో నటించమని అడిగినా నో చెప్పిన ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్‌నాగేశ్వర్ , సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ , నేతలు అద్దంకి దయాకర్ ఈ చిత్రంలో నటిస్తుండటం విశేషం.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈచిత్రానికి సంబంధించిన టీజర్‌నుతాజాగా తెలంగాణ మంత్రి కెటిఆర్ చేతులమీదుగా ఆవిష్కరింపజేశారు. అనంతరం మంత్రి కెటిఆర్ మాట్లాడారు.. మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న ఈచిత్రం టీజర్‌ను చూసి చాలా ఇంప్రెస్ అయ్యానని అన్నారు. అలాగే మంచి మెసేజ్ ఉన్న సినిమా అని తెలుస్తోందన్నారు. పూర్తిసినిమాను తప్పకుండా చూస్తానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత డాక్టర్ బత్తిని కీర్తి లత గౌడ్ మాట్లాడుతూ, ఈచిత్రం ప్రేక్షకులకు ఎంతగానో రీచ్ అవుతుందన్నారు.

## 'దాస్ కా ధమ్కీ' షూటింగ్ కంప్లీట్



డైనమిక్ హీరోవిశ్వక్‌సేన్ తన తొలి పాన్‌ఇండియా చిత్రం 'దాస్ కా ధమ్కీ' అత్యంత భారీ బడ్జెట్‌తో అత్యున్నత నిర్మాణ విలువలతో రూపొందిస్తున్నారు. విశ్వక్ ఈచిత్రానికి కథానాయకుడు, దర్శకుడు, నిర్మాత కూడా.. ఈ చిత్రంలో విశ్వక్‌సేన్‌కు జోడీగా నివేదా పేతురాజ్ నటిస్తున్నారు. శనివారంతో ఈచిత్రం షూటింగ్ పూర్తిచేసుకుంది.. త్వరలో రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయనున్నామని మేకర్స్ తెలిపారు. ఇప్పటి వరకూ విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కు మంచిస్పందన వచ్చింది. పాటలు బ్లాక్‌బస్టర్స్‌గా నిలిచాయి.. ట్రైలర్ నేషనల్ వైడ్‌గా ట్రెండన అవుతోంది.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్‌సేన్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానున్నఈచిత్రంలో రావు రమేష్, హైపర్ ఆది, రోహిణి, పృధ్వీరాజ్ నటిస్తున్నారు.

## 'ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు' రిలీజ్ డేట్



ఫ్యామిలీ కథాచిత్రాలకు కేరాఫ్ గా నిలిచిన స్టార్ డైరెక్టర్ ఎస్వీ.కృష్ణారెడ్డి. తాజాగా తెరాకెక్కించిన చిత్రం 'ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు'.. కె. అచ్చిరెడ్డి సమర్పణలో అమ్మ క్రియేషన్స్ , ప్రఖ్యాత బ్యానర్ కల్పన చిత్ర పతాకంపై శ్రీమతి కోనేరు కల్పన నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, మీనా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. బిగ్‌బాస్ ఫేం సోహెల్, మృణాళిని హీరో, హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈసినిమా మార్చి 3న ప్రేక్షకుల ముందకు రాబోతోంది.. ఇతర పాత్ర ల్లో ఇండస్ట్రీలోని ప్రముఖ నటీనటులు కన్పించనున్నారు.. తన చిత్రాలకు కథ,స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం వహించే ఎస్వీకృష్ణారెడ్డి ఈచిత్రానికి మాటలు కూడ రాయటం విశేషం.. సునీల్, కృష్ణ భగవాన్, సన, ప్రవీణ్, సప్త గిరి, అజయ్‌ఘోష్, రాజా రవీంద్ర, సురేఖవాణి, పృధ్వీ,చలాకీ చంటి, సూర్య నటిస్తున్నారు.





# ఎండాకాలం వస్తోంది.. మొక్కలు జాగ్రత్త

చలిగాలులు కాస్త తగ్గాయో లేదో.. భానుడు తన ప్రతాపం చూపించేస్తున్నాడు. రాబోయే నెలల్లో మొక్కలు ఆరోగ్యంగా పెరగాలంటే ఇప్పుడే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

- సక్యులెంట్లూ, కాక్టస్, పద్దుతిరుగుడూ, ప్యాన్సీ, ఎడినియం వంటి మొక్కలు సూర్యుడిని ఎక్కువగా ప్రేమిస్తాయి. కాబట్టి ఎండ వల్ల వీటికి పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చు. అయినా సరే, నేరుగా తగిలే ఎండ నుంచి కాస్తయినా రక్షణ కావాలి. మిగిలినవాటిని పెద్ద చెట్ల నీడలోకి లేదా, కాంతి ఎక్కువగా వచ్చే నీడలోకి ఇప్పుడే మార్చుకోవాలి.
- కుండీలు మార్చడం, మట్టిని వదులు చేయడం వంటివన్నీ వేసవి రాకుండానే చేసుకోవాల్సిన పనులు. ఎరువులు, మందులూ వంటివి వేయడానికి కూడా ఇదే అనువైన సమయం. ఈ కాలంలో ప్రూనింగ్ చేయకపోవడమే మంచిది. ఒకవేళ ఆకులు వేడికి వాడిపోయి గోధుమ రంగులోకి మారుతుంటే.. చనిపోతున్న సూచన అనుకుని కత్తిరించేయొద్దు. చినుకులు పడే వరకూ వేచి చూడండి.
- ఒకవేళ మట్టి సారంగా లేదంటే.. పేడ, కుళ్లిన ఆకుల ఎరువూ వంటివి మట్టిలో కలిపి.. కొన్నాళ్లపాటు అంటే చినుకు పడే కాలం వరకూ అలానే వదిలేయండి. అప్పటికి కొత్త మొక్కలు నాటుకునేందుకు అనువుగా మారుతుంది. అయితే, మధ్యలో ఆ కుండీని నీళ్లతో తడపడం మాత్రం మానేయొద్దు.
- ఫెర్న్, పిటోనియా, మాన్‌స్టెరాస్, కలాథియా వంటి మొక్కలు వాతావరణంలోనూ, మట్టిలోనూ ఎక్కువగా తేమను కోరుకుంటాయి. అందుకే ప్లాంటర్ బేస్ ప్లేట్‌ని గులకరాళ్లతో నింపి నీళ్లుపోసి ఆపై కుండీని పెడితే సరి. లేదా.. మొక్క చుట్టూ పీచుని ఉంచి నీళ్లు పోస్తే సరి.. ఎక్కువ సమయం తేమగా ఉంటాయి.
- ఈ కాలంలో మొక్కలకు నీళ్లెన్ని పోసినా త్వరగా ఆవిరైపోతాయి. లేదా డ్రెయిన్ ద్వారా బయటకు వచ్చేస్తాయి. అందుకే ఒకేసారి కాకుండా తరచూ కొద్దికొద్దిగా నీళ్లు పోయండి. అప్పుడు మొక్కలు కావలసిన తడి అందిస్తాయి. ❑

# తొలి తెలుగు మహిళా శిల్పి..

ఎన్నో అరుదైన రంగాల్లోకి మహిళలు ఇప్పుడు అడుగుపెడు తున్నారు. కానీ దశాబ్దాల క్రితమే ఆ సాహసం చేశారు **దేవగుప్తపు దేవికారాణి ఉడయార్!** మగవారే ఎక్కువగా ఉండే శిల్పకళా రంగంలో అడుగుపెట్టి తొలి తెలుగు మహిళా శిల్పిగా నిలిచారు. అంతర్జాతీయ గుర్తింపుతోపాటు ఎన్నో పురస్కారాలూ అందుకున్నారు. 'శిల్ప కళ నాకు జీవనాధారం కాదు.. జీవన విధాన'మంటోన్న ఆవిడని గూర్చి తెలుసుకుందాం..

శిల్పి సమాధి స్థితిలోకి వెళితేగానీ శిల్పం తయారవదు. అంత ఏకాగ్రత కావాలి. దానిలో నా ప్రయాణం నాలుగు దశాబ్దాలుగా సాగుతోంది. నాన్నకు శిష్యురాలిగా మొదలుపెట్టి, సొంత గుర్తింపు తెచ్చుకునే స్థాయికి ఎదిగా. మాది పశ్చిమగోదావరి జిల్లాలోని నత్తారామేశ్వరం. 30 ఏళ్ల క్రితమే తాడేపల్లిగూడెంలో స్థిరపడ్డాం. నాన్న ఆచార్య శ్రీనాథరత్న శిల్పి ఉడయార్ విదేశాల్లోనూ ఖ్యాతి గడించారు. ఆయన్ని చూసే నాకూ ఆసక్తి కలిగింది. అయిదో తరగతిలో ఉన్నప్పుడు తనిఖీకి స్కూల్ ఇన్‌స్పెక్టర్ వచ్చారు. ఆయనకు బహుమతిగా ఇవ్వడానికని ప్రధానోపాధ్యాయులు నన్నో బొమ్మ గీయమన్నారు. పెన్సిల్‌తో రామానుజాచార్యుల చిత్రం గీస్తే.. అధికారి మెచ్చుకొని బహుమతిగా రూ.5 ఇచ్చారు. అప్పట్లో అది పెద్దమొత్తమే! ఆ ప్రోత్సాహం ఈ రంగంలో కొనసాగడానికి కారణమైంది. పదేళ్లలోపే వినాయకుడు, శివుడి విగ్రహాలు తయారు చేశా. నాకు 13 ఏళ్లకే వివాహమైంది. బాబు పుట్టాక నాన్న వద్ద శిష్యరికం చేస్తూనే ప్రైవేటుగా బ్యాచిలర్ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్ చదివా.

**ఎన్టీఆర్ మెచ్చుకున్నారు....**

ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ఉంచడానికి విగ్రహాల తయారీ అవకాశమొచ్చింది. అప్పుడు అన్నమాచార్య, మొల్ల విగ్రహాల తయారీలో నాన్నకు సహాయకురాలిగా ఉన్నా. వాటిని చూసి, ఎన్టీఆర్ ఎంతో మెచ్చుకున్నారు. నాన్న 60 ఏళ్లు వచ్చేవరకూ శిల్పాలు చేశారు. ఆయనకు సహాయకురాలిగా ఉంటూనే సొంతంగానూ తయారుచేశా. అమెరికా, యూకె, సింగపూర్ దేశాల్లోని దేవాలయాల్లో నేను చేసిన విగ్రహాలున్నాయి. మైఖేల్ జాక్సన్ శిల్పాన్ని తయారుచేసి నృత్యదర్శకుడు ప్రభుదేవా, కవి సి.నారాయణరెడ్డిల ద్వారా అమెరికా పంపా. ఢిల్లీ ఆంధ్రాభవన్‌లో ప్రతిష్ఠించిన 8 అడుగుల అంబేద్కర్ కాంస్య విగ్రహం తయారుచేయడం గొప్పగా భావిస్తా. ఫైబర్, బంగారం, వెండి, కాంస్యం, రాగి, పంచ లోహాలన్నింటితో దాదాపు 7వేల విగ్రహాలు చేశా. సముద్రాల రాఘవాచార్యులు, ఎన్టీ రామారావు, అక్కినేని నాగేశ్వరారావు, ప్రభాకరరెడ్డి, దగుబాటి రామానాయుడు, సల్మాన్‌ఖాన్, దాసరి నారాయణరావు, బాపు, డివిఎస్ రాజు, ఎస్వీ రంగారావు, ఘంటసాల, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతోపాటు వైఎస్ రాజశేఖర రెడ్డి, కోట్లవిజయభాస్కరరెడ్డి వంటి ఎందరో సినీ, రాజకీయ ప్రముఖుల కాంస్య విగ్రహాలు రూపొందించా. సినీనటి విజయనిర్మల బంగారు పాదాలను తయారు చేసిచ్చా.

**అవే వరించాయి....** పని చేసుకుంటూ వెళ్లడమే నా విధి. పురస్కారాలే వెతుక్కుంటూ వచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు ఎన్టీ రామారావు. నారా చంద్రబాబునాయుడు, వైఎస్ రాజశేఖరరెడ్డి, రోశయ్య, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి నుంచి పురస్కారాలు అందుకున్నా. ఎపి శిల్ప కళారత్న తదితరాలెన్నో వచ్చాయి. నా సంపాదనలో కొంత కళాసంఘాలు, వృద్ధాశ్రమాల నిర్మాణం, నిర్వహణకు అందిస్తున్నా. శిల్ప కళ మరుగున పడకూడదని ఆసక్తి ఉన్నవారికి నేర్పిస్తున్నా. కోల్‌కతా, మహారాష్ట్ర నుంచి 30 మందికిపైగా నా దగ్గర శిక్షణ తీసుకున్నారు. మనవాళ్లకీ నేర్పిస్తుంటా. నేర్చుకుంటూ నా వద్ద పనిచేస్తుంటారు. వాళ్లకి జీతాలూ ఇస్తా. నాకు వాస్తు, జ్యోతిషాల్లోనూ ప్రావీణ్యం ఉంది దేవత, మానవ మూర్తుల విగ్రహాలను చేసేప్పుడు నిష్ఠ తప్పక పాటిస్తా. రోజూ తలస్నానం. ఇంట్లో పూజతోపాటు ఒంటిపూట భోజనం చేస్తా. ఒకసారి తయారీ మొదలుపెడితే చుట్టూ ఏం జరుగుతోందో తెలియని సమాధి స్థితిలోకి వెళ్లిపోతా. తాతలు, నాన్న అంతా పేరు మోసిన శిల్పులే కాబట్టి, ఇబ్బందులేమీ ఎదుర్కోలేదు. అయిదో తరంగా మా బాబు శ్రీనివాస శిల్పి కూడా ఈ రంగంలోకి రావడం ఆనందంగా ఉంది. ❑





## చెలీ చిట్కా

గ్లాసు నీళ్లలో చెంచా మెంతులను నానబెట్టి మర్నాడు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. జీవక్రియ మెరుగ్గా ఉంటుంది. ❑



# తరచూ పారాసిటమాల్ వాడవద్దు

చాలా మంది వెన్నునొప్పికీ, నడుమునొప్పికి లాంటి నొప్పులకు పారాసిటమాల్ (అసిటమైనోఫెన్) తీసుకుంటూ ఉంటారు. హానిలేని మందుగా చాలామంది వైద్యులూ దీన్ని ఫస్ట్‌లైన్ ఆఫ్ ట్రీట్‌మెంట్‌గా ఇస్తూ ఉంటారు. నిజానికి తరచూ పారాసిటమాల్ వాడటం కూడా అంత మంచిది



కాదంటున్నారు. ఆస్ట్రేలియా అధ్యయనవేత్తలు. దాదాపు 1500 మంది వ్యక్తులపై నిర్వహించిన అధ్యయనంలో ఆ విషయం తేటతెల్లమైంది. నడుము వెన్నునొప్పితో బాధపడుతూ ఉన్న ఆ గ్రూపు లోని కొందరికి పాఆసిటమాల్ ఇచ్చారు. ఇంకొందరికి కూడా పారాసిటమాల్ మాత్రం ఇచ్చారు కానీ నిజానికి అందులో ఏ మందూ లేదు. అంటే అసిట మైనోఫెన్ మందు లేకుండా జాగ్రత్త తీసుకున్నారన్నమాట. పదిహేడు రోజుల తర్వాత పరీక్షించి చూడగా.. నిజానికి మందు తీసుకున్న వారిలోనూ, మందుతీసుకోకుండా కేవలం 'ప్లాసెబో' ఎఫెక్ట్‌తో ఉపశమనం పొందినవారిలోనూ పెద్దగా తేడా ఏదీ లేదని అధ్యయనవేత్తలు గుర్తించారు. అందుకే నడుము, వెన్ను నొప్పి వచ్చినప్పుడు పైపూత మందులు లేదా ఫిజియో వ్యాయామాలే మంచి వంటున్నారు నిపుణులు. ఈ అధ్యయన ఫలితాలు 'ల్యాన్సెట్' అనే జర్నల్‌లో ప్రచురిత మయ్యాయి. ❑

# చికెన్‌తో చిరుతిళ్లు !

ఆదివారం మెనూలో చికెన్ తప్పనిసరి.. ఈ సారి కూరకు బదులు.. చికెన్‌తో ఈ చిరుతిళ్లు చేసి చూడండి. మీ పిల్లల ముఖాలు వెలిగిపోకపోతే అడగండి.



## నగ్గెట్స్..

**కావలసినవి:** బోన్‌లెస్ చికెన్-పావుకిలో, వెల్లుల్లి పేస్ట్-చెంచా, మిరియాల పొడి-అరచెంచా, మైదా-కప్పు, కారం- చెంచాన్నర, బ్రెడ్‌క్రంబ్స్- కప్పున్నర, పెరుగు-అరకప్పు, అల్లంపేస్ట్- చెంచా, ఉప్పు- తగినంత, గుడ్లు- రెండు, మిక్స్‌హెర్బ్ పౌడర్-చెంచా, నూనె- వేయించడానికి తగినంత, గార్లిక్ పౌడర్- అరచెంచా.

**తయారీ :** ఒక గిన్నెలో పెరుగు తీసుకుని అందులో ఉప్పు, మిరియాలపొడి, అల్లం, వెల్లుల్లిపేస్ట్,చెంచా కారం వేసి బాగా కలిపి, శుభ్రం చేసిన చికెన్‌ని వేసి ఫ్రిజ్‌లో గంటన్నంపాటు ఉం చాలి. ఈలోపు మూడు వేర్వేరు పాత్రలు తీసుకుని ఒకదానిలో గిల కొ్ట్టిన గుడ్లసొన తీసు కోవాలి. మరొకదానిలో మైదా తీసుకుని దానిలో ఉప్పు, గార్లిక్ తీసుకుని కదానిలో గిలక్కొట్టిన గుడ్లసొన తీసుకోవాలి. మరొకదానిలో మైదా తీసుకుని దానిలో ఉప్పు, గార్లిక్ పౌడర్, అరచెంచా కారం, మిక్స్‌హెర్బ్ పౌడర్ వేసి కొద్ది నీళ్లతో కలిపిపెట్టుకోవాలి. మరొక గిన్నెలో బ్రెడ్ క్రంబ్స్ పొడి వేసుకోవాలి. చికెన్ ముక్కలని ముందుగా గిలక్కొట్టిన గుడ్డు సొనలో ముంచి తర్వాత మైదాలో ఆ తర్వాత బ్రెడ్‌పొడిలో దొర్లించాలి. వీటిని నూనెలో వేయించుకోవాలి. కరకరలాడే చికెన్ నగ్గెట్స్‌ని పిల్లలు ఇష్టంగా తింటారు.

## స్ప్రింగ్‌రోల్స్..



**కావాల్సినవి :** చిన్న ముక్కలుగా తరిగిన చికెన్- అర కప్పు, స్ప్రింగ్‌రోల్ ర్యాపర్లు-ఆరు, నూనె- తగినంత, సన్నగా తరిగిన అల్లం-చెంచా, వెల్లుల్లి పలుకులు-చెంచా, సన్నగా తరిగిన అల్లం-చెంచా, వెల్లుల్లి పలుకులు-చెంచా, సన్నగా తరిగిన క్యాబేజీ-పావుకప్పు, క్యారెట్ తురుము-పావుకప్పు, సోయాసాస్-చెంచా, ఉప్పు-రుచికి తగినంత మిరియాలపొడి-చెంచా, ఉల్లికాడలు-రెండు, వెనిగర్ చెంచా, చిల్లీఫ్లేక్స్-చెంచా, రోల్స్‌ని అతికించడానికి-కొద్దిగా కార్న్‌ఫ్లోర్ నీళ్లు కలిపినది.

**తయారీ :** నాన్‌స్టిక్ పాన్ తీసుకుని అందులో కొద్దిగా నూనెపోసి.. క్యారెట్, క్యాబేజీ తరుగు వేసి వేయించుకోవాలి. తర్వాత చికెన్ ముక్కలు, సోయాసాస్, ఉప్పు, మిరియాలపొడి, చిల్లీఫ్లేక్స్ కూడా వేసి బాగా వేయించుకోవాలి. చివరిగా ఉల్లిపొరక కూడా వేసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు స్ప్రింగ్‌రోల్ షీట్లు తీసుకుని వాటిల్లో వేయించిన మిక్చర్‌ని ఉంచి రోల్ మాదిరిగా చుట్టి కార్న్‌ఫ్లోర్ పేస్ట్‌తో అన్నివైపులా గట్టిగా అతికించుకోవాలి. ఇప్పుడు వాటిని నూనెలో వేయించుకుంటే స్ప్రింగ్‌రోల్స్ సిద్ధం.

## పకోడి ..



బోన్‌లెస్ చికెన్- అరకిలో, అల్లం తరుగు-చెంచా, పచ్చిమిర్చి- రెండు, జీలకర్ర పొడి- చెంచా, ధనియాలపొడి- చెంచా, కొత్తిమీర తరుగు - చెంచా, కారం-చెంచా, నూనె-వేయించడానికి సరిపడ, ఉప్పు తగినంత, శనగపిండి-100గ్రా. మొక్కజొన్నపిండి-చెంచా, వంట సోడా- పావుచెంచా, నీళ్లు-సరిపడ.

**తయారీ :** ఒకపాత్రలో తగిన పరిమాణంలో తరిగిన చికెన్ ముక్కలు, ఆల్లం తరుగు, పచ్చిమిర్చి, ముక్కలు, ఉప్పు, జీలకర్రపొడి, ధనియాలపొడి, కారం వేసి బాగా కలిపి అరగంట ఫ్రిజ్‌లో ఉంచాలి. ఆ తర్వాత దీనిపై తగినంత ఉప్పు, శనగపిండి, మొక్కజొన్నపిండి, వంటసోడా వేసి తగినన్ని నీళ్లు వేసి కలుపుకోవాలి. ఒక కడాయిలో తగినంత నూనె తీసుకుని పకోడీలా మాదిరిగా వేయించుకోవడమే.

## కబాబ్స్..

**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్-పావుకిలో, పెరుగు- మూడు చెంచాలు, నూనె-రెండు చెంచాలు, ఉప్పు-తగినంత, నిమ్మరసం-చెంచాన్నర అల్లంవెల్లుల్లి పేస్ట్-ఒకటిన్నర చెంచా, గరంమసాలా-చెంచా, కారం-చెంచా, ఉల్లిపాయ- ఒకటి, క్యాప్సికం-ఒకటి.

**తయారీ:** ఉల్లిపాయ, క్యాప్సికమ్‌ని పెద్ద ముక్కలుగా తరిగిపెట్టుకోవాలి. వీటితోపాటు ఒక పాత్రలో పైన చెప్పిన అన్నింటిని కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో కనీసం నాలుగు గంటలపాటైనా ఉంచాలి.



తర్వాత కబాబ్స్ న్క్యూయర్స్‌కి చికెన్, ఉల్లిపాయముక్కలు, క్యాప్సికం ముక్కల్ని ఒకదాని తర్వాత ఒకటి గుచ్చి గ్రిల్‌పై అన్ని వైపులా కాల్చు కోవాలి. ఇష్టమున్నవారు పైన బటర్ రాసుకుంటే బాగుంటుంది. సన్నసెగమీద పావుగంట పాటు కాలిస్తే ముక్క ఉడికి రుచిగా ఉంటుంది.


## మోమో ..

**కావాల్సినవి:** మైదా-400 గ్రా, నూనె-చెంచా, ఉల్లిపాయ-ఒకటి, అల్లం - చిన్నముక్క, నీళ్లు- తగినన్ని, అల్లంవెల్లుల్లి పేస్ట్-చెంచా, ఉడికించిన బోన్‌లెస్ చికెన్-300 గ్రా, పచ్చిమిర్చి-ఆరు, ఉప్పు-తగినంత, సోయాసాస్- రెండు చెంచాలు, మిరియాలపొడి- అరచెంచా, కారం - చెంచా.



**తయారీ :** బోన్‌లెస్ చికెన్‌ని కొద్దిగా ఉప్పు, మిరియాలపొడి, అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసుకుని ఉడికించి. చిన్నముక్కలుగా చేసుకోవాలి. అలాగే మైదాలో నూనె, ఉప్పు వేసుకుని చపాతీపిండిలా కలుపుకోవాలి. ఈ పిండిని మోమోల సైజ్‌ని బట్టి చిన్న చిన్న చపాతీల్లా చేసి పెట్టుకోవాలి. ఒక పాత్రలో ఉడికించిన చికెన్ తీసుకుని దీనిలో ఉల్లిపాయముక్కలు, అల్లం తరుగు, పచ్చిమర్చి తరుగు, కారం, తగినంత ఉప్పు, సోయాసాస్, మిగిలిన మిరియాలపొడి, అల్లంవెల్లుల్లిపేస్ట్ కూడా వేసి బాగా కలుపుకోవాలి. ఇప్పుడీ మిశ్రమాన్ని..చపాతీల్లా ఒత్తుకున్న వాటిల్లో కొద్దిగా ఉంచి అంచులని మూసేయాలి. వీటిని ఇడ్లీ పాత్రలో పెట్టి 20 నిమిషాలు ఉడికిస్తే వేడివేడి మోమోలు సిద్ధమవుతాయి. ❑

# మంచి మార్గంలో పయనించు..



"Enjoy every moment death is an unexpected" 'మరణం ఊహించనిది ప్రతి క్షణాన్ని ఆస్వాదించండి' మరోవిధంగా చెప్పాలంటే చావు ఎప్పుడొస్తుందో తెలియదు కాబట్టి జీవితాన్ని ఎంజాయ్ చేయండి. నిజమే 2020 సంవత్సరం నుంచి మరణం మనకు ఎప్పుడు ఎంత త్వరగా సంభవిస్తుందో తెలియదు. కరోనా మొదటి, రెండవ వేవ్‌లలో ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది మరణించారు. సంవత్సరం నుంచి రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం జరుగుతూనే వుంది. ఈరెండు దేశాల్లో సైనికులతో సహా, అనేక లు మరణించారు. ఇటీవల టర్కీ, సిరియా దేశాల్లో భూకంపంతో వేలాది మంది చనిపోయారు. ఇంకా ఆ దేశాల్లో భూకంపం భయం వెంటాడుతూనే వుంది. భారతదేశానికి కూడా భూకంపం ప్రమాదం పొంచివుందని వార్తలొస్తున్నాయి. రోగాలు, ప్రమాదాలు, ఆత్మహత్యలు, హత్యలు వెరసి ఎప్పుడూ ఊహించనివిధంగా ఇటీవల ప్రజలు మరణిస్తున్నారు.

'యెహోవాయందు భయభక్తులు కలిగియుం డుట జీవపు ఊట, అది మరణపాశములలో నుండి విడిపించును' (సామె 14:27), 'అపాయము రాగా భక్తిహీనుడు నశించును మరణకాలమందు నీతిమంతునికి ఆశ్రయము కలదు' (సామె 14:32). దేవుడిని నిజమైన విశ్వాసంతో వెంబడించేవారికి ఇదొక్కటే ఆదరణ, ఆశ్రయం, ధైర్యం, ఒక గొప్ప నిరీక్షణ. చావు ఎప్పుడొస్తుందో తెలియదని 'నా ప్రాణమా తినుము, తాగుము, సుఖించుము' అనేవిధంగా పాపంలో మునిగితేలిపోతున్న వారెందరో ఉన్నారు. మత్తుపదార్థాలు, దోపిడీ, మితిమీరిన లైంగిక వాంఛలతో నేడు పాపం విషసర్పంలా చిమ్ముతున్నది. హ్యాపీ, జాలీ, ఎంజాయ్ ముసుగులో ఏం చేస్తున్నారో తెలియని మత్తులో జోగుతున్నవారెందరో ఉన్నారు. అయితే దేవుడియందు భయభక్తులు గలవారు దేవుడి నీతిలో జీవించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈలోకం మాలిన్యం అంటకుండా, ఆకర్షించే చెడువ్యసనాల జోలికి వెళ్లకుండా తమనుతాము కాపాడుకుంటున్నారు. అయితే ఆధునిక టెక్నాలజీ సౌకర్యాలతో వయసుతో బేధం లేకుండా అనేకులు పాపంవైపు పరుగులు తీస్తున్నారు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. మనకు ఒక తీర్పు ఉందనే సంగతి మర్చిపోకూడదు. మనం ఏవిధంగా జీవించినా ఈలోకంలో ప్రశ్నించేవారు లేరు. కానీ చనిపోయిన తర్వాత వాటి ఫలాన్ని అనుభవించాలి. నిజదేవుడైన యేసుక్రీస్తును సొంతరక్షకుడిగా అంగీకరించి, ఆయనను వెంబడించేవారు నిత్యరాజ్యానికి చేరుకుంటారు. ఆయనే మార్గం, సత్యం, జీవం. యేసుక్రీస్తు నామంలో తప్ప మరొక నామంలో రక్షణ లేదు. కాబట్టి మనసులో దేవుడిని సొంత రక్షకుడిగా అంగీకరించి, ఇకనుంచైనా నీతిమంతులుగా జీవించేందుకు ఒక మంచి నిర్ణయం తీసుకుంటే నిత్యరాజ్యం మనకోసం ఎదురుచూస్తోంది.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# ఇంటి పనే వ్యాయామంగా..

ఇల్లాలిగా.. ఇంటిపనులు చేయడంతోనే తీరిక ఉండటం లేదు. ఇక వ్యాయామానికి సమయం ఎక్కడ కేటాయిస్తారు అంటారు చాలామంది మహిళలు. అలాంటప్పుడు ఇంటినే జిమ్‌గా మార్చేసెకోండి. అదెలాగంటారా..



- ఉదయం లేచిన వెంటనే పని మొదలు పెట్టేయొద్దు. శరీరం మొత్తం సాగేలా స్ట్రెచ్ చేయండి. కనీసం నాలుగైదు సార్లు ప్రశాంతంగా మేడమెట్లు ఎక్కిదిగండి. టెర్రస్‌పైనె, పెరట్లోనో ఉన్న మొక్కలకు నీళ్లుపట్టండి. కాస్త శరీరానికి శ్రమ అందుతుంది. ఆపై చక్కగా ఓ గ్రీన్‌టీ ఆస్వాదించి మీ రొటీన్‌లోకి వెళ్లిపోండి.
- రోజులో కనీసం నలభైఐదు నిమిషాలు కసరత్తులకు కేటాయించుకుంటే చాలు. ప్రతి పది నుంచి ఇరవై సెకన్ల సమయం విరామం తీసుకుంటూ ఒక్కో తరహా వ్యాయామానికి ఒక్కో ఇంటిపనిని ఎంచుకోండి. ఒత్తిడిని వదిలపెట్టి వీటిని పూర్తి చేయండి. వేగంగా నడవడం, నడుము వంచి పనిచేయడం వంటవన్నీ మేలు చేసేవే.
- కింద నున్న వస్తు వుని పైన పెట్టాలన్నా.. పైన ఉన్న వస్తువుని కిందకు దింపాలన్నా కూడా వేగంగా ఒకటికి రెండు సార్లు ఆ పని చేయండి. స్క్వాట్ చేసిన ఫలితం అందుతుంది. మునివేళ్లపై నిలబడి పైనున్న వస్తువుల్ని అందుకోవడానికి ప్రయత్నించండి. దీనివల్ల శరీరాన్ని బ్యాలెన్స్ చేసుకోగలరు. ఇలా చేయం ల్ల కాలి కండరాలతో పాటు పొట్ట కండరాలూ చురుగ్గా స్పందిస్తాయి. అదనంగా పేరుకున కొవ్వూ కరిగిపోతుంది. ❑

## రచనలకు ఆహ్వానం

మార్చినెల 8వ తేదీన 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సందర్భంగా మహిళల సమస్యలు, వాటి పరిష్కారాలు, మహిళలు సాధిస్తున్న విజయాలు, ప్రస్తుత మహిళల స్థితిగతులపై వ్యాసాలు రాసి పంపించగలరు. పేపర్‌కు ఒకసైడు మాత్రమే, నాలుగు పేజీలకు మించకుండా రాయగలరు. వీటిని 'చెలి'పేజీలో ప్రచురిస్తాం.

మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.
మెయిల్ : cheli@vaartha.com

# ఈ ఐదుగురు క్రికెటర్లే ఐపిఎల్ హీరోలు!

## బిసిసిఐ మాజీ బాస్ దాదా జోస్యం




**న్యూఢిల్లీ:** ప్రస్తుత ఐపిఎల్‌లోనే కాకుండా భవిష్యత్తు ఐపిఎల్‌లో కూడా ఐదుగురు ఆటగాళ్లు స్టార్లుగా ఉంటారని బిసిసిఐ మాజీ చీఫ్ గంగూలీ ప్రకటించాడు. టాటా ఐపిఎల్‌ను వీరు మరింత గొప్పగా మారుస్తారని దాదా చెప్పాడు. సూర్యకుమార్‌యాదవ్ తన లిస్టులో టాప్‌ప్లేస్‌లో ఉన్నాడన్నాడు. పృథ్వీషా చాలా ట్యాలెంట్ ఉన్న ప్లేర్ అని టి20 ఫార్మాట్‌లో అతడు అద్భుత ఆటగాడని అన్నాడు. అలాగే రిషబ్‌పంత్‌కూడా. ఇప్పుడే ప్రపంచం ఆతని కాళ్లదగ్గర ఉందని, అందుకే రిసబ్‌పంత్ నెంబర్‌టూ అని అన్నాడు.
అలాగే రుతురాజ్‌గైక్వాడ్‌పై ఒక లుక్కేసి ఉంచాలన్నాడు. ఈ ముగ్గురు బ్యాటర్లను అందరూ గమనించాలని దాదా చెప్పాడు. వీళ్లంతా కూడా తమ టాప్‌క్లాస్ ఆటతో పాపులర్ అయిన వాళ్లేనని చెప్పాడు. ఇప్పటివరకూ ఐపిఎల్‌లో 63 మ్యాచ్‌లు ఆడిన షా 12 అర్ధసెంచరీలతో 1588 పరుగులుచేసాడు. గత ఏడాది ఐపిఎల్‌లో పది మ్యాచ్‌ల్లో 283 పరుగులుచేసాడు. ఇక యాక్సిడెంట్‌కారణంగా ఐపిఎల్‌లో పంత్ ఆడటంలేదు. గత ఏడాది 14 మ్యాచ్‌ల్లో 340 పరుగులుచేసాడు.
తన కెరీర్‌లో మొత్తం 98 ఐపిఎల్‌మ్యాచ్‌ల్లో 2838 పరుగులుచేసాడు. గైక్వాడ్ అయితే గత సీజన్‌లో ఆరెంజ్‌క్యాప్‌కూడా సాధించాడు. కెరీర్‌లో 36 ఐపిఎల్‌మ్యాచ్‌లు ఆడిన అతడు 1207 పరుగులుచేసాడు. వీటిలో పది అర్ధశతకాలు ఒకసెంచరీ ఉంది. ఇక బౌలర్లపరంగా చూస్తే ఆరెంజ్ ఆర్మీ పేస్‌గుర్రం ఉమ్రాన్ మాలిక్‌కూడా సూపర్‌స్టార్ అవుతాడని గంగూలీ జోస్యంచెప్పాడు. ఆతడు కనుక ఫిట్ ఉంటే దుమ్ముదులుపుతాడన్నారు. భవిష్యత్తులో ఉమ్రాన్‌కచ్చితంగా బడా ప్లేయర్ అవుతాడని స్పష్టంచేసాడు. ఐపిఎల్‌లో నిలకడగా 150 కిలోమీటర్లపైగా వేగంతో బంతులువేస్తూ అందరి దృష్టిని ఉమ్రాన్ ఆకర్షించాడు. ఇక చివరిలో శుభ్‌మన్‌గిల్‌కూడా మంచి భవిష్యత్తు ఉన్న ఆటగాడేనన్నాడు.
గత ఏడాది గుజరాత్ టైటాన్స్ ఓపెనర్‌గా వచ్చిన గిల్ 16 మ్యాచ్‌ల్లో నాలుగు అర్ధసెంచరీలతో 483 పరుగులుచేసాడు. ఇక మొత్తం సూర్యతోపాటు పృథ్వీషా, రిషబ్‌పంత్, రుతురాజ్‌గైక్వాడ్, ఉమ్రాన్ మాలిక్, శుభ్‌మన్‌గిల్ ఈ ఐదుగురికి ఐపిఎల్‌లో మంచి భవిష్యత్తు ఉందని గంగూలీ జోస్యం చెప్పాడు.




## ఆరుపరుగుల తేడాతో ఇంగ్లీష్‌జట్టుపై సఫారీ మహిళల విక్టరీ

**కేప్‌టౌన్:** మహిళల టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా చరిత్రసృష్టించింది. సెమీఫైనల్‌లో ఇంగ్లండ్‌పై ఆరుపరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ నమోదుచేసింది. తొలిసారి టి20 ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. ముందుగా బ్యాటింగ్‌చేసి నాలుగు వికెట్లనష్టానికి 164 పరుగులుచేసిన దక్షిణాఫ్రికా ప్రత్యర్థిని ఎనిమిది వికెట్ల నష్టంతో 156 పరుగులకేపరిమితంచేసింది. చివరి ఓవర్‌లో ఇంగ్లండ్ విజయానికి 13 పరుగులు అవసరంకాగా దక్షిణాఫ్రికా బౌలర్ ఇస్మాయిల్ ఇంగ్లండ్‌కెప్టెన్ హీథర్‌నైట్‌ను బౌల్డ్‌చేయడంతో ఇంగ్లీష్‌జట్టు ఓటమి ఖాయమయింది. సరైన సమయాల్లో వికెట్లుతీసిన సఫారీ బౌలర్లు జట్టుకు విజయం తెచ్చారు. భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లండ్‌కు ఓపెనర్లు డానియెల్లీ వ్యాట్ 30 బంతుల్లో 34, సోఫియా డంక్లీ 16 బంతుల్లో 28 పరుగులతోబోణీచేసారు. వీరిద్దరూ తొలి వికెట్‌కు 5.1 ఓవర్లలోనే 53 పరుగులు జోడించారు. ఓపెనర్లు దూకుడుగా ఆడుతున్న దశలో ఆరో ఓవర్ బౌలింగ్‌చేసిన షబ్నిమ్ ఇస్మాయిల్ ఇంగ్లండ్‌ను దెబ్బతీసింది. మూడు బంతుల వ్యవధిలో సోఫియా ఆలీస్ క్యాప్సీని పెవిలియన్‌కు చేర్చింది. ఈదశలో వ్యాట్, నాట్‌సివెర్‌బ్రంట్ 34 బంతుల్లో 40 పరుగులుచేసింది. మంచి దూకుడు చూపించారు. వ్యాట్ ఔట్ అయ్యాక బ్రంట్ సఫారీ బౌలర్లపై ఎదురుదాడిచేసింది. ఇంగ్లీష్‌జట్టుకు 30 బంతుల్లో 48 పరుగులు అవసరమైన దశలో ఇస్మాయిల్‌బౌలింగ్‌లోమూడుఫోర్లుబాదినబ్రంట్ 14 పరుగులు రాబట్టింది. ఇంగ్లండ్ గెలుపుసమీకరణం 24 బంతుల్లో 34పరుగులుగా మారింది కానీ 16.2 వోవర్‌లోబ్రంట్‌ను డిక్లెర్క్ ఔట్‌చేయడంతో మ్యాచ్‌మలుపు తిరిగింది. తర్వాత ఓవర్‌లో అయబొంగా ఖాకా మూడువికెట్లుతీసి ఇంగ్లండ్‌ను ఒత్తిడిలోకి నెట్టింది. చివరి ఓవర్‌లో హీథర్‌నైట్ బౌల్డ్‌కిఆవడంతో ఇంగ్లండ్ విజయానికి ఏడుపరుగులదూరంలో నిలిచింది. అంతకుముందు టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ దక్షిణాఫ్రికాకు ఓపెనర్లు వోల్వార్ట్ 44 బంతుల్లో 53, తజిమ్‌బ్రిట్స్ 55 బంతుల్లో 68 అదిరిపోయే ఆరంభం ఇచ్చారు. ఇద్దరూ తొలివికెట్‌కు 13.4 ఓవర్లలో 96 పరుగులుచేసారు. నాలుగుపరుగుల వ్యవధిలోనే మూడు వికెట్లు కోల్పోయినప్పటికీ మరిజన్నేకప్ 13 బంతుల్లో 27 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచింది. సఫారీజట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్లనష్టానికి 164 పరుగులుచేసింది. దక్షిణాఫ్రికా జట్టు స్వదేశంలో అభిమానులమధ్య ఆదివారం ఆస్ట్రేలియాతో ఫైనల్ ఆడుతుంది.

## తండ్రికోచ్‌గా ఉన్న జట్టును వణికించిన తనయుడు ఆజమ్‌ఖాన్

**కరాచి:** పాకిస్థాన్ సూపర్2023లో ఇస్లామాబాద్‌యునైటెడ్ జట్టు బ్యాటర్ ఆజమ్‌ఖాన్ అదరగొట్టాడు. క్వెట్టా గ్లేడియేటర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో తొమ్మిదిఫోర్లు ఎనిమిది సిక్సులు బాదిన ఆజమ్‌ఖాన్ 42 బంతుల్లోనే 97 పరుగులుచేసాడు. దీనితోముందు బ్యాటింగ్‌చేసిన ఇస్లామాబాద్‌జట్టు 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 220 పరుగులుచేసింది. భారీ కాయుడైన ఆజమ్‌ఖాన్ ఊచకోత కోసిన క్వెట్టాగ్లేడియేటర్స్‌కు తండ్రి మోయిన్‌ఖాన్‌కోచ్‌గా ఉన్నాడు. ఐదోస్థానంలో బ్యాటింగ్‌కువెళ్లిన ఆజమ్‌ఖాన్ ఇన్నింగ్స్ చివరి బంతికి ఔట్ అయ్యాడు. భారీ లక్ష్యంతో



బరిలోకి దిగిన క్వెట్టా గ్లేడియేటర్స్ 26 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది. ఈ దశలో మహ్మద్ హాఫీజ్ 26 బంతుల్లో 48 పరుగులుచేసాడు. కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ 41 పరుగులుచేసి క్వెట్టాను ఆదుకున్నారు. ఇద్దరూ నాలుగో వికెట్‌కు 69 పరుగులుజోడించారు. ఇన్నింగ్స్ పదకొండో ఓవర్‌లో హాఫీజ్‌ను ఔట్‌చేసిన ఆఫ్ఘన్‌పేసర్ ఫజల్‌హక్ ఈ జోడీని విడదీశాడు. 26 బంతుల్లో 41పరుగులుచేసిన కెప్టెన్ సర్ఫరాజ్ షాబాద్ బౌలింగ్‌లో పెవిలియన్‌చేరాడు. ఓ ఎండ్‌లో వికెట్లుపడుతున్నా ఇఫ్తికర్ అహ్మద్ 27 బంతుల్లో 39 పరుగులుచేసి మరో ఎండ్‌లో వేగంగా ఆడాడు. 19వ ఓవర్‌లో ఇఫ్తికర్‌నసీమ్‌షాను హసన్ ఆలీ ఔట్‌చేసాడు. 19.1 ఓవర్లలో క్వెట్టాజట్టు 157 పరుగులకు ఆలౌట్ అయింది. మాజీ క్రికెటర్‌మోయిన్‌ఖాన్‌కుమారుడైన 24 ఏళ్ల ఆజమ్‌ఖాన్ ఇస్లామాబాద్‌యునైటెడ్‌తోపాటు సింధ్‌జట్టు తరపున క్రికెట్ ఆడుతున్నాడు. 2018లో ఆతడు లిస్ట్‌ఏ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. 2021 జులైలో ఇంగ్లండ్‌తోజరిగిన టి20 ద్వారా పాక్‌జట్టులోకిఎంట్రీ ఇచ్చాడు. అదేనెలలో వెస్టిండీస్‌తో టి20 మ్యాచ్ తర్వాత మళ్లీ ఆతడికి పాక్‌తరపున ఆడే అవకాశం రాలేదు.

## ఎన్నో విక్టరీలు తెచ్చినా ఫెయిల్యూర్ కెప్టెన్ అనే అన్నారు!: కోహ్లీ భావోద్వేగం

**బెంగళూరు:** టీమిండియా కెప్టెన్‌గా జట్టుకు ఎన్నో విజయాలు అందించినా ఇప్పటికీ కోహ్లీని ఫెయిల్యూర్‌కెప్టెన్ అనే పేర్కొంటుండటం ఫ్యాన్స్‌కు ఆగ్రహం రప్పిస్తోంది. ఐసిసి టైటిల్ సాధించడంలో విఫలం అయినంతమాత్రాన ఫెయిలయినట్లు కాదని ట్రోల్స్‌చేస్తున్నారు. కోహ్లీ సారథ్యంలో2017 ఛాంపియన్స్‌ట్రోఫీ ఫైనల్‌లో పాకిస్థాన్‌చేతిలో ఓటమి పాలయిన భారత్ తర్వాత 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్, ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ 2021 ఫైనల్‌లో న్యూజిలాండ్‌చేతిలో ఓటమి పాలయింది.టి20 ప్రపంచకప్ 2021లో లీగ్‌దశలోనే టీమిండియా వెనక్కివచ్చేసింది. తర్వాత కెప్టెన్సీబాధ్యతలనుంచి విరాట్ తప్పుకున్నాడు. ఐసిసి టైటిల్‌ను సాధించనందుకు ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నట్లు తాజా ఇంటర్వ్యూలో కూడా కోహ్లీచెప్పాడు. ఐసిసి టోర్నీల్లో భారత జట్టును నాకౌట్ దశకు చేర్చినా తనను ఓఫెయిల్యూర్‌కెప్టెన్‌గానే చూసారని కోహ్లీ ఆవేదన వ్యక్తంచేసాడు. ఆర్సీబి జట్టులో పోడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ప్రతికెప్టెన్ తన జట్టుకు ఐసిసి టైటిల్‌ను అందించేందుకు అన్నివిధాలా యత్నిస్తాడని అలాగేనేను 2017ఛాంపియన్స్‌ట్రోఫీ ఫైనల్, 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్ ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లోభారత జట్టుకు సారథ్యం వహించానని, జట్టుకు టైటిల్‌ను అందించడానికి నూరుశాతం కృషిచేసినట్లు చెప్పాడు. అయినా ఫెయిల్యూర్‌కెప్టెన్ అని వచ్చిన వ్యాఖ్యలు విమర్శలను తాను లెక్కచేయలేదన్నాడు. కొంతమంది క్రికెటర్లు ఇప్పటికీ కనీసం ప్రపంచకప్ గెలిచిన జట్టులోకూడా లేరు. వారిపరిస్థితి ఎలాఉంటుందో అర్థంచేసుకోండని విరాట్‌అన్నాడు. ఇకమార్చి ఇండోర్‌వేదికగా ఆస్ట్రేలియాతోజరగుతున్న మూడోటెస్టుకు కోహ్లీసిద్ధం అవుతున్నాడు.



## కోహ్లీ కంటే బాబర్ బెటర్!

### డేవిడ్ మిల్లర్ వ్యాఖ్యలపై నెటిజన్ల ఫైర్

**న్యూఢిల్లీ:** ప్రస్తుత ప్రపంచ క్రికెట్‌లో టీమిండియా మాజీ సారథి విరాట్‌కోహ్లీ, పాకిస్థాన్ కెప్టెన్ బాబర్‌ఆజమ్‌లు అత్యుత్తమ క్రికెటర్లు అనడంలో ఎలాంటి సందేహంలేదు. ఎవరికి వారే సాటి అని చెప్పాలి. కొంతమంది మాత్రం కోహ్లీ కంటే బాబర్ మంచి ఆటగాడని, మరికొంతమంది కోహ్లీతో బాబర్‌కు పోలికా అంటూ తమతమ అభిప్రాయాలను చెపుతున్నారు. తాజాగా దక్షిణాఫ్రికా స్టార్‌బ్యాటర్ డేవిడ్ మిల్లర్ కోహ్లీ బాబర్లపై మాట్లాడుతూ బాబర్ కోహ్లీకంటే బెటర్ అని సమాధానం ఇచ్చాడు. బాబర్ ఆజమ్ కవర్‌డ్రైవ్‌షాట్స్ అంటే తనకు చాలా ఇష్టమని మిల్లర్‌చెప్పుకొచ్చాడు. ఇక కోహ్లీ బెటర్ కాదంటూ మిల్లర్‌చేసిన వ్యాఖ్యలపై ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. సోషల్‌మీడియాలో మిల్లర్‌ను దారుణంగాట్రోల్ చేస్తున్నారు. పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో ఆడుతున్నంత మాత్రాన బాబర్‌కు సపోర్టు చేస్తావా అంటూ విమర్శలు కురిపించారు. కాగా మిల్లర్‌ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్‌లీగ్‌ముల్తాన్‌సుల్తాన్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

## కళతప్పిన బులియన్ మార్కెట్

**ముంబై, ఫిబ్రవరి 25:** బంగారం ధరలు నెల రోజుల కనిష్టానికి చేరుకున్నాయి. అయితే బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఇదే సరైన సమయమని నిపుణులు సూచిస్తున్నారు. మళ్లీ బంగారం ధరలు పెరిగే అవకాశం లేకపోలేదని చెబుతున్నారు. శనివారం బంగారం ధర రూ.100 తగ్గి హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,700లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.56,510గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,950గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,610గా ఉంది. ఇక బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.51,850గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.56,560గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.51,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 56,510గా ఉంది. విశాఖపట్నంలో 10 గ్రాములు 22 క్యారెట్ల ధర రూ.51,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాముల ధర రూ.56,510గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,700గా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.56,510గా ఉంది. ఇక దేశంలోనే అత్యధికంగా బంగారం ధరలు ఉండే తమిళనాడు రాష్ట్రం లో చెన్నై, మధురై, కోయం బత్తూర్‌లలో బంగారం ధరలు శనివారం 10 గ్రాములు 22 క్యారెట్ల ధర రూ.52,350గా ఉండగా, 10 గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర రూ.57,150గా ఉంది. మొత్తంగా చూస్తే ప్రస్తుతం బంగారం ధరలు కిందికి చూస్తున్న పరిస్థితి పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి.



## నెల రోజుల్లో అదానీ టర్నోవర్ రూ.12లక్షల కోట్లు పతనం

**ముంబై, ఫిబ్రవరి 25:** భారతీయ స్టాక్ మార్కెట్‌కు ఎంతో ఘన చరిత్ర ఉంది. ఎన్నో కుంభకోణాలు, సంక్షోభాలను ఎదుర్కొని నిలిచింది. నెల రోజులుగా మార్కెట్లను తీవ్ర నష్టాల్లోకి తీసుకువెళ్తోంది. అంతేకాకుండా అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రతిష్టకు భంగం కలిగిస్తోంది. అమెరికా రీసెర్చ్ సంస్థ హిండెన్‌బెర్గ్ అదానీ గ్రూపు కంపెనీల్లో స్టాక్ మ్యానిప్లేషన్ జరుగుతోందంటూ చేసిన ఆరోపణల ఫలితమే ఇదంతా. ఇది జరిగి నెలరోజులు గడుస్తున్నా ఈ వ్యవహారం ఇంకా సెగలు పుట్టిస్తూనేఉంది. జనవరి 24, 2023న అదానీ గ్రూప్ కంపెనీలపై అమెరికా సంస్థ హిండెన్‌బెర్గ్ సంచలన ఆరోపణలు చేసింది. ఇది జరిగి నెల కాగా, ఇప్పటి వరకు ఆ కంపెనీలు రూ.12 లక్షల కోట్ల మార్కెట్ విలువను కోల్పోయాయి. హిండెన్‌బెర్గ్ నివేదిక వెలువడే నాటికి గ్రూపు కంపెనీల మొత్తం విలువ రూ.19 లక్షల కోట్లుగా ఉంది. రిలయన్స్, టాటా గ్రూపు సంస్థల కంటే అధిక మార్కెట్ క్యాప్‌తో అదానీ సంస్థలు అప్పటి వరకు దూసుకెళ్లాయి. హిండెన్‌బెర్గ్ విడుదల చేసిన నివేదిక ఒక్కసారిగా అదానీ గ్రూపును షేక్ చేసింది. ఊహించని ఘటనతో డీప్ ఫాల్ మొదలై ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. నెల రోజులు గడచినా నష్టాలకు బ్రేకులు పడడం లేదు. దానికి తోడు ప్రజలతో పాటు పార్లమెంటులో విపక్షాలు కూడా దుమ్మెత్తి పోస్తు న్నాయి. జార్జి సోరోస్ వంటి విదేశీ పెట్టుబడిదారులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అంతర్జాతీయ విపణిలో భారత మార్కెట్ల స్థాయి పడిపోతోంది. గడచిన నెలలో భారీ నష్టాలను అదానీ గ్రూపు చవిచూసింది. వివిధ కంపెనీలు సంవత్సర కనిష్టస్థాయికి చేరాయి. మోజారిటీ సంస్థలు బ్యాక్-టు-బ్యాక్ లోయర్ సర్క్యూట్‌లను టచ్ చేస్తున్నాయి.




## ఫ్రెషర్స్, సిఇఒల జీతాల్లో భారీ వ్యత్యాసం..



**ముంబై, ఫిబ్రవరి 25:** దేశీయ ఐటి రంగం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఎన్నడూ లేని విధంగా భారీ లాభాలను ఆర్జిస్తోంది. గతంతో పోలిస్తే సంపాదన ఎన్నో రెట్లు పెరిగింది. విదేశాల నుంచి భారీ ఎత్తున ఒప్పందాలు సాధిస్తోంది. అందుకు తగిన విధంగా నిరుద్యోగులకు కొలువులు కల్పిస్తోంది. ఓ ప్రముఖ వెబ్‌సైట్ విశ్లేషణ ప్రకారం, దేశంలోని అతిపెద్ద ఐటి కంపెనీల సిఇఒల జీతాలు ఊహించిన స్థాయిలో పెరిగాయి. కానీ అదే సమయంలో ఫ్రెషర్ల జీతాల్లో అంతగా వృద్ధి కనిపించడం లేదు. 2012లో ఆ సిఇఒల సగటు వార్షిక వేతనం రూ.3.37 కోట్లు కాగా, అది 2022 నాటికి 835 శాతం పెరిగి రూ.31.5 కోట్లకు చేరుకుంది. కానీ ఫ్రెషర్ల వేతనాలు మాత్రం గత పదేళ్ల కాలంలో కేవలం 45శాతం వృద్ధితో రూ.2.45 లక్షల నుంచి రూ.3.5 లక్షలకు మాత్రమే పెరిగాయి. కాస్ట్ ఆఫ్ లివింగ్, ద్రవ్యోల్బణం ప్రభావం ఫ్రెషర్లపై ఏ మాత్రం ఉండదని టెస్ట్ బుక్ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఈ విషయంపై వ్యంగంగా స్పందించారు. మే 26 'ఐటి బెల్ వెదర్ ఇన్ఫోసిస్' వార్షిక నివేదిక విడుదల అయింది. 2027 వరకు పదవిలో కొనసాగనున్న సిఇఒ సలీం ఫరెక్ రూ.79.75 కోట్లు పరిహారం పొందుతున్నట్లు అందులో వెల్లడించింది. ఆయన జీతం గతంతో పోలిస్తే 88 శాతం పెరిగినట్లు పేర్కొంది. ఈ ఘటనతో అగ్రశ్రేణి కంపెనీ సిఇఒల వేతనాలపై మార్కెట్లో చర్చ మొదలైంది. ఆయా కంపెనీల సిఇఒలు, ఫ్రెషర్ల జీతాలను పోల్చి చూడగా, ఇన్ఫోసిస్ 1973, విప్రో 2111, హెచ్‌సిఎల్ 1020, ఎల్‌అండ్‌టి ఇన్ఫోటెక్ 676, టెక్ మహీంద్రా 644, టిసిఎస్ 619 నిష్పత్తి చొప్పున వేతనాల్లో వ్యత్యాసం ఉన్నట్లు టీంలీజ్ డిజిటల్ అనే సంస్థ వెల్లడించింది.

## పాన్, ఆధార్ లింక్‌కి మార్చి 31 తుది గడువు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** దేశంలో ముఖ్యమైన పత్రాల్లో ఒకటైన డాక్యుమెంట్ ఆధార్ కార్డు. ఇక ఆదాయపు పన్నుకు సంబంధించి, అలాగే బ్యాంకు లావాదేవీల్లో ముఖ్యమైన పత్రాల్లో పాన్‌కార్డు. ఆధార్ కార్డు, పాన్ కార్డు విషయంలో నిబంధనలు మరింత కఠినతరం అవుతున్నాఇయ. ఆధార్-పాన్ లింక్ చేయడం తప్పనిసరి అని కేంద్రం పదే పదే చెబుతున్న విషయం విదితమే. ఇప్పటికే ఈ రెండింటిని అనుసంధానం చేసేందుకు గడువు కూడా విధిస్తూ పొడిగిస్తూ వస్తున్నారు. పాన్-ఆధార్ లింక్ చేయకపోతే వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుంది. మీ బ్యాంకు ఖాతా స్థంభించిపోతుంది. మార్చి 31లోగా మీ పాన్‌కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయకపోతే పాన్ చెల్లుబాటు కాదు. దీంతో లావాదేవీలు చేయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. మీ పాన్ కార్డు యాక్టివ్‌గా ఉండాలంటే ముందుగా ఆధార్‌తో లింక్ చేసి ఉండాలి. పాన్ అనుసంధానం ఈ గడువు మార్చి 31, 2023 వరకు పొడిగించిన విషయం విదితమే. కానీ గడువు పెంచినా, ఏప్రిల్ 1, 2022 నుంచి మీరు మీ పాన్‌ని ఆధార్‌తో లింక్‌చేస్తే పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ మార్చి 29, 2022 నాటి నోటిఫికేషన్ ద్వారా ఈ విషయాన్ని తెలియ చేసింది. పాన్‌ను ఆధార్ నంబర్‌తో లిక్ చేయడానికి గడువు మార్చి 31, 2022 నంఇచ మార్చి 31, 2023 వరకు పొడిగించబడింది. జులై 1, 2022 తర్వాత లింక్ చేసినట్లయితే 1000 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా గడువులోగా అనుసంధానం చేయకపోయినా కార్డు యాక్టివ్‌గానే ఉంటుంది. కాకపోతే పెనాల్టీ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది.




## వాణిజ్యం


## ఎన్‌ఎస్‌ఇలో మున్సిపల్ బాండ్ సూచీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ఎన్‌ఎస్‌ఇ అనుబంధ విభాగమైన ఎన్‌ఎస్‌ఇ ఇండిసెస్ మొదటి సారిగా మున్సిపల్ బాండ్ ఇండెక్స్‌ను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ల నిధులు సమీకరణ కోసం జారీచేసే మున్సిపల్ బాండ్లను 'నిఫ్టీ ఇండియా మున్సిపల్ బాండ్ ఇండెక్స్' ట్రాక్ చేస్తుంటుంది. అన్ని రకాల మెచ్యూరిటీలు, ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్ క్రెడిట్ రేటింగ్‌ల వివరాలు ఇందులో ఉంటాయి. బెంగళూరులో మున్సిపల్ డెట్ సెక్యూరిటీలపై సెబి నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఈ సూచీని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ సూచీలో 28 మున్సిపల్ బాండ్లు ఉన్నాయి. 10 మున్సిపల్ కార్పొరేషన్లు వీటిని జారీ చేశాయి. ఏఏ క్రెడిట్‌రేటింగ్ విభాగంలో ఉన్నాయి, ఎంత మేర నిధులు చెల్లించాల్సి ఉందనే ఆధారంగా ఒక్కో బాండ్‌కు వెయిటేజీ ఇచ్చారు. మున్సిపల్ కార్పొరేషన్లు అభివృద్ధి ప్రాజెక్టులకు కావాల్సిన నిధులను ఇలా సెక్యూరిటీల జారీ ద్వారా సమీకరించుకోవచ్చు.




## నెట్‌ప్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలు తగ్గింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25:** ప్రముఖ ఓటిటి దిగ్గజం నెట్‌ప్లిక్స్ కీలక నిర్ణయం తీసుకుంది. చేజారిపోతున్న సబ్‌స్క్రైబర్ల సంఖ్యను పెంచేలా 30కిపైగా దేశాల్లో సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలను తగ్గించింది. ఈజిప్ట్, యెమెన్, జోర్డాన్, లిబియా, ఇరాన్, కెన్యా, క్రొయేషియా, స్లోవేనియా, బల్గేరియా, నికరాగ్వ, ఈక్వెడార్, వెనుజెలా, మలేషియా, ఇండోనేషియా, వియత్నాం, థాయ్‌లాండ్‌తో పాటు మరికొన్ని దేశాల్లో సబ్‌స్క్రిప్షన్ ఫీజుకు భారీగా తగ్గించినట్లు తెలుస్తోంది. అయితే తగ్గించిన దేశాల్లో భారత్ లేకపోవడం విశేషం. ఒటిటి దిగ్గజం గత కొంతకాలంగా పాస్‌వర్డ్ షేరింగ్‌పై సర్ ఛార్జీలు వసూలు చేస్తుందంటూ పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. దీంతో సబ్‌స్క్రిప్షన్ చేసుకునే వారి సంఖ్య భారీగా తగ్గింది. దీంతో యూజర్లను తిరిగి రాబట్టుకునేలా ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా సెంట్రల్ అండ్ సౌత్ అమెరికా, సబ్ సహారన్ ఆఫ్రికా, మిడిల్ ఈస్ట్ నార్త్ ఆఫ్రికా, సెంట్రల్ అండ్‌ఈస్ట్రన్ యూరప్, ఏసియా పసిఫిక్ లాంటి రీజియన్స్‌లో 20 నుంచి 60శాతం వరకు ఛార్జీలను తగ్గించింది. ఈ సందర్భంగా నెట్‌ప్లిక్స్ యాజమాన్యం మాట్లాడుతూ ప్రతి నెలా బేసిక్ ప్లాన్‌ను కొత్తగా వచ్చే యూజర్లకు, ఇప్పటికే వినియోగిస్తున్న యూజర్లు 28 మలేషియన్ రింగిట్స్‌కే అందిస్తున్నట్లు ట్వీట్ చేయగా, ఇండియన్ కరెన్సీలో 653 రూపాయలు చెల్లించాల్సి ఉంది. కాగా గతంలో నెట్‌ప్లిక్స్ ప్లాన్ బేసిక్ ధర 35 మలేషియన్ రింగిట్స్ ఉండేది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.